# పల్లె వెలుగు


తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 112 | సోమవారం 21 -04 -2025 | పేజీలు : 12 | వెల - 3



## మీరు చూపిన అభిమానం, ఆప్యాయతతో మనసు ఉప్పొంగింది

**75వ జన్మదినం వేళ శుభాకాంక్షల వెల్లువ**

**ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపిన చంద్రబాబు** 2లో

**తెలుగుజాతి అభ్యున్నతికి పునరంకితం అవుతానని ప్రకటన**

**ప్రపంచంలోనే శక్తిమంతంగా తెలుగుజాతి ఉండాలని పునర్ఘుటన**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ 75వ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఆయనకు పార్టీలకు అతీతంగా జాతీయ స్థాయిలో నేతలు శుభాకాంక్షలు తెలిపారు. కూటమి నేతలు, టీడీపీ శ్రేణులు, సాధారణ ప్రజలు సైతం చంద్రబాబుకు బర్త్ డే విషెస్ తెలియజేశారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలు చూపిన అభిమానం, ఆప్యాయతతో మనసు ఉప్పొంగిందని పేర్కొన్నారు.




2లో

# హస్తవ్యస్తం

- కరీంనగర్‌లో గందరగోళంలో కాంగ్రెస్ శ్రేణులు
- నేతల ఆధిపత్య పోరుతో ఇబ్బందులు
- మార్పు కోసం సీనియర్లు ప్రయత్నాలు
- అధిష్ఠా'నం దృష్టికి జిల్లాలో పార్టీ పరిస్థితి

## ఏపీ మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల





**16,347 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ రిలీజ్**

**పాఠశాల విద్యాశాఖ నోటిఫికేషన్ విడుదల చేసిందన్న మంత్రి లోకేశ్**

**ఈ మేరకు 'ఎక్స్' వేదికగా నారా లోకేశ్ పోస్ట్**

2లో

## అవినీతి అధికారి.. దారి దోపిడీ




### మచిలీపట్నంలో మామూళ్లు

మచిలీపట్నంలో ఒక ఎంవీఐను కలెక్షన్ ఏజెంట్‌గా పెట్టుకున్నారు. డీటీవో పరిధిలోని ఇసుక లారీలకు, పోర్టుకు వెళ్లే మెటల్, గ్రావెల్ లారీలకు నెలవారీ మామూళ్లు పెట్టేశారు. ఈ మామూళ్లకు సహకరించని వారిపై ఓవర్‌లోడ్ పేరుతో కేసులు రాస్తున్నారు. జరిమానాలు విధిస్తున్నారు. ఈ మామూళ్లపై మొదట్లో మెటల్ లారీ యజమానులు ఎదురుతిరిగారు. దీంతో వరుసగా లారీలను అడ్డుకుంటూ జరిమానాల మోత మోగించారు. ఈ దెబ్బతో లారీ యజమానులు మామూళ్లు ఇవ్వడానికి అంగీకరించారు. అడిగినంత ముట్టజెబుతున్నామని ఓవర్ లోడ్‌తో రాకపోకలు సాగిస్తున్నారు. రోజురోజుకూ కలెక్షన్ పెరగడంతో సదరు సార్.. టార్గెట్లు మరింత పెంచారు. దీంతో కలెక్షన్ ఏజెంట్ ట్రాక్టర్ల ట్రక్కులపై పడ్డాడు. పాత ట్రక్కుకు రంగు వేయించి కొత్త చాసిస్ నెంబర్ బిళ్లను తగిలిస్తున్నాడు. కొత్తది కాబట్టి పాత డబ్బు చెల్లించాల్సిన అవసరం ఉండదు. ఒక్కో ట్రక్కుకు రూ.20 వేలు తీసుకుని కొత్తవాటిగా రాజముద్ర వేసి పంపుతున్నాడు.

-మిగతా 2లో

**ఉమ్మడి కృష్ణా జిల్లాను దోచేస్తున్న రవాణాధికారి**

**మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరులో కలెక్షన్ ఏజెంట్లు**

**జగ్గయ్యపేట, నందిగామ ప్రాంతాల్లోనూ నియామకం**

**సహాయ, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లతోనే దందా**

**గన్నవరంలో ప్రైవేట్ వ్యక్తికి బాధ్యతలు.. హల్‌చల్**

**ఇసుక, మెటల్ లారీల నుంచి దండిగా వసూళ్లు**

**ట్రాక్టర్ ట్రక్కులను ఏమార్చి మస్తుగా మామూళ్లు**

**తిరుమలలో విశాఖ శారదాపీఠం మఠానికి**

## టీటీడీ నోటీసులు



**తిరుమలలో అక్రమ నిర్మాణాలపై కూటమి ప్రభుత్వం చర్యలు**

**గోగర్భం డ్యామ్ వద్ద శారదాపీఠం మఠం నిర్మాణంలో అవకతవకలు**

**15 రోజుల్లో మఠం ఖాళీ చేసి భవనం అప్పగించాలంటూ టీటీడీ నోటీసులు**

2లో

## విజనరీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం



ఆర్థికంగా కుంగిపోయి, అభివృద్ధి అగమ్యగోచరంగా తయారై, శాంతిభద్రతలు క్షీణించిపోయిన ఒక రాష్ట్ర ప్రగతిని పునర్జీవింప చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లాంటి దార్శనికునికి మాత్రమే సాధ్యమని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొనియాడారు. విజనరీ లీడర్, పాలనాదక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు అంటూ ఎక్స్‌లో పేర్కొన్నారు. 'నాలుగో పర్యాయం సీఎంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న చంద్రబాబు విజన్, నిరంతరం పనిలో చూపే

# హస్తవ్యస్తం

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఆ పార్టీ శ్రేణులు తమది అధికార పార్టీ అనే భావనలోనే లేరు. ఈ నియోజక వర్గంలో ఎమ్మెల్యే బీఆర్ఎస్‌కు చెందిన వారు కాగా, ఎంపీ బీజేపీ నుంచి గెలిచారు. అసెంబ్లీ, పార్లమెంట్ నియోజక వర్గ ఇన్‌చార్జిలు సొంత నిర?యాలు తీసుకునే పరిస్థితిలో లేక ఉత్సవ విగ్రహాలుగా మారారనే భావన పార్టీ శ్రేణుల్లో నెలకొన్నది. ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని నియమించినా జిల్లా మంత్రి ఎవరన్నది మాత్రం బేతాళ ప్రశ్నగా మారింది. ఉమ్మడి జిల్లా పరిధిలో పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు ఇద్దరు మంత్రులుగా ఉండగా, ఈ ఇద్దరు కూడా రాజకీయ ఆధిపత్యం కోసం పోటీపడుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. అధిష్ఠానం ఏ విషయం తేల్చకపోవడంతో పార్టీ ద్వితీయ శ్రేణి నేతలు, కార్యకర్తల పరిస్థితి అడకత్తెరలో పోక చెక్కలా మారిందని వాపోతున్నారు.

**ఫ ఎవరికి వారే..** ఒకరి వద్దకు వెళితే మరొకరికి కోపం, ఒకరిని కలిసినట్లు మరొకరికి తెలిస్తే రాజకీయంగా కార్డు కట్ అవుతుందనే భయంతో మెదలాల్సిన పరిస్థితి ఉంది. నామినేటెడ్ పదవుల భర్తీ లేదు, మంచికి, చెడుకు కార్యకర్తలను పట్టించుకునే వారు లేరు. అధికార పార్టీలో ఉన్నారనే భావనతో ఏ అధికారి వద్దకైనా ఏ పనికోసమైనా వెళ్లే పరిస్థితి లేదు. దీంతో తాము అధికార పార్టీలోనే ఉన్నామా, తమ ప్రభుత్వమే అధికారంలో ఉందా అనే పరిస్థితిలో కాంగ్రెస్ కార్యకర్తలు కొట్టుమిట్టాడుతున్నారు. సుడా చైర్మన్‌గా కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డిని ముఖ్యమంత్రి నియమించారు. ఈ నియామకం వెనుక మరో మంత్రి శ్రీధర్‌బాబు హస్తం ఉందనే కారణంతో మంత్రి పొన్నం ప్రభాకర్ దానిని వ్యతిరేకించారు. తన నియామకం తర్వాత మంత్రిని కలవడానికి వెళితే నరేందర్‌రెడ్డితో సానుకూలంగా వ్యవహరించలేదని తెలిసింది. ఇప్పటికీ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొంటున్న కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం ఆయనకు ఇవ్వడం లేదని, చివరికి అధికారిక కార్యక్రమాల్లో కూడా వేదిక పంచుకునే పరిస్థితి లేకుండా పోయిందని కార్యకర్తలు అంటున్నారు. గ్రం?థాలయ సంస్థ చైర్మన్ పరిస్థితి అలాగే ఉంది. సత్తు మల్లేశంను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ పదవిలో నియమించారు. ముఖ్యమంత్రి అనుచరుడిగా సత్తు మల్లేశానికి పేరుంది. ఆయన నియామకంపై కూడా మంత్రి పొన్నం సుముఖంగా లేరని, ఇద్దరి మధ్య సఖ్యత అంతంత మాత్రంగానే ఉందని ప్రచారం జరుగుతున్నది. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న పురమల్ల శ్రీనివాస్ మంత్రి పొన్నం అనుచర వర్గం నుంచి దూరమయ్యారు. తనకు నియోజకవర్గ ఇన్‌చార్జిగా స్వతంత్రంగా వ్యవహరించే అవకాశం ఇవ్వడం లేదని విమర్శించారు. కరీంనగర్ నియోజక వర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఏ కార్యక్రమంలో పాల్గొన్నా వీరంతా వాటికి దూరంగా ఉండాల్సిన పరిస్థితి నెలకొన్నది.

**మంత్రి వర్సెస్ మంత్రి** శ్రీధర్‌బాబు నియోజకవర్గం పెద్దపల్లి జిల్లాలో ఉండగా మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గం హుస్నాబాద్ సిద్దిపేట జిల్లాలో ఉంది. ఆ నియోజక వర్గానికి సంబంధించిన రెండు మండలాలు కరీంనగర్ జిల్లాలో ఉన్నాయి. సాంకేతికంగా జిల్లా మంత్రిగా వ్యవహరించే అవకాశంతో పొన్నం ప్రభాకర్ జిల్లా మంత్రిగా ఉంటున్నారు. ఉమ్మడి జిల్లాగా ఉన్నప్పుడు శ్రీధర్‌బాబు మంత్రిగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో నియోజకవర్గంలో విస్త ృత సంబంధాలను ఏర్పరచుకున్నారు. ఆ సంబంధాల నేపథ్యంలో పార్టీ శ్రేణులు అవసరాల కోసం ఆయన వద్దకు వెళితే ఆయన వర్గీయులుగా ముద్ర వేస్తున్నారని వాపోతున్నారు. ఈ పరిస్థితుల్లో కరీంనగర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ నేతల్లో, శ్రేణుల్లో గందరగోళ పరిస్థితి నెలకొన్నది.

**ఫ పరిస్థితి మార్చాలని..**

తమను ఈ పరిస్థితి నుంచి తప్పించేదెవరు అని అందరూ ఆందోళనలో ఉండగా, కొందరు సీనియర్లు కొత్త రాజకీయాలకు తెరతీశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్నా కరీంనగర్ నియోజక వర్గంలో పార్టీ ఉండి లేని మాదిరిగా తయారైంది. పార్టీ అభ్యర్థులు జిల్లా కేంద్ర నియోజక వర్గంలో అసెంబ్లీకి నాలుగు సార్లు, పార్లమెంట్‌కు మూడు సార్లు ఓడిపోయారు. ప్రస్తుత పరిస్థితుల్లో కరీంనగర్ కార్పొరేషన్‌లోనూ ఎటువంటి ప్రభావం చూపించలేమనే భావన ఆ పార్టీ వర్గాల్లో ఉంది. ఈ పరిస్థితిని చూసి కొందరు సీనియర్లు కాంగ్రెస్‌కు పూర్వవైభవం తీసుకు వచ్చేందుకు ఏదో ఒక ప్రయత్నం చేయాలని ఇక్కడ నెలకొన్న పరిస్థితిని సమగ్రంగా అధిష్ఠానం ద ృష్టికి తీసుకు వెళ్లి మార్పు కోసం ప్రయత్నించాలని భావిస్తున్నట్లు తెలిసింది. మాజీ ఎమ్మెల్సీ, పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు రెండు రోజుల క్రితం కరీంనగర్‌లో సమావేశమై ఈ విషయమై చర్చించారని, సమావేశంలో పాల్గొన్న వారు రాజకీయంగా పోటీ చేసే ఆసక్తిని ప్రదర్శించక పోగా కేవలం పార్టీ పరిస్థితిని మెరుగు పర్చేందుకే ఈ భేటీ ఏర్పాటు చేశామని సమాచారం. మంత్రుల మధ్య విభేదాలు తొలగించేందుకు చర్యలు తీసుకుని ఎవరో ఒకరికి ఇన్‌ఛార్జి బాధ్యలు అప్పగించి నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిని మెరుగు పర్చాలని బూత్ స్థాయి నుంచి పార్టీ శ్రేణుల్లో చైతన్యం నింపి స్థానిక సంస్థల ఎన్నికల నాటికి గెలుపు దిశగా పయనించేందుకు సన్నద్ధం చేయాలని ఈ భేటీలో వారు అభిప్రాయ పడ్డట్లు సమాచారం. మొదటి నుంచి పార్టీలో పనిచేస్తూ వస్తున్న సీనియర్లను గుర్తించి వారికి వివిధ పదవుల నియామకంలో అవకాశాలు కల్పించాలని, గెలిచే అవకాశాలు ఉన్న వారిని పోటీలో దింపేందుకు పార్టీ చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు తెలిసింది. పార్టీ పదవులను సమన్వయంతో వ్యవహరించే వారికి ఇవ్వాలని వారు ప్రతిపాదించాలని సూత్ర ప్రాయంగా అభిప్రాయపడ్డారని సమాచారం. వారం, పది రోజుల్లో సుమారు యాభై మంది నేతలతో మరో సమావేశాన్ని నిర్వహించాలని నిర?యించినట్లు తెలిసింది. విస్త ృత స్థాయిలో ఈ విషయాలపై చర్చించి ఒక సమగ్రమైన నివేదికను తయారు చేసి కరీంనగర్‌లో కాంగ్రెస్‌కు పునర్వైభవం తీసుకు వచ్చేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని కోరుతూ అధిష్టానానికి సమర్పించాలని భావిస్తున్నట్లు సమాచారం. ముఖ్యమంత్రిని, టీపీసీసీ అధ్యక్షుడిని, రాష్ట్ర రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జిని కలిసిన తర్వాత ఈ విషయాలపై చర్చించాలని, నివేదికను వారికి సమర్పించాలనుకుంటున్నట్లు తెలిసింది.

# మీరు చూపిన అభిమానం, ఆప్యాయతతో మనసు ఉప్పొంగింది

తెలుగుజాతి అభ్యున్నతికి పునరంకితం అవుతానని తన పుట్టినరోజు సందర?గా సీఎం చంద్రబాబు సంకల్పం ప్రకటించారు. ప్రపంచంలోనే శక్తిమంతంగా తెలుగుజాతి ఉండాలన్నది తన అభిమతమని పునరుదౌటించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారికి ధన్యవాదాలు తెలుపుతూ ఎక్స్ లో ఈ మేరకు పోస్టు చేశారు. "నా పుట్టినరోజున మీరు అందించిన శుభాకాంక్షలు, మీరు చూపించిన అభిమానం, ఆప్యాయతతో నా మనసు ఉప్పొంగింది. ఇప్పటివరకు నా ప్రయాణంలో నాకు తోడుగా నిలిచినందుకు మీ అందరికీ క ృతజ్ఞతలు. 75 ఏళ్ల నా జీవన ప్రయాణంలో, 47 ఏళ్ల నా రాజకీయ ప్రస్థానంలో నాకు ఎల్లప్పుడూ తోడునీడగా ఉండి, నన్ను ముందుకు నడిపించిన ప్రతి ఒక్కరికీ ఈ సందర?గా ధన్యవాదాలు తెలుపుతున్నాను. ప్రజాసేవ చేసేందుకు నాలుగోసారి ముఖ్యమంత్రిగా అవకాశమిచ్చిన తెలుగు ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఇది ఎవరికీ దక్కని అరుదైన గౌరవం%ౌ% అపురూప అవకాశం. మీ ఆదరాభిమానాలు, నాపై మీరు ఉంచిన నమ్మకం నాలో బాధ్యతను, నిబద్ధతను మరింత పెంచాయి. తెలుగు సమాజ పురోగతి కోసం అలుపులేకుండా పనిచేసేలా మీరంతా నాలో ఉత్సాహం నింపారు. మీ భవిష్యత్ కలలు, ఆకాంక్షలను సాకారం చేయాడానికి నిరంతరం కష్టపడి పనిచేస్తానని మాటిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివ ృద్ధి కోసం, తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం పునరంకితమవుతానని నా జన్మదినం రోజున వినమ్రంగా తెలియజేస్తున్నాను. స్వరా?ంధ్ర-2047 విజన్ మీ అందరి ఆకాంక్షల సమాహారం. మీ మద్దతుతో, మీ సహకారంతో, సమిష్టి క ృషితో ఆ కలను నిజం చేస్తాను. నా ప్రతీ అడుగు, నా ప్రతీ ఆలోచన, ప్రతీ కార్యక్రమం మీ ఉజ్వల భవిష్యత్తు కోసమే. అందరికీ అవకాశాలు కల్పించేలా, ప్రతి పౌరుడి భవిష్యత్తుకు భరోసా నిచ్చేలా పాలన అందిస్తాను. ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ ఆవిష్కరణలకు , అవకాశాలకు కేంద్రంగా మలచాలనేది నా తపన. 'థింక్ గ్లోబల్లీ-యాక్ట్ గ్లోబల్లీ' విధానంతో రాష్ట్రాన్ని నాలెడ్జ్ ఎకానమీగా తీర్చిదిద్దుకుందాం . సమాజంలో అసమానతలు పోవాలి. పేద-ధనిక వర్గాల మధ్య అంతరాలు తగ్గాలి. పేదరికం లేని సమాజం స్థాపించాలనేదే నా సంకల్పం. అందుకే పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం... మూడు దశాబ్దాల నాడు నేను ప్రవేశపెట్టిన 'జన్మభూమి' సమాజంలో ఎంతో మార్పుతెచ్చింది. ఈసారి తీసుకువచ్చిన 'పీ4'తో రాష్ట్రంలో పేద కుటుంబాలను... స్వర? కుటుంబాలుగా చేయాలనేది నా ప్రయత్నం. ప్రతి సంపన్న వ్యక్తి పేదవాడి శ్రేయస్సు కోసం పాటుపడాలి. వ్యక్తి శ్రేయస్సే... సమాజ శ్రేయస్సుగా నేను విశ్వసిస్తాను. జనం మన బలం... జనాభా సమర్ధ నిర్వహణ ద్వారా సమగ్ర అభివ ృద్ధి సాధించవచ్చు. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు సాధిస్తున్న విజయాలు మనకెంతో గర్వకారణంగా నిలుస్తున్నాయి. అత్యధిక తలసరి ఆదాయం ఆర్జిస్తున్నవారిలో ముందువరుసన ఉన్నాం. మనం కలిసికట్టుగా పనిచేస్తే మరిన్ని తిరుగులేని విజయాలు సాధించగలం. 2047 నాటికి ప్రపంచంలోనే శక్తివంతమైన జాతిగా తెలుగు జాతిని నిలపాలన్నదే నా అభిలాష. ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం తెలుగు ప్రజల రక్తంలోనే ఉంది. దేశభక్తి చాటేలా వికసిత్ భారత్, స్వరా?ంధ్ర లక్ష్యాల సాధనకు చేయిచేయి కలుపుదాం. నాతో పాటు, అందరూ ఇందులో భాగస్వాములు అయ్యేలా ఆహ్వానిస్తున్నాను. నా పుట్టినరోజు సందర?గా మారుమూల పల్లె నుంచి దేశ, విదేశాల వరకు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు, ప్రజలకు....అందరికీ మరోసారి ధన్యవాదాలు" అంటూ తన ట్వీట్ లో పేర్కొన్నారు.

# త్రేతాయూగం పరిస్థితులను వర్తమాన కాలమునకు అన్వయించరాదు. త్రేతాయుగం నాటి తప్పొప్పులనెంచుట అసమంజసం.

**మంత్రాలయం ఏప్రిల్ (పల్లె వెలుగు ప్రతినిధి)** అలనాటి రామరాజ్యం నుంచి ఈకాలంలోకి ఒకవ్యక్తి కనుక వస్తే, డబ్బు కోసం, పదవుల కోసం, ఆస్తుల కోసం జరుగుతున్న నేరాలు చూసి ఏమిటి ఈప్రజలు ధర్మానికి కట్టుబడకుండా డబ్బుకోసం పాకులాడుతున్నారు అని తల్లడిల్లి పోరా? కానీ వర్తమాన కాలంలో ప్రజలకి ఇది సర్వసాధారణమై పోయింది. కేవలం 20 ఏళ్ళ క్రితం ఉన్న పరిస్థితులే ఇపుడు మనకి హాస్యాస్పదంగా అనిపించ వచ్చు. అలాంటిది, యుగాల నాటి పరిస్థితులను ఇప్పటితో పోల్చడం అభ్యంత రకరం. చదువుకుంటున్న వారు, లేక ఉద్యోగం, వ్యాపారం చేస్తున్న వారు ఎవరైనా ఒక పదేళ్ళ క్రితం సెలోఫోన్ లేకుండా ఉన్నట్లు ఇప్పుడు ఒక 20, 30 రోజులు ఉండగలరా! అని నేను చాలెంజ్ చేయాలని అనుకుంటున్నాను. రాముడు ఒక కుటుంబంలోని వ్యక్తి మాత్రమే కాదు, ఒక స్త్రీకి భర్త మాత్రమే కాదు, అతను ఒక రాజ్యానికి రాజు. ధర్మానికి ప్రతీక. ఈవిషయం మరచి పోకండి. ఇప్పటి రోజుల్లో ఎంతకైనా తెగించి పదవులు పొందడం, వాటిని కాపాడు కోవడం, పదితరాలకు తగినంత ధనాన్ని సంపాదించడం వంటివి, అంతులేని స్వార్థచింతన, ఎలా సర్వసాధారణంగా ఉన్నదో, ఆ రోజుల్లో ధర్మ బద్ధమైన పాలన అనేది ప్రముఖంగా ఉండేది.

అలాంటివారు పదితరాలకు తగినంత ధనం సంపాదించిన, మూడోతరంలో వారే వారిని తలుచుకోవడం లేదు. అదే రాముడు ధర్మబద్ధంగా పాలన చేశాడు కాబట్టి, ఇన్ని యుగాలైనా మనం, ఇప్పటికీ ఆయన గురించి చెప్పుకుంటూ ఉన్నాము. ఆ విధంగా రాముడు ఒక స్త్రీకి భర్తగానే కాకుండా ఒక రాజ్యం ఆరాజ్యంలో ఉన్న ప్రజలు అందరికీ కూడా ప్రభువు. రామునికి తన కుటుంబంపై ఎంత బాధ్యత ఉందో, అంతే బాధ్యత తన రాజ్యంలోని ప్రజలసంక్షేమంపై ధర్మబద్ధమైన పాలనపై కూడా ఉన్నది. తన రాజ్యంలోని ప్రజలందరినీ తన కుటుంబంగానే భావించారు. ధర్మ బద్ధమైన పాలన అనేది నియమంగా పాటించారు. అంతేకాక తాను వ్యక్తిగతంగా ఎన్ని కష్టాలు పడినప్పటికీ సీతమ్మ వారికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. విమర్శకులు ఎంతసేపు సీతమ్మవారిని అడవికి పంపించారు, అడవికి పంపించారు అంటారే కానీ, ధర్మప్రభువు తన రాజ్యంలో ప్రజలను కూడా కుటుంబ సభ్యులుగా భావించి, ధర్మబద్ధమైన పాలన చేశాడని ఒక్కరు కూడామెచ్చుకోరు ఏమిటి! సీతమ్మ వారు కూడా సామాన్య స్త్రీ కాదు, శ్రీరాముని ధర్మబద్ధమైన పాలనలో తన పాత్ర ఏమిటో స్పష్టంగా తెలిసిన వ్యక్తి. వారినిర?యాలు ఆమెకు శిరోధార్యం. ఆమెకు తన భర్త మీద, రాజ్యపాలన మీద, ధర్మం మీద నమ్మకం ఉంచి రాముని ఆజ్ఞను పాటించినది. మధ్యలో విమర్శకులకు ఏమి నొప్పి..?

# వికటకవి తెనాలిరామకృష్ణుడు (క్రీ.శ.1500-1575)

**మంత్రాలయం ఏప్రిల్ 20(పల్లె వెలుగు ప్రతినిధి)** రామక ృష?డిని వికటకవి అని కూడా అంటారు. ఆయనను తెలుఉగు రాష్ట్రాలలో తెనాలి రామలింగడు అని పిలుస్తారు. ఆయన నేటి ఆంధ్రరాష్ట్రంలోని గుంటూరు జిల్లాకి చెందిన తెనాలి పట్టణానికి దగ్గరలో గల గారపాడు అనే గ్రామంలో సనాతన స్మార్త బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన సుప్రసిద్ధ తెలుగు కవి. తన పడుచుదనంలో ఆయన బ్రతుకుతెరువు కోసం సామ్రాజ్యం యొక్క రాజధాని అయిన విజయనగరానికి వలస వెళ్ళాడు. అక్కడ దక్షిణ భారతదేశపు విఖ్యాత హిందూ చక్రవర్తి శ్రీ క ృష? దేవరాయల 1509- 1530 మధ్యలో ఆరాజుగారి చరమదశలో కొన్ని సంవత్సరాలు పనిచేశాడు. ఆచక్రవర్తి చనిపోయిన తర్వాత రామలింగకవి తిరిగి తెనాలి వచ్చాడు. ఆయన గురించి మనం చెప్పుకునే కథలన్నీ ఆకొద్ది కాలపు వ్యవధానంలోనే జరిగాయి. విజయనగరంలో ఉన్నప్పుడు ఆయన వైష?వ మతంలో చేరాడు. బహుశా చక్రవర్తి వైష?వుడు అయినందున (ఆయన మెప్పు కోసం) తన పేరును రామక ృష?గా మార్చుకుని ఉండవచ్చు. రామక ృష?కవి పాండురంగమాహాత్మ్యం వంటి గొప్ప తెలుగు కావ్యాలను రచించాడు. పాండురంగ మహాత్మ్యం, హాలాస్య మాహాత్మ్యం మొదలైనవి ఇప్పటికీ దొరుకుతున్నాయి. ఆయన చాలా సంవత్సరాల పాటు అంటే బహుశ తన 75వ ఏటి వరకు జీవించి ఉంటాడని తెలుస్తున్నది. ఆయనకి తెనాలి అన్నయ్య అనే ఒక అన్నయ్య ఉన్నాడు. ఆయన కూడా మంచి కవే. కాని రామలింగడిలా ఎక్కడికీ వలసపోకుండా గుంటూరులో తన మూలాలకే అంటి పెట్టుకుని ఉన్నాడు. తెనాలి అన్నయ్య రచించిన తెలుగు కావ్యం 'సుదక్షిణా పరిణయం' ఇప్పటికీ దొరుకుతున్నది. తెనాలి రామలింగడు వైష?వ మతంలో చేరినప్పటి నుండి చాలా సంవత్సరాల పాటు ఆ అన్నదమ్ముల నడుమ మాటలు లేవని తెలుస్తున్నది.



ఆయన యొక్క హాస్య భరితమైన పార్శ్వాన్ని వరి?ంచే తెనాలి రామక ృష? కథలు ఇప్పుడు మెక్సికో నుంచి జపాన్ దాకా ఖండఖండాంత రాలలో విపరీతంగా ప్రాచుర్యం పొందాయి. అయితే వింత ఏంటంటే అవి అనేక శతాబ్దాలుగా వ్రాతరూపంలో లేవు. ఖచ్చితంగా చెప్పాలంటే, 20వ శతాబ్దంలో ఒక మద్రాసు (చెన్నై) ప్రచురణకర్త వాటిని సేకరించి ముద్రిత రూపంలో వెలుగులోకి తెచ్చే వరకు, అవి తర తరాలుగా ఆంధ్ర తెలంగాణ విద్యావంతుల వలయంలో జానపద కథల్లా చెప్పుకోబడేవి. కానీ ఇప్పుడు తెనాలి రామక ృష? పేరు మీద అనేక దేశాల టీవీలలో ప్రసారం అవుతున్న మరియు ప్రచురితమైన కొన్ని కథలు ఉత్త నకిలీయే కాక అనవసర కల్పితాలు కూడా అని నాఅభిప్రాయం. ఈసందర?గా మరో విషయం. రామక ృష?డికి సంబంధించిన అనేక యథార్థ కథలు ఆయన యొక్క కవితా ప్రౌఢిమతో విడదీయరాని విధంగా పెనవేసుకుని ఉన్నాయి. కాని ఆ కథల యొక్క జాతీయ, అంతర్జాతీయ వెర్షన్ లలో ఆయన కవితల ఊసేలేదు. అయితే వాటి తెలుగు వెర్షన్లలో మాత్రం ఆయన చెప్పిన చమత్కారమైన పద్యాలన్నీ ఉన్నాయి. నిజానికి, ఆయన్ని క ృష? రాయలకు దగ్గర చేసినది, కవిత్వంలో ఆయనకు గల ఉన్నత ప్రతిభే తప్ప ఆయన హాస్యమూ చిలిపి పనులూ కావు.

# ఏపీ మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల

ఏపీ ప్రభుత్వం మెగా డీఎస్సీ-2025 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. రాష్ట్రంలో 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి పాఠశాల విద్యాశాఖ తాజాగా నోటిఫికేషన్ విడుదల చేసిందని మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. ఈ మేరకు నోటిఫికేషన్ షెడ్యూల్‌ను కూడా ఆయన పంచుకున్నారు. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైందని లోకేశ్ పేర్కొన్నారు. దరఖాస్తు పోర్టల్స్ )తో పాటు సజావుగా దరఖాస్తు ప్రక్రియ కోసం ఒక వీడియోను షేర్ చేశారు. ఈ సందర?గా ఆశావహులందరికీ మంత్రి లోకేశ్ హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఇక మెగా డీఎస్సీకి సంబంధించిన పూర్తి సమాచారం, పరీక్షా షెడ్యూల్, సిలబస్, టీచర్ పోస్టుల వివరాలు, సంబంధిత జీఓలు, సహాయ కేంద్రాల వివరాలు పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్‌లో ఇవాళ ఉదయం 10 గంటల నుంచి అందుబాటులో ఉంచినట్లు డైరెక్టర్ విజయరామరాజు వెల్లడించారు.

# తిరుమలలో విశాఖ శారదాపీఠం మఠానికి టీటీడీ నోటీసులు

సుప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రం తిరుమలలో అక్రమ నిర్మాణాలపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. తాజాగా, తిరుమలలోని విశాఖ శారదా పీఠం మఠానికి టీటీడీ నోటీసులు ఇచ్చింది. 15 రోజుల్లో మఠం ఖాళీ చేసి, భవనాన్ని టీటీడీకి అప్పగించాలని అధికారులు స్పష్టం చేశారు. బీఆర్ నాయుడు టీటీడీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించాక తిరుమల కొండపై అక్రమ నిర్మాణాలపై ద ృష్టి సారించారు. గోగర? డ్యామ్ వద్ద శారదాపీఠం మఠం నిర్మాణంలో అవకతవకలు చోటుచేసుకున్నట్టు గుర్తించారు. గత ప్రభుత్వ హయాంలో టీటీడీ నిబంధనలకు విరుద్ధంగా శారదాపీఠం మఠం నిర్మించినట్టు నివేదికలో పేర్కొన్నారు. నివేదిక ఆధారంగా, భవనం లీజు రద్దు చేయాలని టీటీడీ నిర?యించింది. గతంలో టీటీడీ షోకాజ్ నోటీసులపై శారదాపీఠం న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. అయితే, కోర్టు టీటీడీ బోర్డు నిర?యాన్ని సమర్థిస్తూ మార్గదర్శకాలు జారీ చేసింది.

# అవినీతి అధికారి.. దారి దోపిడీ

రవాణా శాఖలోని ఓ రాష్ట్రస్థాయి అధికారి ఉమ్మడి క ృష్ణ?జిల్లాలో వాహనాల నుంచి భారీగా మింగుతున్నారు. ఈ సార్ నిర్దేశిస్తున్న టార్గెట్లు చేరుకోవడానికి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ల (ఎంవీఐ) అసోసియేషన్ల సమావేశాలు కూడా నిర్వహించుకునే పరిస్థితి ఏర్పడిందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతుంది.

**జిల్లాలోని పలు ప్రాంతాల్లో దోపిడీ ఇలా..** ఈ సార్‌కు.. గుడివాడలో మరో కలెక్షన్ ఏజెంట్ ఉన్నాడు. ఇక్కడ పనిచేసే ఓ ఇన్‌స్పెక్టర్ ఏకంగా ట్రాక్టర్ ట్రక్కులపై ఎక్కువగా వసూలు చేసి సార్‌కు అందజేస్తున్నాడు. ఇక ఇసుక లారీల డబ్బు మామూలే. గన్నవరం నియోజకవర్గం కేంద్రంగా ఓ ప్రైవేట్ కలెక్షన్ ఏజెంట్‌ను ఈ సార్ మళ్లీ లైన్‌లోకి దించారు. ఇంతకుముందు ఈ ఏజెంట్ కేవలం కొందరు అవినీతి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ల సేవలో ఉండేవాడు. ఈయన గన్నవరం ఎఫ్‌సీ స్టేషన్‌లో వాహనాలకు పెయింట్ వేసే పెయింటర్ దగ్గర పనిచేసే అసిస్టెంట్. కాలక్రమంలో కలెక్షన్ కింగ్ అవతారమెత్తాడు. ఈయన చేసే వసూళ్లకు గాను ఇన్‌స్పెక్టర్ల సిండికేట్ కొంత కమీషన్‌ను కూడా ఇచ్చేది. ఈ ఏజెంట్ కలెక్షన్లు మరీ ఎక్కువ కావడంతో ఎంవీఐల సిండికేట్ సమావేశం పెట్టుకుని మరీ ఇతనిని తొలగించాలని నిర?యించింది. ఆ సమావేశంలో ఇన్‌స్పెక్టర్ల సిండికేట్ రెండు వర్గాలుగా విడిపోయి.. తొలగించాలని కొందరు, తొలగించొద్దని మరికొందరు పట్టుబట్టారు. ఆ తర్వాత కలెక్షన్ కింగ్‌ను పిలిచి హెచ్చరించి పంపేశారు. ఈ వ్యవహారం తర్వాత కొంతకాలం స్తబ్దుగా ఉన్న ఆ ఏజెంట్ ఇప్పుడు మళ్లీ జూలు విదిల్చాడు. సార్ టార్గెట్లు ఎక్కువ కావటంతో ఇన్‌స్పెక్టర్ల సిండికేట్ ఇతనిపై బండ పెట్టింది. దీంతో సదరు ఏజెంట్ బయటకు రాకుండా ఇంటి నుంచే లారీ యజమానుల నుంచి వసూళ్లకు తెగబడ్డాడు. ఉయ్యూరు ఆర్‌టీవో కార్యాలయ పరిధిలోనూ ఇదే వ్యవహారం నడుస్తోంది. ఓ ఇన్‌స్పెక్టర్ దిగువ అధికారి ఇక్కడ కలెక్షన్లకు శ్రీకారం చుట్టాడు. అలాగే, నందిగామ, జగ్గయ్యపేట ప్రాంతాల పరిధిలో కొందరు ఇన్‌స్పెక్టర్లు మెటల్, ఇసుక లారీ యజమానుల నుంచి వసూళ్లు చేస్తున్నారు.

**కలెక్షన్ ఏజెంట్లకు సార్ అభయం** తన కోసం కలెక్షన్ ఏజెంట్లుగా మారిన కొందరు అవినీతి ఇన్‌స్పెక్టర్లకు సార్.. అండగా ఉంటారు. వారెన్ని తప్పులు చేసినా కాచుకుంటారు. రెడ్‌హ్యాండెడ్‌గా దొరికినా సరే.. వారికి సంబంధించిన ఫైల్‌ను హెడ్డాఫీసుకు పంపరు. వారిపై విచారణ నివేదికలను తొక్కి పట్టేస్తారు. దీంతో కలెక్షన్ ఏజెంట్లు విచ్చలవిడి దోపిడీకి పాల్పడుతున్నారు. బాస్ అండతో కొందరు అవినీతి ఇన్‌స్పెక్టర్లు హైవేలు, టోల్‌గేట్ల దగ్గర ప్రైవేట్ సిబ్బందిని పెట్టుకుని వసూలు చేస్తున్నారు. ప్రైవేట్ బస్సుల యాజమానుల నుంచి నెలవారీ మామూళ్లను నిర్దేశించుకోవడంతో వారి జోలికి వెళ్లరు. పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చే లారీలనే లక్ష్యంగా చేసుకుని అందినకాడికి దోచుకుంటున్నారు.

# విజనరీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

ఉత్సాహం అదుతేం. భవిష్యత్తును ముందుగానే అంచనా వేసి అందుకు అనుగుణంగా వ్యవస్థలను నడిపించే విధానం స్ఫూర్తిదాయకం. వజ్రోత్సవ జన్మదిన శుభ సమయాన సీఎం చంద్రబాబుకు సంపూర? ఆయురారోగ్యాలను, ఆనందాన్ని ప్రసాదించాలని భగవంతుణి? ప్రార్థిస్తున్నా' అని ప్రకటించారు. అలాగే, ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివ ృద్ధికి కంకణబద్ధులైన గౌరవ సీఎం చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు అంటూ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# రావణుడికి సీతా దేవి సమాధానం,

**మంత్రాలయం ఏప్రిల్20( పల్లె వెలుగు ప్రతినిధి)** ఒరే ఖలుడా?! ఏమిటి ప్రేలుతున్నావు? సరే వాగు, నేను హ ృదయంలో పాప హారిణియైన గంగను తలుచుకుంటాను (ఈచెడ్డమాటలు విన్న పాపానికి పరిహారంగా). ఇక్కడ 'గంగా మహం భావయే' అన్న మాటకి 'నేను గంగని భావిస్తాను' అన్న అర్థంతో పాటుగా, 'గ' ని 'గా' గా భావిస్తాను అన్న అర్థం వస్తుంది. దీనికి ప్రతిదత్తాక్షర చిత్రమని పేరు. అంటే, ఒక అక్షరం స్థానంలో ఇంకొక అక్షరాన్ని ఉంచడం. ఇప్పుడు పై శ్లోకంలో 'గ' అక్షరమున్న ప్రతీ స్థానంలోనూ 'గా' ని ఉంచితే, రావణుడి మాటలకి మారే అర్థమిది నాసేనలు రణరగంలో శత్రువు యెదుట లేడిపిల్లలవుతాయి (గెంతుతూ పారిపోతాయి). మామూలు శత్రువు యెదుటే ఈపరిస్థితి అయితే, దుర్గాదేవిని భావన చేస్తూ శక్తిమంతుడైన నీ భర్తముందు ఆగుతాయా? నాకు చితిపేరడం తథ్యం. అది నువ్వు తెలుసుకో" ఇలా ఒక అక్షరాన్ని మార్చడం ద్వారా ముందు చెప్పిన భావానికి వ్యతిరేకమైన భావాన్ని స ృష్టి చేయగలగడం ఒక మహాకవికి మాత్రమే సాధ్యమయ్యే ప్రక్రియ. పై రెండూ చిత్రకవితలు. వాటికి అందం లేదా? ఎందుకు లేదూ?! భాష ఆమూలాగ్రం తెలిసినవాడికి బోలెడు అందం. అసలు పరిచయంలేని వ్యక్తికి ఇటువంటి ఒక కవిత సాధ్యపడగలిగిందని ఆశ్చర్యం. అయితే ఈ రెండు గుంపులలోనూ కాక, భాష కొద్దిగా తెలిసిన వాళ్లూ, లేదా ఒక కవిత కష్టం గా ఉంటే కవిని ఈసడించుకునే వాళ్లూ ఉన్నట్లయితే ఇటువంటి ప్రక్రియ రుచించక పోవచ్చు. నేను నా పరిధిలో గమనించిన అంశం, సంస్క ృతాన్ని ఒక భాషగా నేర్చుకుంటున్న పాశ్చాత్యులు ఈచిత్రకవితల మీద ఎక్కువ మోజు కనపరచడం. ఇది వాళ్ల భాషలో, లేదా వాళ్లకు తెలిసిన భాషలో కుదరనిది కనుక వారికి ఒక తెలీని ఉత్సుకత. ఇలా భాషని మలుపులు తిప్పి అల్లబడిన కవిత విధానం వేరు. ఇందులో ఒక సన్నివేశానికి తగినట్లు శైలిని కనబరిచి, సొంపుగా కూర్చిన ఒక కవిత ఇచ్చే రసానందం లేకపోవచ్చు. లేదా, చదవగానే మనసుకి తేలికగాఅర్థమయ్యి, గుండెకి ఆభావం తాకగానే కలిగే ఆనందం ఉండక పోవచ్చు. కానీ అందానికి ఎల్లలు పెడతామా? నేను కూడా వ్యక్తిగతంగా రసాస్వాదినే కానీ, రసానందమొకటేనా కావ్యం ఇవ్వగలిగేది అని ప్రశ్నించుకుంటే, కావ్యాన్ని దానికి మాత్రమే పరిమితం చేయడం నా ద ృష్టిలో సరైన విధానం కాదు. అలాగే పదాల విషయంలో కవిత్వం 'నాకు అర్థం తెలిసిన పదాలతోనే అల్లబడి ఉండాలి' అని అనుకోవడమూ పొరపాటే. కావ్యమనేదిఆలోచనామ ృతం. చదువరిని ఆలోచింపచేసి, అమ ృతాన్ని అతని మనసులోనే మథింపచేసేది. దానికోసం కావ్యపు విధానమేదైనా సరే, ఆహ్వానించతగ్గదే. అంతే కాదు, కావ్యం అనేది కవికి ఆశువుగా పుడుతుంది. అది ఏవిధంగా పుడుతుందో కావ్యాస్వాదనకి ఈవల ఉన్న చదువరులు నిర?యించడం సరైన పద్ధతి కాదు. కవి యెప్పుడూ స్వతంత్రుడే. దురద ృష్టవశాత్తూ సాహిత్యంలో నియమాలకి విలువనిచ్చే పండితులూ, అనుభూతిని సమర్థించే రసికులూ విడిపోయారు. సాహిత్యానికి కావలసింది ఈ రెండింటినీ సమన్వయపరిచే ఒక ఉత్క ృష్టమైన హ ృదయ ధర్మం. అటువంటి వాళ్లు ఉన్న భాష యేదైనా, శాశ్వతమై బ్రతుకుతుంది.

# చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన రేవంత్ రెడ్డి, షర్మిల

## ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి గారి ఆధ్వర్యంలో ఘనంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి 75 వ జన్మదిన వేడుకలు

ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 20 ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మీ నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి 75 వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.నారా చంద్రబాబు నాయుడు గారి 75 వ జన్మదినం సందర్భంగా 75 కేజీల కేక్ కట్ చేసి నాయకులతో,కార్యకర్తలతో కలిసి చంద్రబాబు నాయుడు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన %మీూా% వరదరాజుల రెడ్డి ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ 75 సంవత్సరాల వయసులో కూడా నవయువకుడిలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివ ృద్ధి చేయాలని నిరంతరం కష్ట పడుతున్న వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు.చంద్రబాబు నాయుడు గారు అయితేనే ఆంధ్రప్రదేశ్ అభివ ృద్ధి అవుతుందనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వానికి 164 సీట్లు ఇవ్వడం జరిగింది.నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం కష్టపడే వ్యక్తి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి జన్మదిన శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు, వరద రాజుల రెడ్డి అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# విద్యార్థి వీపుపై విరిగిన దోమతెర కట్టే

# విద్యార్థిని చితక బాదిన కరస్పాండెంటు



**-తృటిలో బాలునికి తప్పిన- ప్రాణాపాయం**

**-పోలీసు స్టేషన్ కు చేరిన పంచాయతీ**

పోరుమామిళ్ళ పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 20 మంచి సత్ప్రవర్తన నేర్పించి విద్యా బుద్ధులు నేర్పించి బంగారు భవిష్యత్తు కు పునాది వేయాల్సిన ఉపాధ్యాయులు,కర స్పాండెంట్ లు కర్కశంగా కర్కోటకులుగా మారి చేయని తప్పును చేసినట్లు చిత్రీక రించి దోమతెర కట్టే విరిగిపోయేలా చితక బాదారు.త ృటిలో ప్రాణాపాయం నుండి ఆవిద్యార్థి తప్పించుకున్నారు.కడపజిల్లాపోరుమామిళ్లమండలం.రంగసము ద్రం హోరిజనవాడ కు చెందిన బైనేని హర్షవర్ధన్ తండ్రి రామదాసు అనేవిద్యార్థి పోరుమామిళ్ల పట్టణం లోని ఆర్సీఎమ్ చర్చి ఆధ్వర్యంలో నడుపుచున్న హోలీ రోసరి ఇంగ్లిషు మీడియం పాఠశాల లో 8 వ తరగతి చదువుచున్నారు.శనివారం ఉదయం పాఠశాల కు వెళ్ళగా సుమారు 10గంటలసమయంలోపాఠశాలకరస్పాండెంటు పాదర్ జి.సుధాకర్,హిందీ పండిట్ చిన్నయ్య ద్వారా క్లాసులో ఉన్న హర్షవ ర్ధన్ తన రూమ్ కుపిలిపించారన్నారు. ఎందుకుపిలిచారోతెలియదు.ఒక్కసారిగా అరుస్తూ ఎప్పుడో స్కూల్ ప్రారంభంలో విరిగీ పోయిన ఫ్యాన్ ను ఇప్పుడు నీవు విరగ గొట్టావు అంటూ దోమతెర కట్టే విరిగేలా వీపు, కాళ్ళు, చేతులపై చితక బాది ప్రాణాలు పోయేలా కొట్టారని విద్యార్థి వాపోతున్నారు.నేను ఏ తప్పు చేయలేదని బ్రతి మాలిన వినకుండా కొట్టి బలవంతంగా నేను ఫ్యాన్ విరగ గొట్టిన ట్లుతెల్లకాగితంపైరాయించుకున్నారన్నారు.ఈవిషయాన్నిఎక్కడైనా బయట గాని, తల్లిదండ్రులు,బందువులకు చెబితే నీకు టిసి ఇచ్చి పంపుతామని బెదిరించారన్నా రు. ఇంటికెళ్లి జ్వరంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న మా తల్లిదం డ్రులు ఎందుకు కొట్టావనికరస్పాండెంట్ ను అడిగితె అక్కడే ఉన్న పిఇటి ఉపా ధ్యాయుడైన గోవర్ధన్ ఏమి కేసులు పెట్టు కుంటారో ,ఎమిపీకుతారో పీక్కోండని ఆగౌరంగా అసభ్యకరమైన పదజాలంతో దూషించారన్నారు.నాకు శరీరమంతా గాయాలతో వాపుతో ఉన్నదన్నారు. నాకు ఏమో ప్రాణాపాయం అయ్యేటట్లు ఉన్నద ని కన్నీటి పర్యంతమయ్యారు.ఏదైనా ఫ్యాను విరిగితే తల్లిదండ్రులకు తెలిపి దానికి అయ్యే ఖర్చు రాబట్టాలి కానీ ఇలా ప్రాణాలు పోయేలా వెదురు దోమతెర కట్టె లు విరిగేలా ఒళ్లంతా గాయాలతో కొట్టడం ఏమిటని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు.వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుని ప్రాణాలు కాపాడాలని విద్యార్థి, తల్లిదండ్రులు పోరుమామిళ్ళ పోలీసులను ఆశ్రయించారు.ఇది దారికి తీస్తుందో వేచిచూద్దాం. ఇప్పటివరకు విద్యాశాఖ అధికారులు మరియు పోలీస్ అధికారులు స్పందించకపోవడం గమనార్హం.

## ఉలిందకొండ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

కల్లూరు పల్లె వెలుగు...ఉలిందకొండ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది.తెలుగుజాతి భవితకు మార్గదర్శి, తెలుగు ప్రజల ఆశాజ్యోతి, మనప్రియతమాముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు "75" వ జన్మదిన వేడుకలు మా ఉలిందకొండ గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యుద్ధంరమణ %ఽ% తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఉలిందకొండ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సిబిఎన్ కి కేక్ కటింగ్ చేసి, ప్రజలందరికీ స్వీట్లు పంచారు, ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు యుద్ధం శ్రీనివాసులు, బట్టు సుబ్బరాయుడు, ఎం మురళి, బోయ వెంకటేశ్వర్లు, బోయ హనుమన్న, బోయ మద్దిలేటి, తెలుగు శివ, షేక్ కలాం, మోటార్ వెంకటేశ్వర్లు, ముల్లా షాలు, చక్రపాణి, హోటల్ షేక్ అహ్మద్, మొల్ల మాసుమ్, బట్టు విజయ రాజు, సి.నారాయణ, గౌండ నాగేశ్వరావు, లాల్ బాషా, కరీం, కటిక ఖాదర్, రంగముని, చాకలి చిన్న మద్దయ్య, వడ్డే బజారు, ఆటో బన్ను భాష, చిన్న రాజు, గౌండ రాముడు, గౌండ చిన్న సుంకన్న మరియు టిడిపి యువ నాయకులు యుద్ధం శ్రీకాంత్, బొగ్గుల షేక్షవలి, గొల్ల విక్రం, ఆవులు దొడ్డి మధు, చాకలి వెంకటరమణ, గాజుల రాజేష్, గొల్ల మహేంద్ర, గాజుల వాసు, నరేష్, రామాంజి, గడ్డం భరత్, అశోక్, హరి, నన్నూరు శేషావలి, చాకలి రాజు, పెయింటర్ రమేష్, ఎన్టీఆర్ రంగడు, సమర, గాజుల శేఖర్, ఎర్రకత్వ గ్రామ నాయకులు నాగేశ్వరరావు , దస్తగిరి, చిన్న రాముడు, హేమంత్, నరేంద్ర మరియు గ్రామ ప్రజలు నాయకులు పాల్గొనడం జరిగినది నిర్వహించడం జరిగినది



తెలుగుజాతి భవితకు మార్గదర్శి, తెలుగు ప్రజల ఆశాజ్యోతి, మన ప్రియతమా ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు నారా చంద్రబాబునాయుడు "75" వ జన్మదిన వేడుకలు మా ఉలిందకొండ గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యుద్ధంరమణ %ఽ% తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఉలిందకొండ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సిబిఎన్ కి కేక్ కటింగ్ చేసి, ప్రజలందరికీ స్వీట్లు పంచారు, ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు యుద్ధం శ్రీనివాసులు, బట్టు సుబ్బరాయుడు, ఎం మురళి, బోయ వెంకటేశ్వర్లు, బోయ హనుమన్న, బోయ మద్దిలేటి, తెలుగు శివ, షేక్ కలాం, మోటార్ వెంకటేశ్వర్లు, ముల్లా షాలు, చక్రపాణి, హోటల్ షేక్ అహ్మద్, మొల్ల మాసుమ్, బట్టు విజయ రాజు, సి.నారాయణ, గౌండ నాగేశ్వరావు, లాల్ బాషా, కరీం, కటిక ఖాదర్, రంగముని, చాకలి చిన్న మద్దయ్య, వడ్డే బజారు, ఆటో బన్ను భాష, చిన్న రాజు, గౌండ రాముడు, గౌండ చిన్న సుంకన్న మరియు టిడిపి యువ నాయకులు యుద్ధం శ్రీకాంత్, బొగ్గుల షేక్షవలి, గొల్ల విక్రం, ఆవులు దొడ్డి మధు, చాకలి వెంకటరమణ, గాజుల రాజేష్, గొల్ల మహేంద్ర, గాజుల వాసు, నరేష్, రామాంజి, గడ్డం భరత్, అశోక్, హరి, నన్నూరు శేషావలి, చాకలి రాజు, పెయింటర్ రమేష్, ఎన్టీఆర్ రంగడు, సమర, గాజుల శేఖర్, ఎర్రకత్వ గ్రామ నాయకులు నాగేశ్వరరావు , దస్తగిరి, చిన్న రాముడు, హేమంత్, నరేంద్ర మరియు గ్రామ ప్రజలు నాయకులు పాల్గొనడం జరిగినది.

## జిల్లాలో లాడ్జిలలో పోలీసుల దాడులు

**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా తనిఖీలు**

**ఆకస్మిక తనిఖీల్లో పాల్గొన్న పోలీసులు**



కర్నూలు పల్లె వెలుగు... కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు శనివారం రాత్రి కర్నూలు జిల్లా పోలీసులు బ ృందాలుగా ఏర్పడి జిల్లాలోని లాడ్జిలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. లాడ్జిలకు వచ్చే వ్యక్తులకు సంబంధించి సరైన గుర్తింపు కార్డులు తీసుకోవాలని, వారి సంబంధించిన అన్ని వివరాలు నమోదు చేయాలని పోలీసు అధికారులు లాడ్జీల నిర్వహకులకు సూచించారు. కొత్తగా ఎవరైనా వస్తే వారికీ సంబంధించిన పూర్తి వివరాలు తీసుకోని రూమ్స్ ఇవ్వాలని సూచించారు. రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలన్నారు. లాడ్జి పరిసరాలు స్పష్టంగా కన్పించేలా తప్పనిసరిగా సి. సి. కెమెరా ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు.అనుమానస్పద వ్యక్తులు లాడ్జిల్లో బస చేసిన సమయంలో పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. లాడ్జిల్లో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు తావిచ్చినా గట్టి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా పలు లాడ్జి లను పోలీసులు సోదా చేసి అక్కడ నివసిస్తున్న వారి వివరాలు తెలుసుకొని , అనుమానం వ్యక్త పరిచిన వారి వివరాలు నమోదు చేసుకున్నారు.




## డాక్టర్ రవి కృష్ణను సత్కరిస్తున్న గురురాజా విద్యాసంస్థల డైరెక్టర్లు మౌలాలి రెడ్డి, షేక్షావలి రెడ్డి తదితరులు

**-కళలను మరింత ప్రోత్సహిస్తాం: డాక్టర్ రవి కృష్ణ**



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 20 . పల్లె వెలుగు ):ఏప్రిల్ 16వ తేదీ, సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం 177 వ జయంతి రోజున ప్రభుత్వం నిర్వహించే తెలుగు నాటక రంగ దినోత్సవంలో, విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్రస్థాయి కందుకూరి ప్రతిష్టాత్మక రంగ స్థల పురస్కారం అందుకున్న డాక్టర్ రవి క ృష?ను గురు రాజా విద్యాసంస్థల తరపున డైరెక్టర్లు మౌలాలి రెడ్డి,షేక్షావలి రెడ్డి శాలువా, పూలమాల,జ్ఞాపిక తో సత్కరించి అభినందించారు. డాక్టర్ రవి క ృష? మాట్లాడుతూ తన దర్శకత్వంలో కళారాధన, గురురాజా స్కూల్ సంయుక్తంగా రాష్ట్ర ప్రభుత్వ నంది నాటకోత్సవాలలో వరుసగా ఏడు సంవత్సరాలు బాలల సాంఘిక నాటికల విభాగంలో రెండు బంగారు, రెండు వెండి, రెండు కాంస్య నంది అవార్డులు అందుకోవడం జరిగిందని, రాష్ట్రంలో ఇటువంటి ఘనత సాధించిన ఏకైక సంస్థ కళారాధన అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్.మధుసూదన రెడ్డి, లయన్స్ క్లబ్ నాయకులు మనోహర్ రెడ్డి శివకుమార్ రెడ్డి, విద్యా సంస్థల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టిన బైకిస్ట్..

**స్పాట్ లో అమ్మాయి, ఆసుపత్రికి తరలిస్తుండగా అబ్బాయి మృతి.**





మర్రిపాడు ఏప్రిల్ 20 పల్లె వెలుగు : మర్రిపాడు మండల పరిధిలోని నెల్లూరు ముంబై జాతీయరహదారి కడప సరిహద్దు సమీపంలో కదిరినాయుడు పల్లి వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఝాన్సీ అనే మహిళ అక్కడికక్కడే మ ృతి చెందగా.. నరసింహులు అనే వ్యక్తిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మ ృతి చెందాడు. వివరాల్లోకి వెళితే కడప జిల్లా అట్లూరు మండలం ముత్తుకూరుకు చెందిన మల్లీ నరసింహులు బద్వేల్ మున్సిపాలిటీలోని గోపవరం పేటకు చెందిన ఝాన్సీ నెల్లూరు జిల్లాలోని దైవ క్షేత్రమైన పెంచలకోన వెళ్లి తిరిగి వారి స్వగ్రామాలకు వెళుతుండగా వారరు ప్రయాణిస్తున్న బైక్ అదుపుతప్పి చెట్టును ఢీకొట్టడం జరిగి మ ృతి చెందడం జరిగింది. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై కాసుల శ్రీనివాసరావు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగించారు.

## ఘనంగా సీఎం చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలు.



మర్రిపాడు ఏప్రిల్ 20పల్లె వెలుగు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు శుభ సందర్భంగా మర్రిపాడు మండల కేంద్రం బస్టాండ్ సెంటర్ ఆవరణంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ అరికట్ల జనార్దన్ నాయుడు, మాజీ అధ్యక్షులు శాఖమూరి నారాయణ నాయుడు,పుట్టం శ్రీనివాసులు రెడ్డి, యరమళ్ళ చిన్నారెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తొలిత మండల కేంద్రంలో గల అభయాంజనేయ స్వామి దేవాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేరుపై ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి బస్టాండ్ సెంటర్ ఆవరణంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమాన్ని అందరూ ఐక్యమత్యంగా కలిసి నిర్వహించి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి స్వీట్స్ పంపిణీ చేసి ముఖ్యమంత్రి పై తమకున్న అభిమానాన్ని చాటి చూపారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రూపు రేఖలను మార్చే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యొక్క కఠోరమైన శ్రమ ఎనలేనిదని.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని విధాల ముందుకు తీసుకెళ్లే దిశగా ఆయన యొక్క పనితీరు భేష్ అని.. నవ్యాంధ్ర రాజధానిని అన్ని విధాల సమకూర్చి రాష్ట్రాన్ని అభివ ృద్ధి దిశగా పరుగులు తీసే రాష్ట్రంగా రూపుదిద్దేందుకు అనునిత్యం శ్రమిస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కటారి రమణయ్య, చిన్నారెడ్డి, ఎలగాల వెంకటేశ్వర్లు, మల్లు స్వాతి రెడ్డి, కోనంకి శ్రీనివాసులు నాయుడు, మందాది శ్రీరాములు, మధుసుదన్ రెడ్డి, కర్రావుల శ్రీనివాసులు, రాటకొండ వెంకటేశ్వర్లు, గంగినేని శ్రీనివాసులు, మాడుపూరు చంద్రబాబు, పాల్గొన్నారు.



## 26న నగరపాలక సర్వసభ్య సమావేశం

**నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**



కర్నూలు పల్లె వెలుగు.ఈ నెల 26న (శనివారం) నగరపాలక సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మేయర్ బి.వై. రామయ్య అధ్యక్షతన సమావేశం జరుగుతుందని, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీ.జీ. భరత్, ఎంపీలు బస్తిపాటి నాగరాజు, బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు గౌరు చరిత రెడ్డి, బొగ్గుల దస్తగిరి, డిప్యూటీ మేయర్లు, స్టాండింగ్ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ మెంబర్లకు 19 అంశాలతో కూడిన అజెండా ప్రతులను ఇప్పటికే పంపినట్లు ప్రకటనలో కమిషనర్ పేర్కొన్నారు

## ఆరోజుల్లో జీవన శైలి.

**-ఎవరికీ ఏచీకూ చింతా ఉండేది కాదు.**



మంత్రాలయం ఏప్రిల్20 (పల్లె వెలుగు ప్రతినిధి) జీవితంలో ఏది ఎలా వస్తే అలాగే స్వీకరించే వారు. సంతోషంగా కాలం గడిపేసే వారు. ఆనందంగా భాద్యతలు నిర్వహించేవారు. అప్పట్లో ఎన్నో ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. వారాలబ్బాయిలు వీథి దీపాల చదువులు మనుషులంత ఒక్కటిగా ఉండేవాళ్ళు. ప్రజలంతా అమాయకంగా ఉండేవాళ్ళు. కక్షలూ కార్పణ్యాలు. కోపతాపాలు, కుళ్ళూ,కపటం, ఈర్ష్యా, ద్వేషాలు, వాళ్ళకుంది మాకులేదని ఏనాడూ అనుకునే వారే లేరు. అప్పట్లో అహంకారం ప్రతీకారం అనేవే తెలీదు అప్పటి జనాలకి.వెనక్కి తిరిగి చూచుకుంటే ఆరోజులే బాగున్నాయి అనిపిస్తుంది. ఇప్పుడున్నన్ని సౌకర్యాలు, విలాసాలు లేకపోయినా, ప్రక ృతికి దగ్గరగా, ఆరోగ్యంగా గడచిన రోజులవి.

## వక్ఫ్ ఆస్తులు కొల్లగొట్టిన బడా చోర్ నేతలకు రేవంత్ మద్దతు ఇస్తున్నారు: బండి సంజయ్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ధ్వజమెత్తారు. వక్ో ఆస్తులు కొల్లగొట్టిన బడా చోర్ నేతలకు రేవంత్ రెడ్డి మద్దతు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వక్ోసవరణ చట్టం బిల్లుకు వ్యతిరేకంగా ఆందోళనల వెనుక కాంగ్రెస్ హస్తం ఉందని ఆరోపించారు. మత కల్లోలాలు జరగాలని కాంగ్రెస్ చూస్తోందని మండిపడ్డారు. వక్ో ఆస్తులను మజ్లిస్ పార్టీ దోచుకుందని, వక్ో భూములతో ముస్లింలకు ఏం లాభం చేకూర్చారో చెప్పాలని బండి సంజయ్ నిలదీశారు. మరోవైపు, సీఎం రేవంత్ రెడ్డి జపాన్ లో పర్యటిస్తుండడం పట్ల బండి సంజయ్ విమర్శనాస్త్రాలు సంధించారు. అకాల వర్షాలతో రైతులు కష్టాల్లో ఉంటే రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలా? అని మండిపడ్డారు.

# నిరుపేదలకు ఆధునిక వైద్యం అందించాల్లన్నదే లక్ష్యం.




## -ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన

**నందికొట్కూరు. ఏప్రిల్ 20 . పల్లె వెలుగు**
):నిరుపేదలకు ఆధునిక వైద్యం అందించాల్లన్నదే లక్ష్యమని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివచరణ్ రెడ్డిలు అన్నారు.నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం కొణిదేల గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివ చరణ్ రెడ్డిల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఆదివారం నిర్వహించచారు.చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా వైద్య శిబిరం వద్దనే టీడీపీ నాయకులు, బైరెడ్డి అభిమానుల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి సీఎం చంద్రబాబుకు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివ చరణ్ రెడ్డి తదితరులు శుభాకాంక్షలు చెప్పారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో హైదరాబాద్ కు చెందిన వివిధ విభాగాల వైద్య నిపుణులు డాక్టర్ సోమేశ్వరరెడ్డి, డాక్టర్. కె ఎస్ సోమేశ్వరరావు, డాక్టర్ జితేందర్ జైన్, డాక్టర్. బి. అనుషా, డాక్టర్. మల్లికార్జున, డాక్టర్. జగన్మోహన్ రెడ్డి, డాక్టర్ బైరెడ్డి శబరి, డాక్టర్ శివ చరణ్ రెడ్డిలు రోగులకు వైద్య సేవలు అందించారు. రక్తం, గళ్ళ, బి పి, షుగర్ తదితర పరీక్షలు కూడా ఉచితంగా అందించారు. కొనిదేల, నాగటూరు, బిజినేముల, నెహ్రూ నగర్, ఎల్లాల, వనములపాడు, లక్ష్మాపురం, పగిడ్యాల, పాత, కొత్త ముచ్చుమర్రి గ్రామాల నుంచి వందల సంఖ్యలో రోగులు ఎంపీ శబరి ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంకు వచ్చారు. వైద్య శిబిరంకు వచ్చిన పేద రోగులకుకు పరీక్షలు, ఉచితంగా అవసరమైన మందులు, భోజన వసతులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి,

ఆమె భర్త డాక్టర్ శివచరణ్ రెడ్డి లు కల్పించారు. కర్నూలు సుశీల నేత్రాలయం వైద్య బృందం, చిన్న పిల్లల వైద్య బృందాలు రోగులకు వైద్య సేవలు అందించారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ప్రజలందరి దీవెనలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఉండాలని, మంచి పాలన అందించేందుకు సీఎం కు మనోభలం, దైర్యం ప్రజలు ఇవ్వాలని ఆమె కోరారు.

# జేఈఈ మెయిన్స్ ఫలితాలలో న్యూక్లియస్ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు




**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 20 . పల్లె వెలుగు ):** ఎన్టిఏ ప్రకటించిన జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాలలో నంద్యాలలోని న్యూక్లియస్ జూనియర్ కళాశాల విద్యార్థులు అదుతే ఫలితాలు సాధించారు. ఈ సందరరేగా కళాశాల ప్రిన్సిపల్ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ తమ న్యూక్లియస్ కళాశాలలో చదువుతున్న అనీషా తబస్సుమ్ అత్యధికంగా 99.37 పర్సంటైల్ సాధించింది అని, అదేవిధంగా మరో 7 మంది విద్యార్థులు 90కి పైగా పర్సంటైల్ సాధించారని తెలిపారు. లిఖిత్ 97.62, పర్సంటైల్, స్నేహలతా రెడ్డి 95.03 పర్సంటైల్, సాయి కిరణ్ రెడ్డి 94 పర్సంటైల్, కార్తిక 93.52పర్సంటైల్, జి మనోజ్ కుమార్ 92.69 పర్సంటైల్, తస్నీమ్ 91.87 పర్సంటైల్, పద్మ మీనాక్షి 91.61 పర్సంటైల్ సాధించారని తెలిపారు. వీరిలో కార్తిక 24, %ూ%. లికిత్ 1010, సంతోష్ 8740,

ఆల్ ఇండియా క్యాటగిరీ ర్యాంకులు సాధించినట్లు ప్రకటించారు. కళాశాల డైరెక్టర్ వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ.. న్యూ క్లియస్ కళాశాల నుంచి మొత్తం మీద 23 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ రాయడానికి అర్హత సాధించారని, ఈ విద్యార్థులందరూ అడ్వాన్స్ పరీక్ష రాయడానికి కళాశాలలో సిద్ధమవుతున్నట్టు తెలిపారు. నంద్యాల ప్రాంత ప్రజలకు సమీపంలో జేఈఈ, నీట్, మరియు సీ. ఏ. సంబంధిత నాణ్యమైన విద్యను అందుబాటులో ఉంచడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ సందరరేగా ఆదరించి, సహకరిస్తున్న విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, వివిధ పాఠశాలల యాజమాన్యాలకు, ఉపాధ్యాయులకు, తమ కళాశాల అధ్యాపకులకు న్యూక్లియస్ కళాశాల యాజమాన్యం అభినందనలు తెలిపారు.

# దార్శినికునికి 75 యేళ్లు




### పనితనం,ఆలోచనా విధానంలో నవ యువకుడు చంద్రబాబుకుపుట్టిన రోజు శుభాకాంక్షలు : ఎమ్మెల్యే సత్యానందరావు

### కొత్తపేట నియోజకవర్గంలో ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి జన్మదిన వేడుకలు%ా

### క్యాంపు కార్యాలయం వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు

**రావులపాలెం చీఫ్ బ్యూరో ఏప్రిల్ 20 పల్లె వెలుగు**
భవిష్యత్తు తరాల అవసరాలను,భవిష్యత్తు తరాలకు కావాల్సిన అభివృద్ధిని ముందుగానే అందించే దార్శనికుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75 యేళ్ల పుట్టిన రోజు సందరరేగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శుభాకాంక్షలు తెలియజేశారు.రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన చంద్రబాబు జన్మదిన వేడుకలలో ఎమ్మెల్యే సత్యానందరావు,ఆకుల రామకృష?, కె వి సత్యనారాయణ రెడ్డి పాల్గొని కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలు సైతం చంద్రబాబు నాయకత్వాన్ని కొనియాడిన సందరాేలు ఉన్నాయని చెప్పారు.సంక్షేమంలో గానీ అభివృద్ధి గానీ,యువతకు ఉపాధి,ఉద్యోగ కల్పనలో గానీ చంద్రబాబుకు ఎలాంటి పోటీ లేదన్నారు.ఉమ్మడి రాష్ట్రాన్ని కానీ,విభజిత ఆంధ్రప్రదేశ్ ను కానీ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లింది చంద్రబాబు నాయుడు మాత్రమే అని తెలిపారు.ఆయన వయసు 75 సంవత్సరాలు గాని చంద్రబాబు ఆలోచనా విధానంలో,పనితనంలో నవ యువకుడు నారా చంద్రబాబునాయుడు అని కొనియాడారు.నియోజకవరగంలోని కొత్తపేట,రావులపాలెం,ఆలమూరు,ఆత్రేయపురం మండలాల్లో చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు.చంద్రబాబునాయుడు పుట్టిన రోజుని పురస్కరించుకుని రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.రక్తదానం చేసిన వారిని అభినందించారు.అలాగే నియోజకవర్గంలోని ప్రముఖ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే రావులపాలెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించిన దుస్తులు,భోజనం పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇర్లపాడు ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవం




**మర్రిపాడు ఏప్రిల్ 20 పల్లె వెలుగు :** ఇర్లపాడు ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని పాఠశాల యాజమాన్య కమిటీ మరియు గ్రామస్తుల సహకారంతో ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందరరేగా జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచి పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పెద్ద ఎత్తున వార్షికోత్సవాలు నిర్వహించడం అభినందినీయమనీ,విద్యార్థుల్లో ఉండే అంతర్గత శక్తులను వెలికితీయడానికి ఇవి దోహదం చేస్తాయననీ,ప్రభుత్వ పాఠశాలలో విలువలతో కూడిన నాణ్యమైన విద్య లభిస్తుందని అన్నారు.వచ్చే విద్యా సంవత్సరం నుంచి మెట్ట ప్రాంతమైన మర్రిపాడు మండలంలోని అన్ని పాఠశాలల లోని ఒకటి నుంచి ఐదో తరగతి చదివే విద్యార్థులకు తమ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత నోటు పుస్తకాలు పంపిణీ చేయడానికి చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.మర్రిపాడు మండల పరిషత్ అధ్యక్షులు గంగవరపు లక్ష్మీ శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ మంచి పాఠశాలల ద్వారానే మంచి సమాజాన్ని నిర్మించగలమనీ,ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అందరూ కృషి చేయాలని అన్నారు.అనంతరం జరిగిన విద్యార్థుల ప్రతిభా పాటవాల ప్రదర్శన,సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.ఈ కార్యక్రమంలో మర్రిపాడు సబ్ ఇన్స్పెక్టర్ కాసుల శ్రీనివాసులు,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బ్రహ్మయ్య,ఇర్లపాడు సర్పంచ్ గుర్రం శ్రీనివాసులు,పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ సుబ్బరాయుడు,ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు పీ.ఎస్.బీ శ్రీనివాస్,చిన్నపిల్లల వైద్యురాలు అమర జ్యోతి,వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు రెడ్డి,విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి జొన్నా సత్యనారాయణ,ఎంఆర్జీ రాజేంద్ర కుమార్,పాఠశాల ఉపాధ్యాయులు కటారి సుధాకర్,మౌనిక,రమేష్‌బాబు, మరియమ్మ, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రతిభకు పట్టాభిషేకం కరపత్రాల విడుదల



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 20 . పల్లె వెలుగు ):** ప్రతి సంవత్సరం లాగే నేటి సంవత్సరంకు సంబందించి ఉమ్మడి కర్నూల్ జిల్లా పరిధిలోని పద్మశాలి కులానికి చెందిన విద్యార్థులను ప్రోత్సహిస్తు 1- 6- 2025న ప్రతిభకు పట్టాభిషేకం కార్యక్రమం నిర్వవహిస్తామని పద్మశాలి సంఘ అధ్యక్ష కార్యదర్శులు భీమునిపల్లి వెంకటసుబ్బయ్య, గాజుల శంకర్ తెలిపారు. ఆదివారం భద్రవతి భావనరుషి దేవాలయంలో జరిగిన సమావేశంలో ఇందుకు సంబందించిన కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 10వ తరగతిలో 540మార్క్ లు, ఇంటర్ లో 900మార్క్ లు పైబడి సాధించిన వారు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. వచ్చిన దరఖాస్తుల్లో మెరిట్ ఆధారంగా ఎంపిక చేసి మొదటి బహుమతి గా రు. 10,000లు, రెండవ బహుమతి గా రూ. 7500లు, మూడవ బహుమతి గా రూ. 5000లు, కాంసోలేషన్ బహుమతి గా రూ. 2000లు అందచేస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు ఎం. మంగపతి, సెల్ నెం. 939045889ద్వారా సంప్రదించాలని అన్నారు. పాల్గొనదలచినవారు ఈ నెల 15వ తేదిలోపు మార్కుల జాబితా, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను అందచేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు సాదు సూర్యనారాయణ, చెన్న వెంకటేశ్వర్లు, సుబ్బయ్య, గాజుల ఎర్రయ్య, చెన్న శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గతంలో మంచుకొండలు కరిగించి ఆనీరు తాగేవారు. ఇక్కడ చిన్న పాప నల్లా దగ్గర క్యాన్ లో నీళ్లు నింపుతుంది.



**మంత్రాలయం ఏప్రిల్20 పల్లె వెలుగు (ప్రతినిధి)** ఇందులో కొత్తేముంది అనుకున్నారా. ఇది అలాంటి ఇలాంటి ప్రాంతం కాదు 13800 అడుగుల ఎత్తులో ఉండే లెహ్ లోని డెమ్ చోక్ ప్రాంతం. గత 75 ఏళ్లుగా వీళ్ళు మంచు కొండలు కరగబెట్టి అవే నీళ్లు త్రాగేది 65 సంవత్సరాలు ఈదేశాన్ని పాలించిన ప్రభుత్వం ఏనాడు పట్టించుకోలేదు. ఈవిషయం తెల్సుకున్న మోదీ జల్ జీవన్ మిషన్ కింద 325 కిలోమీటర్లు పైప్ లైన్ వేయించాడు. అది కూడా సాధారణ పైపులు కాదు చలికాలంలో నీళ్లు గడ్డ కట్టకుండా ఉండడానికి ఇన్సూలేటెడ్ పైపులు. 8సబ్మెర్సిబుల్ మోటార్లు వేయించాడు. గతసంవత్సరం జులైలో ఇది ప్రారంభం ఆయింది. ఇప్పుడు అక్కడ ప్రజలు స్వాతంత్రం వచ్చిన 75 ఏళ్ల తర్వాత స్వఛమైన నీరు తాగుతున్నారు. ఇలాంటి అభివృద్ధి కనపడదు కొందరికి.

## మే 8,9 తేదీల్లో తుడ టవర్స్ వాణిజ్య గదుల వేలం ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో ఏప్రిల్ 20 పల్లె వెలుగు** మ తిరుపతి పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న తుడా టవర్స్ వాణిజ్య గదుల విక్రయాన్ని మే 8,9, తేదీల్లో ఈ వేలం నిర్వహించనున్నట్లు తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరములోని అన్నమయ్య కూడలి వద్ద 3.60 ఎకరముల స్థలములో %+%ం13 అంతస్తులతో ప్రతిష్టాత్మకంగా “తుడ టవర్స్” నిర్మిస్తున్న విషయం విదితమే. ఇందులోని నివాసయోగ్యమైన గదులకు వేలం నిర్వహించామని తెలిపారు. తుడ టవర్స్ (గ్రౌండ్ ఫ్లోర్ (10 గదులు), మొదటి అంతస్తు (21 గదులు)లోని వాణిజ్య గదులను మే 8, 9 తేదిల యందు ఈ - వేలము ద్వారా అమ్ముటకు నిర?యించామని తెలిపారు. వాణిజ్యపు గదులు 2000 నుండి 9000 చదరపు అడుగుల విస్తీర?ముతో నగర వాణిజ్య సముదాయములకు అత్యంత అనువైనదిగా నిర్మిస్తున్నామని తెలిపారు. వివరముల కొరకు తుడ కార్యాలయము, తుడ టవర్స్ వెబ్సైట్లు %షష్.బస్ఫ్శీషవతీం.ఱఅ/షష్.బఝుజూ.ఱఅ% సంప్రదించవలసినదిగా ఉపాధ్యక్షులు ఆ ప్రకటనలో కోరారు.

## సిఐగా కొత్తగా బాధ్యతలు చేపట్టిన దస్తగిరి బాబు ను సన్మానించి జనసేన పార్టీ నాయకులు



**శిరివెళ్ళ:** సిరివెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల కొత్తగా బాధ్యతలు స్వీకరించిన దస్తగిరి బాబును సిరివెళ్ల మండల జనసేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి బోకే ఇచ్చి, పూల దండలతో సన్మానించడం జరిగింది. ఈ సందరరేగా జనసేన పార్టీ నాయకులు పలు సమస్యలను సిఐ ద్రృష్టికి తీసుకెళ్ళారు. ఈ సందరరేగా సిఐ దస్తగిరి బాబు మాట్లాడుతూ కుల మతాలకు ,పార్టీలకు అతీతంగా ప్రజలతో ఫ్రెండ్లీ పోలీస్ గా వ్యవహరించి శాంతిభద్రతలను కాపాడుతామని, ఎవరికి ఏ సమస్య వచ్చినా చట్ట ప్రకారం ఆదుకుంటామని ఈ సందరరేగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు ఆలమూరు గౌస్, బండెద్దుల ఖాదర్,తలారి పెద్ద బాలయ్య, ముల్లా అక్బర్ బాషా, పఠాన్ ఇబ్రహీం ఖాన్,అక్రమ్,నాగరాజు శెట్టి,సి మధు , గౌండ వలి , కార్పెంటర్ హుస్సేన్ బాషా తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి

**తిరుపతి చీఫ్ బ్యూరో ఏప్రిల్ 20 పల్లె వెలుగు** వేసవికాలం ఎండల దృష్ట్యా ఈ ఏప్రిల్ 21 వ తేదీ సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, 9.30 నుండి 10.30 గంటల వరకు నిర్వహించే డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శ్రీ ఆమరయ్య గారు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏప్రిల్ 21వ తేది సోమవారం ఉదయం 9 గంటల నుండి 1 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక” కార్యక్రమం, 9.30 నుండి 10.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందన్నారు. పోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చుని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు ఇంచార్జి కమిషనర్ శ్రీ ఆమరయ్య గారు తెలియజేశారు. **గమనిక:** అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

# నిశ్చితార్థ వేడుకకు హాజరైన ఎన్ఎండి ఫిరోజ్




## -చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసిన కాబోయే నూతన వధూవరులు

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 20 . పల్లె వెలుగు :** గోస్పాడు మండలం నెహ్రూ నగర్ గ్రామంలో టిడిపి నాయకులు వేమారెడ్డి కుమార్తె లక్ష్మీ ప్రసన్న నిశ్చితార్థ వేడుకకు హాజరై కాబోయే నూతన వధూవరులైన లక్ష్మీ ప్రసన్న , రవిచంద్ర రెడ్డి లను ఆశీర్వదించిన నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ .

అనంతరం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు 75 వ పుట్టినరోజు సందర్భంగా టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ సమక్షంలో కాబోయే నూతన వధూవరులు లక్ష్మీ ప్రసన్న , రవిచంద్ర రెడ్డి లు కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడు కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల టిడిపి కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి , ప్రసాద్ రెడ్డి , సుధాకర్ నాయుడు , శ్రీనివాస్ రెడ్డి , శివరామిరెడ్డి , బాలీశ్వర్ రెడ్డి , విశ్వనాథ రెడ్డి , ఖాదర్ బాషా , వెంకట లింగారెడ్డి , నందం బాబురావు , బుగ్గ రాముడు , గోస్పాడు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

## జాతీయస్థాయి చిత్రలేఖనం పోటీల్లో పతకాల పంట



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 20 .పల్లె వెలుగు ):** జాతీయస్థాయి చిత్రలేఖనం పోటీల్లో నంద్యాలకు చెందిన కోటేష్ ఆర్ట్ అకాడమీ విద్యార్థులు తమ ప్రతిభతో పతకాల పంట పండించారు. ఈ నెల 5న విజయవాడ లోని డ్రీమ్ ఆర్ట్ అకాడమీ వారు నిర్వహించిన 12వ బాలుర జాతీయ స్థాయి చిత్రకళా ప్రదర్శన మరియు పోటీలకు నంద్యాలకు చెందిన కోటేష్ ఆర్ట్ అకాడమీ నుండి 28 విద్యార్థులు వేసిన చిత్రాలు పోటీలకు పంపగా అందులో 16 మంది చిన్నారులు పతకాలు సాధించారు అందులో 8 మంది చిన్నారులకు బంగారు పతకాలు,8 మంది చిన్నారులకు రజత పతకాలు సాధించారు. విద్యార్థులు మంచి ప్రతిభని చాటరాని చిన్నారులకు అభినందనలు తెలుపుతూ వారికి పసిడి పతకాలు, రజత పతకాలు, సర్టిఫికెట్స్ కొరియర్ ద్వారా పంపారు. ఆదివారం స్థానిక ఆర్ట్ అకాడమీ లో అభినందన సభను ఏర్పాటు చేసి చిత్రకారుడు కోటేష్ చిన్నారులకు పతకాలు, సర్టిఫికెట్స్ అందజేశారు. బంగారు పతకాలు సాధించిన వారిలో సాహిత్, మ ృదుల, రాగ వైష?వి, శ్రేష్ఠ, లాస్యశ్రీ, సాయిహవీష్, జోషిక, దిబంకుర్ రజత పతకాలు సాధించిన వారిలో భానుతేజ, హర్షిత, కాత్యాయిని, శాన్విఅనన్య, నీతూక ృష?శ్రీ, బాదుల్లాసాయి, లక్ష్య సాయి, చరిత్ వున్నారు. ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ కోటేష్ మాట్లాడుతూ మా చిన్నారులకు ఇన్ని పతకాలు సాధించడం చాలా ఆనందంగా ఉందని ముమ్ముందు మరిన్ని అవార్డ్స్, పతకాలు రావాలని వారికి నా ఆశీస్సులు తెలియ జేస్తున్నానని తెలిపారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి జి ఆర్ ఎస్) వికేంద్రీకరణ

## జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి. కె

**ఏలూరు చీఫ్ బ్యూరో , ఏప్రిల్ 20 పల్లె వెలుగు**

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి జి ఆర్ ఎస్ ) ను ఈ సోమవారం నుండి మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి కె, ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి జి ఆర్ ఎస్ )" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల,డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని

కలెక్టర్ అన్నారు అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు,డివిజనల్ కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించుకోవచ్చునన్నారు ప్రజలకి పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు తెలిపారు ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

## ఈ నెల 25వ తేదీన విడుదల కానున్న 6జర్నీ సినిమాలో బాబా కల్లూరి నటన అద్భుతం



**పల్లె వెలుగు / చాగలమర్రి న్యూస్** మండల కేంద్రమైన చాగలమర్రి గ్రామంలో వల్లంకొండు సాయి సుదర్శన్ రావు మిత్రుడు బుల్లితెర వెండితెరలో తనదైన శైలిలో నటన రూపంలో విభిన్న పాత్రల్లో పోషిస్తూ చిత్రాల్లో కనిపిస్తున్న బాబా కల్లూరి ఆయన నటించిన నూతన చిత్రం త్వరలో విడుదలకు సిద్ధమవుతున్న 6జర్నీ చిత్రంలో నటించడం జరిగింది.బాబా కల్లూరి మాట్లాడుతూ అరుణ కుమారి ఫిలిమ్స్ పతాకంపై పాల్యం శేషమ్మ బసిరెడ్డి ప్రొడ్యూసర్ పాల్యం రవి ప్రకాష్ రెడ్డి నిర్మిస్తున్నటువంటి చిత్రం 6 జర్నీ హీరో హీరోయిన్లుగా సమీర్ దత్త, పల్లవి రాథోడ్ గా నటిస్తున్నారు. ముఖ్యపాత్రులుగా టేస్టీ తేజ, పాల్యం రవి ప్రకాశ్ రెడ్డి రమ్య రెడ్డి, బాబా కల్లూరి, మిలటరీ ప్రసాద్, అవంతిక, సంజయ్ ఆచార్య, సాహితి, అభిరామ్ నటిస్తున్నారు.ఈ చిత్రానికి బషీర్ ఆలూరి దర్శకత్వం వహిస్తున్నారు.ఇకపోతే ఈ చిత్రానికి హైలైట్ గా సినిమా ఆటోగ్రఫీ ఉండబోతుంది రాజేంద్ర ప్రసాద్ తో ఆ నలుగురు నటసింహం నందమూరి బాలక ృష?తో శ్రీమన్నారాయణ , జగపతిబాబుతో పెళ్లయిన కొత్తలో , హీరో ఆది సాయికుమార్ తో ప్యార్ మే పడిపోయానే సినిమాలకు కెమెరామెన్ గా పనిచేసినటువంటి టీ. సురేందర్ రెడ్డి ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫి అందిస్తున్నారు. ఈ సినిమాకి కథ హైలెట్ గా ఉండబోతుంది అని తెలిపారు. కథకి సంబంధించినటువంటి అందమైన లొకేషన్స్ లలో పాడేరు , అరకు , రామగుండం , చిక్కబల్లాపూర్ లొకేషన్లలో చిత్రీకరణ జరుపుకోవడం జరిగింది. ఎడిటింగ్ ఎన్.శ్రీనుబాబు , ఇకపోతే ప్రత్యేక ఆకర్షణ గా యం.ఎన్.సింహా మ్యూజిక్ అందిస్తున్నారు. సింగర్ హరిచరణ్ రామ్ కి పాడిన పాటలు ఆకాశంలోని చందమామ , ఇది రామదండురా ఇప్పటికే రిలీజ్ అయిన రెండు పాటలు ఒక మిలియన్ వ్యూస్ యూట్యూబ్లో దూసుకుపోతుండడం విశేషం. ఈ సినిమా ప్రొడ్యూసర్ పాల్యం రవి ప్రకాష్ రెడ్డి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సినిమాని నిర్మించడం జరిగింది. బాబా కల్లూరి మాట్లాడుతూ 6జర్నీ మూవీ ఆరు మంది సంతోషంగా ఎంజాయ్ చేసుకుంటూ అడవిలో వెళ్తున్న క్రమంలో కొన్ని అనుకోని సంఘటనలు వాళ్ళ జీవితాలలో జరగటం వాళ్లు ఆ అడవిలో ఆ ఇబ్బందులను ఎదుర్కొని వాళ్లు పడిన కష్టాలు ఆ భగవంతుడు చూస్తూ ఆ శ్రీరాముల వారు వాళ్ళని ఏ విధంగా కాపాడారో తెలియాలంటే ఈ 6 జర్నీ సినిమా అందరూ ఏప్రిల్ 25న థియేటర్లలో వరల్డ్ వైడ్ గా రిలీజ్ అవుతుందని డైరెక్టర్ బషీర్ అలూరి తెలిపారు.ఈ సినిమాకి పని చేసినటువంటి హీరో హీరోయిన్లుగా సమీర్ దత్త పల్లవి రాథోడ్



ముఖ్యపాత్రులుగా టేస్టీ తేజ, పాల్య%శీ% రవి ప్రకాష్ రెడ్డి, రమ్య రెడ్డి, బాబా కల్లూరి,అవంతిక, మిలిటరీ ప్రసాద్, సంజయ్ ఆచార్య, అభిరామ్ అందరికీ తెలుగు సినిమా ఇండస్ట్రీలో మంచి భవిష్యత్తు ఉండబోతుందని అలాగే సినిమాకి పని చేసినటువంటి ప్రతి టెక్నీషియన్స్ టీం సభ్యులకు డైరెక్టర్ బషీర్ ఆలూరి కి క ృతజ్ఞతలు తెలపడం జరిగింది.

## ఘనంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



**పాములపాడు ఏప్రిల్ 20 ( పల్లె వెలుగు -:** పాములపాడు మండల కేంద్రము లో మండల అధ్యక్షుడు శ్రీ గుండ్రెడ్డి రవీంద్ర రెడ్డి గారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి జన్మదిన సందర్భంగా నాయకులు కార్యకర్తలతో ఘనంగా జరుపుకున్నారు

కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్రా రెడ్డి గారు మాట్లాడుతూ

విజనరీ నాయకత్వానికి, అభివ ృద్ధి మార్గదర్శకానికి నిలువెత్తు ప్రతిరూపం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అని

తెలుగు ప్రజల కోసం తన జీవితం అంకితం చేసిన ధీర నాయకుడు.

అవినీతి రహిత పాలన, టెక్నాలజీ ప్రోత్సాహం ద్వారా ఆంధ్ర ప్రదేశ్‌కు నూతన దిశ చూపిన మహానుభావుడు అని చెప్పుకొచ్చారు ఆయన

ఆరోగ్యం, ఆయుష్షు ఎల్లప్పుడూ యధేఛగే ఉండాలని కోరుకుంటూ పాములపాడు మండలంలో తెలుగుదేశం పార్టీ అభివ ృద్ధికి క ృషి చేస్తానని తెలిపారు

కార్యక్రమంలో మాజీ ఎంపీపీ

వేంకటేశ్వర రావు మాజీ మండల అధ్యక్షుడు చెల్లె హరినాథ్ రెడ్డి జీఎం రవి రాయపాటి గోవిందు పూసల క ృష? రాము చౌదరి గజ్జల భాస్కర్ రెడ్డి నాగేశ్వర రావు కాంతరెడ్డి ఆది రెడ్డి లింగుస్వామి లక్ష్మీకాంత్ రెడ్డి సురేష్ కరీం భాష ఐటిడిపి మండల అధ్యక్షుడు గట్టు లింగేశ్వర్ గౌడ్ ఏసెబు అలీ సాహెబ్ అర్జున్ గౌడ్ శ్రీను స్వాములు మల్లీశ్వర రెడ్డి ఆంజనేయ గౌడ్ హరి ప్రసాద్ వేంకటేశ్వర రెడ్డి ఇజమల్ల మద్దుక ృష? వెంకట క ృష? రెడ్డి గ అంజి రెడ్డి జనార్దన్ గారు సన్నీ నాగేశ్వర రావు




## నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు





**పల్లె వెలుగు ఏప్రిల్ 20 డోన్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా డోన్ పట్టణములో ఎం ఎస్ ఆర్ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి కూటమి నాయకులతో కలిసి కేక్ కటింగ్ చేసి నారా చంద్రబాబు నాయుడు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గవర్నమెంట్ హాస్పిటల్ నందు తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి యువత తో కలిసి పేషెంట్ లకు బ్రేడ్ లు,పళ్ళు, జ్యూస్ పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీఎంపిపిఆర్.ఈ.రాఘవేంద్ర, రాష్ట్ర ఎస్సీ సెల్ అధికారప్రతినిధి గంధం శ్రీనివాసులు, నంద్యాల జిల్లా టిడిపి బిసి సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్త మల్లిఖార్జున, యాపదిన్నె సర్పంచ్ రామిరెడ్డి, కొచ్చెరువు నాగన్న, నంద్యాల జిల్లా టీ ఎన్ టీ యూ సి అధ్యక్షులు అజీజ్, డోన్ పట్టణ టిడిపి బిసి సెల్ అధ్యక్షులు చక్రపాణి గౌడ్, డోన్ పట్టణ టిడిపి తెలుగుయువత ప్రధాన కార్యదర్శి సిటీకేబుల్ కిరణ్, కొచ్చెరువు మధుసూదన్, ఉంగరానిగుండ్ల మెట్ట మద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోయడానికి మేమున్నాం మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



**జమ్మలమడుగు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 20** స్థానిక :జమ్మలమడుగు లో శ్రీనివాస హొటలో పని చేసే ఓబులేసు (50) అనే వ్యక్తి అనారోగ్యం చేత మరణించాగ అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో హొటల్ యాజమాన్యం ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ అహమద్ హుస్సేన్ ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఈరోజు సాయంత్రం 05:00 లకు హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,టౌన్ ప్రెసిడెంట్ అహమద్ హుస్సేన్, సుబహన్,నక్క గురు రాజశేఖర్,కిరణ్ కుమార్, మైకెల్ , మరియు తదితరులకు క ృతజ్ఞతలు తెలిపారు... మా శ్రీ అమ్మ శరణాలయం లోని వ ృద్ధులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరుచున్నాము..82972 53484, 9182244150.


## ఎర్రగుంట్ల రైల్వే రన్నింగ్ రూమ్ ను అధికారులతో కలిసి పరిశీలించిన రైల్వే ఏడిఆర్ఎం సుధాకర్




**యర్రగుంట్ల పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 20** రైల్వే లోకో పైలట్ అండ్ గాడ్స్ 8 గంటల ప్రయాణం చేసి ఎటువంటి ఒత్తిడి కి లోను కాకుండా ఇక్కడ వారు విశ్రాంతి తీసుకోవడమే దీని ప్రధాన కారణం మొదటగా 2022వ సంవత్సరంలో 97 లక్షలతో గ్రౌండ్ ఫ్లోర్ నిర్మించామని ఇప్పుడు ఫస్ట్ ఫ్లోర్లో కోటి 37 లక్షలతో మహిళలకు పురుషులకు వేరువేరుగా అన్ని వసతులతో విశ్రాంతి గది నిర్మించడం జరిగిందని తెలిపారు ఇక్కడ అన్ని సౌకర్యాలతో విశ్రాంతి యోగా లైబ్రరీ లోకో పైలెట్లకు అవగాహన కోసం సూచనలు ఇచ్చే ప్రత్యేక రూమ్ అన్ని రకాల సౌకర్యాలు వారికి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు 60 లక్షల రూపాయలతో ఎర్రగుంట్ల లోని ఫుట్ ఓవర్ బ్రిడ్జి జూన్ కల్లా పూర్తి చేస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఏడిఆర్ఎం సుధాకర్ తో పాటు సీనియర్ డి ఇఇ వీరయ్య, చీఫ్ క్రూవ్ కంట్రోలర్ సిద్దు సాహెబ్ ఎడిఇయన్ రాధాక ృష? ఆర్పిఎఫ్ సిఐ శ్రీనివాసులు చీఫ్ లోకో ఇన్స్పెక్టర్ బాబాజాన్, మధుసూదన్, వి ఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 20 . పల్లె వెలుగు ):** ఈ నెల 21వ తేదీ సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ సూచనల మేరకు వేసవి కాలాన్ని ద ృష్టిలో ఉంచుకొని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ప్రజలు ఎవ్వరూ ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని ఉ.9:30 గం.లకు ప్రారంభించి మ.12:30 గం.లకు పూర్తి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం" కార్యక్రమానికి ఈ నెల 21వ తేదీ ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## చంద్రబాబు 75వ పుట్టినరోజు... మంత్రి ఆనం హెూమం... వేద పండితులకు ఆర్థిక సాయం

ముఖ్యమంత్రి చంద్రబాబు 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నెల్లూరులో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ముఖ్యమంత్రి సంక్షేమం కోరుతూ ప్రత్యేక హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన వేద పండితులకు ఆర్థిక సాయం అందించడంతో పాటు, కార్యక్రమానికి హాజరైనవారికి వస్త్రాలు, ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా, రాష్ట్రంలో ఆగమ శాస్త్రం అభ్యసించి, వేద పారాయణం చేస్తున్న 599 మంది పండితులను గుర్తించి వారికి ఆర్థిక చేయూతను అందించారు. నెలకు రూ. 3,000 చొప్పున జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలకు సంబంధించిన గౌరవ సంభావన (నిరుద్యోగ భ ృతిగా పేర్కొన్నారు) కింద మొత్తం రూ. 53.91 లక్షల విలువైన చెక్కులను మంత్రి ఆనం పంపిణీ చేశారు.

# జిల్లాలో అగ్ని ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టండి





**స్కూలు పిల్లలకు అగ్ని ప్రమాదాల గురించి, 101 ఫోన్ నెంబర్ గురించి అవగాహన కల్పించాలి...**

**పరిశ్రమలు, వాణిజ్య , ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి. జి .భరత్...**

**అగ్నిమాపక సిబ్బంది సేవలు వెలకట్టలేనివి...**

**జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య...**

కర్నూలు పల్లె వెలుగు ..అన్ని ముఖ్యమైన ప్రదేశాల లో అగ్ని ప్రమాదాల నివారణ గురించి పూర్తి అవగాహన కల్పించాలి అని పరిశ్రమలు, వాణిజ్య , ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి. జి .భరత్ అగ్నిమాపక వారోత్సవాల సందరరేగా అధికారులను కోరారు. ఆదివారం ఉదయం కర్నూలు ఏ-క్యాంపు అగ్నిమాపక కేంద్రంలో ఏర్పాటు చేసిన అగ్నిమాపక వారోత్సవాల ముగింపు సమావేశంలో మంత్రి ప్రసంగిస్తూ జనసంద్రంతో ఉండే అపార్ట్మెంట్లు , సినిమా హాల ,ఆసుపత్రులు , షాపింగ్ కాంప్లెక్స్ లు , పాఠశాలలు, పరిశ్రమలు, పెట్రోల్ పంపులు మొదలగు ప్రదేశాలలో అగ్ని ప్రమాదాలు జరగకుండా మరియు జరిగితే ఆస్తి , ప్రాణ నష్టాలు జరగకుండా తీసుకొనవలసిన చర్యలు అక్కడ ఉన్నవారికి విపులంగా తెలియజేయాలని అగ్నిమాపక అధికారులను కోరారు. అన్ని పాఠశాలల విద్యార్థులకు చిన్నప్పటినుండే అగ్ని ప్రమాదాల సమయంలో చేయవలసిన ఫోన్ నెంబర్ 101 గురించి అవగాహన కల్పించాలని కోరారు.

అభివృద్ధి చెందిన దేశమైన సింగపూర్ నగరంలో కూడా అగ్ని ప్రమాదాలు జరగటం మరియు మన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కుమారుడు అందులో ఉండి చిన్న ఆరోగ్య సమస్యతో క్షేమంగా బయట పడటం మనం గమనించాం. అలాగే రాయలసీమలో ఎక్కువగా అగ్ని ప్రమాదాలు మా ఫ్యాక్టరీల లో జరుగుతూ ఉంటాయి. కానీ ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా మా సిబ్బందికి అన్ని విధాల శిక్షణ , అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. అగ్నిమాపక కార్యాలయాలకు అవసరమైన పరికరాలు , సదుపాయాలు నా దృష్టికి తీసుకొని వస్తే వాటి కొరకు రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి ఆ మేరకు వసతులు కల్పించడానికి మంత్రిగా నా వంతు కృషి చేస్తానని తెలిపారు. మంత్రి, జాయింట్ కలెక్టర్ అగ్ని ప్రమాద నియంత్రణలకు వాడే పరికరాలను సందర్శించి వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. వారు చేసిన ఆయిల్ ఫైర్ , గ్యాస్ సిలిండర్ ఫైర్ , రెస్క్యూ ఆపరేషన్ , వివిధ వాటర్ గన్స్ విన్యాసాలను తిలకించి వారిని అభినందించారు. అగ్నిమాపక వారోత్సవాల సందరరేగా సిబ్బందికి జరిగిన 5 పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందరరేగా జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య మాట్లాడుతూ అగ్నిమాపక దళం ప్రాధాన్యత చాలా ముఖ్యమైనదని అగ్ని ప్రమాదాలు, భూకంపాలు, వరదలు వచ్చినప్పుడు వీరు ముందుండి మన ప్రాణాలు, ఆస్తులు కాపాడుతారని తెలిపారు. వీరి సేవలు వెలకట్టలేనివని తెలిపారు. జోన్ - 4 రీజినల్ ఫైర్ ఆఫీసర్ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ...1944 సంవత్సరం బాంబే డాక్ యార్డులో జరిగిన అగ్ని ప్రమాదాన్ని పురస్కరించుకొని 1966 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం అగ్ని ప్రమాద నివారణ వారోత్సవాలు జరపాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. కావున అన్ని ప్రాంతాలలో అగ్ని ప్రమాదాలు జరగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించడం గురించి తెలపడం జరుగుతూ ఉంటుందని తెలియజేశారు. డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి మాట్లాడుతూ అగ్ని ప్రమాదము జరిగినప్పుడు దానికి కారణమైన ఒక్కొక్క అంశాన్ని నివారించుకుంటూ ప్రమాద తీవ్రతను అరికట్టాలని సూచించారు.డిజాస్టర్ మేనేజ్మెంట్ డిపిఎం అనుపమ మాట్లాడుతూ దేశ సరిహద్దులో దేశాన్ని సైనికులు ఏ విధంగా కాపాడుతారో అగ్నిమాపక దళం కూడా మన ప్రాణాలు, ఆస్తులను కాపాడుతారని తెలిపారు. జిల్లా ఫైర్ ఆఫీసర్ అవినాష్ జయసింహా తను గానం చేసిన ఫోన్ నంబర్ 101 పాటను పాడి ఆహుతులను అలరించారు. విద్యార్థులకు అవగాహన కల్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల లో మంత్రి టి. జి .భరత్ విరవగా మంత్రి మాట్లాడుతూ ఈ రోజు మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి 75వ జన్మదినము.ఈ సందరరేగా ఆయనకు ఈ వేదిక ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతుంటున్నాను అన్నారు. ముఖ్యమంత్రి విజనరీ లీడర్ , ఆయన దగ్గర మంత్రిగా పనిచేయడం వలన చాలా విషయాలు తెలుసుకున్నానని తెలిపారు. విజన్ 2020 తో జరిగిన హైదరాబాద్ అభివృద్ధి అందరికీ తెలిసినదే అని తెలిపారు. ఆయన విజన్ 2047 తో ఇపుడు మన రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని తెలియజేస్తూ కేక్ ను కట్ చేసి అక్కడ ఉన్న వారికి తినిపించారు. ఈ సమావేశంలో రీజనల్ ఫైర్ ఆఫీసర్ జోన్-4 భూపాల్ రెడ్డి, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ అవినాష్ జయసింహా, జిల్లా డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారి అనుపమ, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, జిల్లా కోఆపరేటివ్ అధికారి రామాంజనేయులు, కార్పొరేటర్లు పద్మలత రెడ్డి ,పరమేశ్వర్, కాలనీ వాసులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చంద్రబాబుపై అభిమానం చాటుకున్న ఐటీడీపీ దూదేకుల నరేష్ బాబు



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 20 .పల్లె వెలుగు ):ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన సందరరేగా నంద్యాల పార్లమెంట్ ఐటీడీపీ అధ్యక్షులు దూదేకుల నరేష్ బాబు . తన అభిమాన నాయకుడు చంద్రబాబు నాయుడు చిత్రపటాన్ని తన రక్తంతో వేపించి అభిమానాన్ని చాటుకున్నాడు. . ఈ సందరరేగా దూదేకుల నరేష్ బాబు మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ ని , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ని కలిసి ఆ చిత్రపటాన్ని వారికి బహూకరించారు . ఈ సందరరేగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ అభిమాన నాయకుడు చిత్రపటాన్ని తన రక్తంతో వేపించిన దూదేకుల నరేష్ బాబు ను అభినందించారు అలాగే ఈ చిత్రపటాన్ని చంద్రబాబు నాయుడు కి అందజేస్తానని తెలిపారు.



# ఘనంగా సీఎం 75 వ జన్మదిన వేడుకలు



ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 20పల్లె వెలుగు సీఎం నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను ఆళ్లగడ్డ పట్టణంలోని సంతమార్కెట్ సెంటర్ లో సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన కేక్ కట్ చేసిన ఆళ్లగడ్డ తెలుగుదేశం పార్టీ కౌన్సలర్ హుసేన్బాషా, మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ సయ్యద్ హకీమ్.. సలాం,శరీఫ్, ఖలీల్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప పాలనాదక్షుడు చంద్రబాబునాయుడు





**భారత రాజకీయ చరిత్రకు వన్నె తెచ్చిన ఘనత చంద్రబాబు సొంతం**

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 20 . (పల్లె వెలుగు ):గొప్ప ప్రజాపాలనాదక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు. నారా చంద్రబాబునాయుడు 75వ వసంతంలోకి అడుగిడుతున్న సందరరేగా నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు కేక్ కటింగ్ కార్యక్రమం మరియు బ్లడ్ డొనేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , మాజీ మంత్రివర్యులు ఏరాసు ప్రతాపరెడ్డి , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరై వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందరరేగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ భారత రాజకీయ చరిత్రకు వన్నె తెచ్చిన పాలనతో... సమసమాజ మానవత్వపు భావనలతో... వెనుకడుగు వేయని పోరాటపటిమతో, సాధించేవరకు విరామం ప్రకటించని కార్యదక్షతతో... కోట్లాది మందికి స్పూర్తినిచ్చే అధినేత, తెలుగు వెలుగు నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. 75 వ వసంతంలోకి అడుగు పెడుతున్న ఆయన రాజకీయ ప్రస్థానం ఒక సుదీర్ఘ గాథ అని కొనియాడారు. నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయాల్లో కొనసాగుతూ.. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ, తనదైన ముద్ర వేశారని అన్నారు. ఆయన రాజకీయ చతురత, పరిపాలనా దక్షత, ప్రజలను మెప్పించే వాక్చాతుర్యం ఆయనను ఒక ప్రత్యేక నాయకుడిగా నిలిపాయని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ముఖ్యంగా.. హైదరాబాద్ను ఐటీ హబ్గా మార్చడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. సైబరాబాద్ నిర్మాణం, హైటెక్ సిటీ స్థాపన ఆయన విజన్కు నిదర్శనాలని అన్నారు. ఆయన పరిపాలనా విధానాలు, సంస్కరణలు ఎన్నో రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని చెప్పారు. చంద్రబాబు నాయుడు రాజకీయ జీవితంలో ఎన్నో విజయాలు సాధించారన్నారు. ఆయన ప్రజల నాడిని పసిగట్టగల సమర్థుడని, ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా ఆయన విధానాలు రూపొందించగలరని కొనియాడారు. చంద్రబాబు తీసుకున్న నిర?యాలను ప్రజలు ఆమోదించేలా చేయగలరని, ఆయన రాజకీయ వ్యూహాలు, ప్రత్యర్థులను ఎదుర్కొన్న తీరు ఎంతోమందికి ఆదర్శం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు , అభిమానులు , వార్డ్ ఇంచార్జి లు ,గ్రామ ఇంచార్జి లు , అభిమానులు పాల్గొన్నారు



# ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 20 . పల్లె వెలుగు ):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 75 పుట్టినరోజు సందరరేగా నంద్యాల ప్రభుత్వ ఆస్పటల్ నందు నంద్యాల సేవా ప్రగతి , లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ వాకా శివశంకర్ సమక్షంలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందరరేగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి నందు ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ఇక్కడికి చాలామంది రోగులు వచ్చి వెళ్తూ ఉంటారని వారి దాహార్తి తీర్చే విధంగా ఏర్పాటు చేయడం అభినందించే విషయమని నిర్వాహకులను అభినందించారు అలాగే సేవాభావం కలిగి ఉన్న వ్యక్తులు ముందుకు వచ్చి ప్రజలకు ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలు చేయాలని ఈ సందరరేగా వారు పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు , అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల ఆశాజ్యోతి .. అభివృద్ధి మార్గదర్శకుడు చంద్రబాబు



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 20 . పల్లె వెలుగు ):నంద్యాల నియోజకవర్గ చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా నంద్యాల ప్రభుత్వ ఆస్పటల్ నందు టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్ , మాజీ కౌన్సిలర్ వాకా శివశంకర్ యాదవ్ , వాకా వర్షప్రసాద్ యాదవ్ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమం మరియు రోగులకు పళ్ళు , బెడ్డు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు మరియు నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు.ఈ సందరరేగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ప్రజల ఆశాజ్యోతి అభివృద్ధి మార్గ దర్శకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75 వ జన్మదినం సందరరేగా నంద్యాల ప్రభుత్వ ఆస్పటల్ నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అలాగే రోగులకు బెడ్లు , పళ్ళు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని చంద్రబాబు నాయుడు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నంద్యాల ప్రజల తరఫున వారికి మరోసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినట్లు వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు , అభిమానులు , ప్రజలు పాల్గొన్నారు.



# బనగానపల్లెలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి





బనగానపల్లె. ఏప్రిల్ 20 . పల్లె వెలుగు ):వేసవి కాలంలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని.. క్షేత్రస్థాయి ప్రజల నుంచి వచ్చే ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు %ట% భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశించారు. బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన పలు అర్జీలను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తీసుకోవడం జరిగింది. ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని బాధితులకు హామీ ఇవ్వడం జరిగింది. అలాగే చట్టబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో మంత్రి సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్ లో మాట్లాడి ఆయా సమస్యలకు పరిష్కరించడం జరిగింది. వేసవి కావడంతో ఎక్కువగా తాగునీటి సమస్యలు, సిమెంట్ రోడ్లు కావాలని ఆయా గ్రామాల ప్రజలు, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని నిరుద్యోగులు మంత్రి దృష్టికి తీసుకు రాగా ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమంలో సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించడంతో బాధితుల నుంచి సర్వత్రా సంతోషం వ్యక్తమైంది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

# అపర చాణక్యుడు చంద్రబాబు నాయుడు.


జూపాడుబంగ్లా ఏప్రిల్ 20 పల్లె వెలుగు ) జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అపర చాణిక్యుడు అని ఆ పార్టీ నాయకులు కొనియాడారు. చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బుధవారం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందరరేగా తెదేపా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రాన్ని సుపరిపాలన దిశగా నడిపిన నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. పారదర్శకత ఆర్థిక మేధావిగా మొదటి స్థానంలో నిలుస్తారని అన్నారు. అవినీతి రహిత పాలన అందించడంలో చంద్రబాబు నాయు డుకి సాటి మరెవ్వరూ లేరు అన్నారు. 2012 చంద్రబాబు 62 ఏళ్ల వయసులో 'వస్తున్నా మీకోసం' అంటూ208 రోజులు పాటు 2,817 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. ఆరుపదులు దాటిన వయసులో సుదీర్ఘ పాదయాత్ర చేయడం రాష్ట్ర చరిత్రలో ఒక రికార్డు. చంద్రబాబు నాయుడు మరెన్నో జన్మదిన శుభాకాంక్షలు కోవాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కడియంవెంకటేశ్వర్ల యాదవ్, రవికుమార్ యాదవ్, జూపాడుబంగ్లా సుధాకర్, గిరీశ్వర్ రెడ్డి, మండ్లెము మోహన్ రెడ్డి,తర్తూరు రమణారెడ్డి, పోతులపాడు రవి కాంత్, పిక్కిలి శ్రీనివాసులు, వేణుగోపాల్ రెడ్డి, సంపత్ కుమార్ యాదవ్, పాల్గొన్నారు.



# ప్రజలు కోసం పని చేసే సేవకుడు చంద్రన్న

## కోసిగి టౌన్ లో ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు ముఖ్య అతిథిగా హాజరై భారీ కేక్ కటింగ్ చేసి, అన్నదానం చేసిన యువనేత పాలకుర్తి దివాకర్ రెడ్డి

**మంత్రాలయం పల్లె వెలుగు ప్రతినిధి:** ప్రజలు కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం పని ఏకైక ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి గారు తనయుడు తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి అన్నారు వారు కోసిగి టౌన్ లో స్టేట్ బ్యాంక్ దగ్గర తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పుట్టిన రోజు సందర్భంగా భారీ కేక్ కటింగ్ చేసి, అన్నదానం చేశారు కోసిగి టౌన్ అధ్యక్షులు పంపాపతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన పాలకుర్తి దివాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజలు సంక్షేమం కోసం 75 సంవత్సరాలు ఉన్న చంద్రబాబు 25 సంవత్సరాల యువకుని గా పని చేస్తున్న లీడర్ చంద్రబాబు అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగు వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షులు భరత్వాజ్ శేట్టి, రవితేజ, తెలుగు యువత మండల అధ్యక్షులు నాడిగేని మహాదేవ, సీనియర్ నాయకులు నాడిగేని వీరారెడ్డి, నర్సారెడ్డి , డీలర్ నరసన్న, వడ్డే రామయ్య, శ్రీనివాస్,యం పి టి సి సభ్యులు రాజు, జంపాపురం క్రిషా? రెడ్డి, పల్లేపాడు చంద్ర, జంపాపురం నరసింహ రెడ్డి, నాగేంద్ర,సాతునూరు ఉలిగయ్య, ముగలదొడ్డి శీను, ఆర్లబండ రామాంజనేయులు, బెళగల్ ప్రభాకర్ రెడ్డి, రామయ్య, ఉసేని, రాజశేఖర్ రెడ్డి,ఐ టిడిపి నియోజకవర్గ అధ్యక్షులు సల్మాన్ రాజు,పర్సాని హనుమంతు, అగసునూరు అంజినిరెడ్డి, పెద్ద భూంపల్లి రామకృష?,దాదా ఉసేని,ఉప్పర్ రాజు, శీను తదితరులు పాల్గొన్నారు..




## దొర్నిపాడు లో ఘనంగా సీఎం 75 వ జన్మదిన వేడుకలు
### అంకాలమ్మ చౌడేశ్వరి దేవి ఆలయంలో పూజలు



**దొర్నిపాడు ఏప్రిల్ 20 పల్లె వెలుగు** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన సందర్భంగా దొర్నిపాడు మండల కేంద్రంలో టిడిపి నాయకుడు సిద్ధి సత్యం ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా టిడిపి కార్యకర్తలతో కలిసి ఆయన సీఎం జన్మదిన కేక్ కట్ చేశారు అనంతరం మండల కేంద్రంలోని ప్రముఖ అంకాలమ్మ, చౌడేశ్వరి దేవి ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు.

## కొలిమిగుండ్ల మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలు



**కొలిమిగుండ్ల పల్లె వెలుగు ప్రతినిధి:**–మన రాష్ట్ర కొలిమిగుండ్ల మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మంత్రివర్యులు బీ.సీ. జనార్దన్ రెడ్డి ఆదేశం మేరకు , తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలను నంద్యాల రామేశ్వరరెడ్డి మరియు %ఎ.=%. లక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో కొలిమిగుండ్ల మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం అయినది, ఆ నవ యువ నాయకుడు నిండు నూరేళ్లు సంపూర? ఆరోగ్యంతో ఉండి పార్టీ కోసం, మన రాష్ట్ర బాగోగుల కోసం మరియు పార్టీ కార్యకర్తల కోసం మన భువనమ్మ తో కలిసి “మూడు పువ్వులు ఆరు కాయలు”గా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు, అలాగే కేంద్రంలో అధికారంలో వున్న ఎన్డీఏ ప్రభుత్వం అండదండలతో 2047 వ సంవత్సరము నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భారత దేశంలోనే అభివృద్ధి పథంలో ఒక అగ్ర గామి రాష్ట్రముగా తీర్చిదిద్దాలని ,అందుకు పార్టీ కార్యకర్తలు అయిన మా అందరి సహకారం ఎప్పటికీ ఆయనకు ఉంటుందని అందుకు ఆ పైనున్న భగవంతుడు కూడా మన చంద్రన్నను ఆశీర్వదించాలని కోరుతూ ,జన్మదినశుభాకాంక్షలు తెలుపుతూ కేకును కట్ చేసి కార్యకర్తలు అందరూ ఆనందంగా ఒకరికొకరు తినిపించుకున్నారు,జై చంద్రన్న,,జై లోకేష్,,జై జనార్ధన అంటూ తెలుగు తమ్ముళ్లు వారి ఆనందాన్ని వ్యక్తపరచుకున్నారు.

## దేశం లో గర్వించదగిన ఉత్తమ ఆదర్శ నాయకత్వం “చంద్రబాబు “దే
### ఘనంగా సీఎం చంద్రబాబు 75వ పుట్టినరోజు వేడుకలు.



**నందికొట్కూరు ఏప్రిల్ 20 ( పల్లె వెలుగు )** దేశంలో గర్వించదగిన ఉత్తమ నాయకత్వం, పాలనలో సమకాలిన నాయకులందరికీ ఆదర్శం, క్రమశిక్షణ, కఠోర శ్రమ, ముందుచూపు, మార్గ నిర్దేశం అన్నిటికీ మించిన మానవత్వానికి , నిజాయితీకి నిలువెత్తు రూపం బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషివలుడు టిడిపి అధినేత ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు అని ఆయన మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఎమ్మెల్యే గిత్త జయ సూర్య జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం నందికొట్కూరు పట్టణంలోని ఎమ్మెల్యే గిత్త జయ సూర్య మరియు టిడిపి నాయకులు ఆధ్వర్యంలో టిడిపి అధినేత సీఎం చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలను భారీకే కట్ చేసి కార్యకర్తల నడుమ సీఎం చంద్రబాబు నాయుడు కు జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే గిత్త జయ సూర్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి మరియు నాయకులతో కలిసి పట్టణంలోని వైద్యశాల నందు రోగులకు పండ్లు బ్రేడ్ల లను అందజేశారు. అదేవిధంగా నిరాశ్రయుల వసతి గృహం నందు నిరాగ్యోలకు అనాధలకు భోజనాన్ని పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజా రంజకమైన పరిపాలన సీఎం చంద్రబాబు నాయుడు కొనసాగిస్తున్నారని కొనియాడారు. తమ అధినేత సీఎం చంద్రబాబు నాయుడు అభిమతం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి మాత్రమేనని ఆ దిశగా పాలన కొనసాగిస్తున్న నేత చంద్రబాబు నాయుడు మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్, భాస్కర్ రెడ్డి,టిడిపి నాయకులు గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, ఖాతా రమేష్ రెడ్డి, గిరీశ్వర్ రెడ్డి, లాయర్ జాకీర్ హుస్సేన్, మూర్తుజావలి, రవీంద్రారెడ్డి, షకీల్ అహ్మద్, ఎస్ ఎండి జమీల్,దిశేట్టి శ్రీనివాసులు, నిమ్మకాయల మోహన్, రజిని కుమార్ రెడ్డి, పి రమేష్, పగడం సోమశేఖర్, కాటేపోగు జాన్, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మద్దిలేటి, మహిళా నాయకురాలు డాక్టర్ వనజ, డాక్టరు మీనాక్షి,తెలుగు యువత పట్టణ అధ్యక్షులు ప్రభు కుమార్, నాయకులు ప్రేమ్ కుమార్, లాల్ ప్రేమ్ కుమార్, ఏబీయం పాలెం 22వ వార్డు ఇంచార్జ్ రాజ్ కుమార్ ( సన్నీ) ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నిమ్మకాయల రాజు, ప్రధాన కార్యదర్శి బోల్లెద్దుల రాజన్న, ప్రవీణ్ రగడ, గుండెపోగు కిరణ్, కాటే పోగు చిన్న వంశీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 20 పల్లె వెలుగు** సీఎం నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను ఆదివారం నాడు ఆళ్లగడ్డ పట్టణం టిడిపి పార్టీ కార్యాలయంలో సీఎం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆళ్లగడ్డ మండల కన్వీనర్ శీలం హరి కుమార్ రెడ్డి పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ హుసేన్ భాష టీడీపీ పట్టణ నాయకులు చక్రి చింతకుంట్ల హర్ష వర్ధన్ రెడ్డి. బందారు శివ, సీఎం జన్మదిన కేకును కట్ చేశారు. టిడిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## రేగడ గూడూరు గ్రామంలో అగ్ని ప్రమాదం



**పల్లె వెలుగు వెలుగోడు:** మండలం రేగడ గూడూరు గ్రామంలో ట్రాక్టర్ పై వరిగడ్డి తీసుకొని వెళ్లుచుండగా సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చి సమీపంలో వీధి స్తంభాలకు ఉన్న వైర్లు తాకి ట్రాక్టర్ పై వెళుతున్న గడ్డికి అంటుకోవడంతో గ్రామ చివరిలో ఎస్సీ కాలనీ దాటిన తర్వాత ట్రాక్టరు గడ్డిని లిఫ్ట్ ఎత్తి రోడ్డుపై వదిలేసి వెళ్లిపోవడంతో ట్రాక్టరుకు ఎలాంటి నష్టం వాటిల్ల లేదు రోడ్డుపై గడ్డి ఎస్సీ కాలనీలోని గ్రామస్తులు కొందరు బిందెలతో నీరు మోసి ఆర్పటం జరిగింది. కరెంటు స్తంభాలు ఎత్తు పెంచాలని కాలనీవాసులు కోరుతున్నారు

## ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు
### జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



**బనగానపల్లె ఏప్రిల్ 20 నందిపత్రిక** బనగానపల్లె ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ ను కట్ చేశారు ఈ సందర్భంగా వైద్యులు, ఆస్పత్రి సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నేతలు, అభిమానుల సమక్షంలో ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కట్ చేసి, ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలియజేసారు ఈ సందర్భంగా ఏరియా ఆస్పత్రిలోని మహిళల వార్డులో రోగులకు పండ్లు పంపిణీ చేశారు అనంతరం మంత్రి ప్రభుత్వాస్పత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి బాలింతలను అడిగి తెలుసుకున్నారు గత పాలకుల విధ్వంస పాలనతో అనాథగా మారిన రాష్ట్రాన్ని, కూటమి ప్రభుత్వంలో తిరిగి గాడిలో పెట్టిన చంద్రబాబు పాలనను యావత్ దేశం చూస్తోందని మంత్రి అన్నారు.భగవంతుడు మా నాయకునికి ఆయురారోగ్యాలు అందించి, భవిష్యత్తులో ఈ రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపే విధంగా శక్తినివ్వాలని అన్నారు ముఖ్యమంత్రి రాష్టంలో సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్దపీట వేయడంతో నిరుద్యోగాన్ని పారద్రోలే విధంగా పరిశ్రమలు రాష్ట్రానికి పరిగెత్తుకొస్తున్నాయని ప్రజల వద్దకు పాలన అనే నినాదంతో మా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని. సూపర్ సిక్స్ ను అమలులో భాగంగా ఇప్పటికే ఫింఛన్ రూ. 4 వేలకు పెంచి, దీపం పథకం కింద మహిళలకు ఉచిత గ్యాస్ అందించాం.. మే నెలలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేస్తామని దేశ రాజకీయాల్లో అరుదైన వ్యక్తిత్వంతో చంద్రబాబు చరిత్రలో మిగిలిపోతారని చెప్పడానికి గర్వంగా ఉందని అటువంటి విజనరీ లీడర్ నాయకత్వంలో ఆర్ %ఙ% బీ శాఖ మంత్రిగా రాష్ట్రానికి, జిల్లాకు, నియోజకవర్గానికి సేవలు అందించడం చాలా సంతోషకరం చంద్రబాబు మార్గనిర్దేశకత్వంలో.. నియోజకవర్గాన్ని, రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు

## చిన్న పాటి వర్షానికి చేపల చెరువును తలపిస్తున్న రోడ్ల నుంచి ప్రజలను కాపాడండి :సిపిఎం



**ఆత్మకూర్ ఏప్రిల్ 20 పల్లె వెలుగు** పట్టణంలోని అర్బన్ కాలనీలో చిన్నపాటి వర్షానికే డ్రైనేజ్ సౌకర్యం లేక రోడ్లపై నీరు ఆగి చేపల చెరువుల ను తలపిస్తున్నాయని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, శాఖ కార్యదర్శి షేక్ ఇస్మాయిల్ సంబంధిత అధికారులను కోరారు. ఆదివారం మధ్యానం కురిసిన భారీ వర్షం వల్ల అర్బన్ కాలనీలో రోడ్లపై నీళ్లు ఆగి ప్రజలు నడవాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం పార్టీ వెంగల్ రెడ్డి నగర్ శాఖ ఆధ్వర్యంలో మురుగనీటిలో ప్రజలు నిరసన తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని అర్బన్ కాలనీ 1985లో ఏర్పడిందని కానీ ఈ మధ్యకాలంలోనే సిమెంట్ రోడ్లు వేయడం జరిగింది. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రోడ్లు ఎత్తు ఉన్నాయి ఇండ్లు కిందికి ఉండడంతో చిన్నపాటి వర్షాలకే ఇండ్లలోకి నీళ్లు రావడం రోడ్లపై నీరు ఆగి చేపల చెరువును తలపించే విధంగా ఉన్నాయని వారు అన్నారు. కావున మున్సిపల్ అధికారులు ఇంటి పన్ను వసూల్లో పై చూపే శ్రద్ధను ప్రజలు ఎదుర్కొంటున్న కనీస మౌలిక వసతుల పరిష్కారం పై కూడా చూపాలని వారు అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో ప్రజలను సమీకరించి మున్సిపల్ కార్యాలయం ముందర సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ధర్నా చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు జయరాం రెడ్డి, ముక్తియర్, జంసుద్దీన్ బి, షరీఫా పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు



**గూడూరు పల్లె వెలుగు ఏప్రిల్ 20వ తారీకు** టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు గూడూరు మండలంలోని కోట్ల టీం సభ్యులు కేకును కట్ చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎల్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి 75 వ సంవత్సర జన్మదిన శుభాకాంక్షలు మరియు క్రైస్తవ సోదరులందరకు కూడా ఈస్టర్ సండే శుభాకాంక్షలు తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 సంవత్సరాల వయసులో కూడా నూతన యువకుడిగా ఉత్సాహవంతంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి సంక్షేమానికి వయసుకు మించిన సేవ చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ ని ప్రగతి పథంలో నడిపిస్తున్నందుకు కోట్ల టీం తరఫున ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు.గడచిన ఐదు సంవత్సరాలలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి నోసుకోకపోవడంతో ప్రజలందరూ గమనించి 2024వ సంవత్సరంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గారిని ఎన్నుకున్నారన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎల్ సుధాకర్ రెడ్డి.కర్నూల్ పార్లమెంట.తెలుగు యువత కార్యదర్శి చరణ్ కుమార్. మాజీ కేడీసీసీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి.మరియు కోట్లటీంసభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా చంద్రబాబు జన్మదినం వేడుకలు
### రక్తదానం చేసిన తెలుగు తమ్ముళ్లు...
### గౌడ్ సెంటర్లో కేక్ కట్ చేసి సంబరాలు.





**ఆత్మకూరు ఏప్రిల్ 20 పల్లె వెలుగు** ఆత్మకూరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులునారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక గౌడ్ సెంటర్ నందు ఎన్డీయే శ్రేణులు కేక్ కట్ చేసి శ్రీ చంద్రబాబు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, అంతకు ముందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు.అనంతరం పార్టీ కార్యాలయం నందు గౌరవ శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆదేశాల మేరకు మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది దాతలు పాల్గొని రక్తదానం చేయగా.. రక్తదాతలకు, పేదలకు సుమారు 120 మందికి పార్టీ సీనియర్ నాయకుడు పి. నబీ రసూల్ ఆధ్వర్యంలో వస్త్ర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీనియర్ నాయకుడు కంచర్ల గోవింద రెడ్డి, యుగంధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వేణు గోపాల్, మండల అధ్యక్షుడు శివ ప్రసాద్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం బాషా, క్లస్టర్ ఇంచార్జీ మహానంది రాజారెడ్డి, నాఘుర్ ఖాన్, రామ్మూర్తి, ఎస్సీ సెల్ నాయకుడుమల్లె ఎలీషా, రామకృష?,గౌస్,మహిళానాయకురాలుఉమాదేవి పాల్గొనడం జరిగింది.

## కర్ణాటక మాజీ డీజీపీ అనుమానాస్పద మృతి

కరా?టక రాష్ట్ర మాజీ డీజీపీ ఓం ప్రకాశ్ (68) అనుమానాస్పద స్థితిలో మరణించారు. బెంగళూరులోని ఆయన నివాసంలో నేడు విగతజీవుడిగా కనిపించారు. హత్య అని అనుమానాలు వ్యక్తమవుతుండటంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సమాచారం అందుకున్న వెంటనే స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. పరిస్థితిని గమనించిన అధికారులు, ఇది సహజ మరణం కాకపోవచ్చని, హత్య జరిగి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఈ ఘటనలో ఓ కుటుంబ సభ్యుడి ప్రమేయం ఉండవచ్చనే కోణంలోనూ విచారణ జరుపుతున్నట్లు తెలుస్తోంది. 1981 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన ఓం ప్రకాశ్, బీహార్‌లోని చంపారన్ ప్రాంతానికి చెందినవారు. ఎమ్మెస్సీ (జియాలజీ) విద్యార్హత కలిగిన ఆయన, 2015 మార్చి 1న కరా?టక డీజీపీగా బాధ్యతలు స్వీకరించి, సమర్థవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్నారు.

## ఏప్రిల్ 21న (సోమవారం) యధావిధిగా జిల్లా కలెక్టరేట్ నందు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరణ.
### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం చీఫ్ బ్యూరో : ఏప్రిల్ 20, పల్లె వెలుగు** ఏప్రిల్ 21 సోమవారం భీమవరం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం యధావిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. డివిజన్, మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డివిజన్, మండల స్థాయి అధికారులు అందరూ విధిగా హాజరుకావాలని తెలిపారు.



# పేదల పెన్నిధి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు.

**పేద వాళ్ళ కడుపు నింపుతున్న ముఖ్యమంత్రి దీరౌయుష్మాన్ భవ. అన్నా క్యాంటీన్ ఆదర్శంతో పుట్టినరోజు సందరరేగా అన్నదానం,, ఎన్టీఆర్ విగ్రహానికి భారీ గజమాల వేసిన చమర్తి మరియు తెలుగు తమ్ముళ్లు. రాజంపేట టీడీపీ పార్లమెంట్ క్యాంపు కార్యాల యం .**

రాజంపేట పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 20 పేదల పెన్నిధిగా, ప్రతి పేదవాడు కడుపునిండా భోజనం తినాలనే ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ సూర్తితో ఆయన జన్మదినం నాడు పేదలకు అన్నదానం చేయడం ఎంతో ఆనందంగా ఉందని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు తెలియచేశారు. ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి 75 వ జన్మదిన సందరరేగా పాత బస్టాండ్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమానికి విచ్చేసిన కార్మికులు మరియు మహిళలతో కలిసి కేక్ కట్ చేయడం అనంతరం అన్నదానం చేశారు. ఈ ఈసందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడి కడుపు నిండాలి, తక్కువ సొమ్ముతో నాన్యమైన భోజనం అందించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు గారి ఆకాంక్షలకు అనుగుణంగానే ఆయన జన్మదినం సందరరేగా అన్నదానం చేయడం ఆనందంగా ఉందని, పేదల కోసం వారి భవిష్యత్తు కోసం ఎప్పుడూ ఆలోచించే చంద్రబాబు నాయుడు పేదల ఆశీస్సులతో జీవితకాలం గొప్ప నాయకుడిగా కొనసాగుతారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు కార్యకర్తలు పసుపు సైనికులు అభిమానులు ప్రజలు మరియు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




# ముఖ్యమంత్రి చంద్రబాబు గారి జన్మదినాన్ని పురస్కరించుకుని సర్వమత ప్రార్ధనలు చేసిన చమర్తి.



రాజంపేట పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 20 రాజంపేట నియోజకవర్గం. నేడు ఆదివారం ఈరోజు ఈస్టర్ పండుగ కావడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రథసారథి మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని చర్చిలో క్రైస్తవులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు గారు. , రాజంపేట గాలి వారి పల్లి చర్చిలో ఈ ఈస్టర్ పండుగ ను పురస్కరించుకుని క్రైస్తవులతో కలిసి ప్రార్ధనలు చేసి జగన్మోహన్ రాజు కేక్ కట్ చేశారు . చంద్రబాబు నాయుడు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . క్రైస్తవులకు ఈస్టర్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈస్టర్ పండగను ఉద్దేశించి అన్నమయ్య జిల్లా తెదేపా జిల్లా అధ్యక్షుడు చమర్తి మాట్లాడుతూ, ఈస్టర్ ప్రతి ఏడాది ఆదివారమే నిర్వహించుకుంటారని, శుక్రవారం నాడు యేసును శిలువ వేస్తే ఆయన శరీరాన్ని శిలువ నుండి దించి ఒక గుహలో సమాధి చేశారని, చెప్పుకుంటారు. ఆ సమాధికి రోమన్ సైనికులు కాపలాగా ఉండే వారని అంటారు. అలాగే ఆ గుహ ప్రవేశ ద్వారం దగ్గర ఒక పెద్ద రాయిని అడ్డుగా ఉంచారని కూడా చెప్పుకుంటారు. అయితే మూడో రోజైన ఆదివారంనాడు యేసుని సమాధి చేసిన గుహకు ఆయన శిష్యులు సందర్శించారని అంటారు.ప్రపంచ క్రైస్తవులందరికీ ఈస్టర్ అత్యంత పవిత్రమైన, అదుతేమైన పండుగ. ఇది ప్రభువైన యేసుక్రీస్తు సిలువపై అర్పించిన త్యాగం తరువాత,మూడవ రోజున మరణాన్ని జయించి తిరిగి లేచిన మహత్తర ఘట్టం. ఈ పునరుజ్జీవనం క్రైస్తవ విశ్వాసానికి పునాది రాయి.ఇది అలుపెరగని నిరీక్షణకు,నూతన జీవితానికి,చీకటి తెరలను చీల్చుకుంటూ వచ్చే వెలుగు ప్రవాహానికి ప్రతీకని క్రైస్తవులను ఉద్దేశించి, ఈస్టర్ పండగ ను ఉద్దేశించి చమర్తి మాట్లాడారు.

# సీఎం జన్మదిన వేడుకను పురస్కరించుకొని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఉచిత మెగా వైద్య శిబిరం.

నందికొట్కూరు ఏప్రిల్ 20(పల్లె వెలుగు ) నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తమ కూటమి ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని, వైద్యురాలిగా పేదలకు వైద్య సేవలు అందించడం తమ లక్ష్యం అని, రాష్ట్ర అభివ ృద్ధి, ప్రజల సంక్షేమం కోసం పరితపించే నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు అని, ఆయన మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని సీఎం చంద్రబాబుకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం నందికొట్కూరు మండల పరిధిలోని కొణిదేల గ్రామంలో సీఎం చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఎంపీ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఎంపీ బైరెడ్డి శబరి ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను ప్రజలకు అందిస్తున్న వైద్య చికిత్సలను దగ్గర నుండి పర్యవేక్షించారు. అదేవిధంగా స్త్రీలకు మరియు చిన్నారులకు, ప్రజలకు ఎంపీ బైరెడ్డి శబరి ఆమె భర్త శివ చరణ్ రెడ్డి రోగులను పరీక్షించి వైద్య సేవలు అందించారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి వివిధ గ్రామాల ప్రజలు తరలివచ్చి వైద్య శిబిరం నందు వైద్యులచే వైద్య చికిత్సలను పొందారు. ఉచిత మెగా వైద్య శిబిరం నందు వైద్య చికిత్సల కోసం వచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి , ఎస్సై శరత్ కుమార్ రెడ్డి పోలీస్ సిబ్బందితో కలిసి పర్యవేక్షిస్తూ విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, సివిల్ సప్లై డైరెక్టర్ మహేష్ నాయుడు, టిడిపి రాష్ట్ర నాయకులు కాకరవాడ చిన్న వెంకటస్వామి, కౌన్సిలర్స్ చాంద్బాషా, లాలూ ప్రసాద్, కార్యకర్తలు మరియు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.




# హెూలీ రోసరీ ఇంగ్లీష్ మీడియం గుర్తింపు రద్దు చేయాలి

**విద్యార్థిని చితకబాదిన కరస్పాండెంట్ పై కేసు నమోదు చేయాలి**
**ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎం. ఓబులేసు యాదవ్ డిమాండ్**

కడప పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 20 హెూలీ రోసరీ ఇంగ్లీష్ మీడియం పాఠశా లలో 8వ తరగతి చదువుతున్న హర్షవర్ధన్ పై పాశవికంగా చితకబాదిన కరస్పాండెంట్ పై కేసు నమోదు చేయాలి, ఆ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు కడప విశ్వేశ్వరయ్య భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందరరేగా ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎం. ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ విద్యార్థి ఏదైనా తప్పు చేసి ఉంటే వారి తల్లిదండ్రులను పిలిపించి చెప్పాలని విచక్షణారహిత్యంగా విద్యార్థి వీపుపై కొరడా జులుం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఫ్యాన్ విరిగితే ఆ ఖర్చు తల్లిదండ్రు లతో మాట్లాడి రాబట్టు కోవాలని, అది చేయ కుండా విద్యార్థిని చితకబాదడం సబబా? అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే బద్వేలు పట్టణంలో ఇలాంటి ఘటనలు అనేకం జరుగుతా ఉన్నాయి నిన్నటి దినమున పోరుమామిళ్ల పట్టణంలో కూడా పునరావ ృతం అయిందంటే జిల్లాలో విద్యాశాఖ అధికారులు పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారు అనడానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు తక్షణమే డీఈఓ, ఆర్ జె డి గారు ఈ ఘటనపై విచారణ జరపాలని విద్యాసంస్థలు గుర్తింపు రద్దు చేయాలని విద్యాసంస్థల యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నవీన్, సాయి, బద్వేల్ డివిజన్ అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, జిల్లా ఉపాధ్యక్షులు నాగ మల్లయ్య, రవి తదితరులు పాల్గొన్నారు



# జపాన్ లో మరో రెండు కంపెనీలతో రేవంత్ రెడ్డి బృందం ఎంవోయూ

**జపాన్ లో పర్యటిస్తున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బృందం రాష్ట్ర అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా పర్యటన టెర్న్, రాజ్ గ్రూప్ అనే రెండు ప్రముఖ సంస్థలతో వేర్వేరుగా అవగాహన ఒప్పందాలు**



తెలంగాణకు పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేత ృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బ ృందం జపాన్‌లో పర్యటిస్తోంది. రాష్ట్ర అభివ ృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా సాగుతున్న ఈ పర్యటనలో భాగంగా బ ృందం ఇప్పటికే పలు కీలక ఒప్పందాలు కుదుర్చుకుంది, ప్రముఖ సంస్థల ప్రతినిధులతో చర్చలు జరిపింది.

తెలంగాణ యువతకు విదేశాల్లో, ముఖ్యంగా జపాన్‌లో ఉద్యోగ అవకాశాలు పెంచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. జపాన్‌కు చెందిన టెర్న్, రాజ్ గ్రూప్ అనే రెండు ప్రముఖ సంస్థలతో వేర్వేరుగా అవగాహన ఒప్పందాలు (ఎంవోయూలు) కుదుర్చుకుంది. ఈ ఒప్పందాల ద్వారా ఆరోగ్య సంరక్షణ రంగంలో 200, ఇంజినీరింగ్ రంగంలో 100, పర్యాటక రంగంలో 100, నిర్మాణ రంగంలో 100 చొప్పున మొత్తం 500 ఉద్యోగావకాశాలు లభించనున్నాయని అధికారులు తెలిపారు. తెలంగాణ బ ృందం తమ పర్యటనలో భాగంగా కితాక్యూషూ నగరాన్ని సందర్శించింది. అక్కడ నగర మేయర్ కజుహిసా టకేచీతో సమావేశమైంది. ఒకప్పుడు తీవ్ర కాలుష్యంతో సమస్యలను ఎదుర్కొని, నేడు పర్యావరణ పరిరక్షణలో ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిన కితాక్యూషూ నగరం సాధించిన ప్రగతిని, అమలు చేసిన ప్రణాళికలను బ ృందం అధ్యయనం చేసింది. ఈ సందరరేగా మురసాకి రివర్ మ్యూజియం, ఎన్విరాన్‌మెంట్ మ్యూజియం, ఎకో టౌన్ సెంటర్‌లను కూడా సందర్శించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఈ పర్యటనలో భాగంగా తెలంగాణ బ ృందం మరో రెండు రోజుల పాటు జపాన్‌లో ఉండనుంది. మరిన్ని పెట్టుబడులను ఆకర్షించడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం లక్ష్యంగా మరిన్ని సమావేశాలు, చర్చలు జరపనున్నారు.

## రుద్రవరంలో ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు.



రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 20 పల్లె వెలుగు: మండల కేంద్రంలో రుద్రవరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం రుద్రవరంలోని అమ్మవారు శాల 4 రోడ్ల కూడలిలో టిడిపి నాయకులు ముఖ్యమంత్రి చిత్రపటం ముందు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. అనంతరం కేకును పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు పోలా గురుమూర్తి, టిడిపి మండల కార్యదర్శి అల్లడి చంద్రశేఖర్, నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొమ్మలపాటి రాజారావు, టిడిపినాయకులు సింగతల మహేశ్వరరెడ్డి, లక్ష్మీకాంత్ యాదవ్, ముత్తులూరు నాగేశ్వర రెడ్డి, దస్తగిరి,టి లింగం దిన్నె శివ , యువరాజు,పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చౌడేశ్వరి అమ్మవారి ఆలయ అభివృద్ధికి చందా



బనగానపల్లె ఏప్రిల్ 20 పల్లె వెలుగు నందవరం చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం ఆలయ అభివ ృద్ధి కి నందవరం గ్రామ వాస్తవ్యులు కీ.శే నేట్ల పెద్ద సంజీవ రెడ్డి మరియు కీ.శే బాల సుబ్బమ్మ గారి మనవడు కీ.శే నేట్ల పవన్ కుమార్ రెడ్డి జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు నేట్ల జయ రామిరెడ్డి మరియు శ్రీమతి వెంకట లక్ష్మమ్మ గారు ఆలయ అభివ ృద్ధి కొరకు 25,116/- రూ చందాను ఆలయ అభివ ృద్ధి కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి సమక్షం లో ఆదివారం ఆలయ అర్చక వేదపండితులకు అందచేశారు.

## ఘనంగా ఈస్టర్ పండుగ



పల్లె వెలుగు (ప్రతినిధి) కుప్పం: ఏప్రిల్ 20 : కుప్పం పట్టణంలోని యేసయ్య మందిరం చర్చిలో దైవ సేవకులు రెవరెండ్ యోనా ఆధ్వర్యంలో ఈస్టర్ పండుగ సందరరేగా క్రైస్తవులు ప్రార్థనలు నిర్వహించారు. రెవరెండ్ యోనా దేవుని వాక్యాన్ని అందిస్తూ... మానవాళి పాపం కోసం సిలువలో ఏసుక్రీస్తు ప్రాణ త్యాగం చేసి మూడవరోజు అనగా ఆదివారం ఏసుక్రీస్తు ప్రాణముతో లేచిన రోజన్నారు. ప్రపంచంలో భూమిపై చనిపోయి ఎవరు కూడా ప్రాణముతో రాలేదు గాని యేసు క్రీస్తు ప్రభువుల వారు ఒక్కరు మాత్రమే ప్రాణంతో లేచి ప్రాణాన్ని జయించారన్నారు. అనంతరం బైబిల్ వాక్యాన్ని క్రైస్తవ విశ్వాసులకు అందించారు.

## రాజారెడ్డి మూడవ వర్ధంతి



సి బెలగల్ పల్లె వెలుగు ఏప్రిల్ 20వ తారీకు ఘన నివాళి అర్పించిన పోలకల్ గ్రామ సర్పంచ్ కుమారుడు అమర్నాథ్ స్వర్గీయ రాజా వర్ధన్ రెడ్డి మూడవ వర్ధంతిని కార్యక్రమాన్ని ఆదివారం టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసి రాజా వర్ధన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు

## సి బెళగల్ లో రాజా వర్ధన్ రెడ్డి మూడవ వర్ధంతి



సి.బెళగల్ పల్లె వెలుగు ఏప్రిల్ 20వ తారీకు సి బెళగల్ మండల కేంద్రమైన సి బెళగల్ లో ఆదివారం ఉద్యానవనం నందు మండల తెదేపా నాయకుల ఆధ్వర్యంలో రాజా వర్ధన్ రెడ్డి మూడవ వర్ధంతిని నిర్వహించారు ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు



కల్లూరు పల్లె వెలుగు .... ఘనంగా పాణ్యం నియోజకవర్గ లోని కల్లూరు మండలం లోని నెరవాడ గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 75 జన్మదిన వేడుకలు టిడిపి నాయకులు జాఫర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేకు కటింగ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నెరవాడ టిడిపి నాయకులు గంగాధర్ రెడ్డి, మహమ్మద్ అలీ, మద్దిలేటి , చిన్నమినెల్ల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ వేడుకలు



కొత్తపల్లి పల్లె వెలుగు: మండలంలోని అన్ని గ్రామాలలోని చర్చీలలో క్రైస్తవులు ఈస్టర్ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఆదివారం వేకుజామున సీఎస్పీ సంఘ ఫాస్ట్రేట్ చైర్మన్లు భరత్ దివాకర్బాబు, జీవన్ ఇమ్మానుయేల్ బాబులు మండలంలోని సీఎస్ఐ సంఘ చర్చీలలో, ఫాధర్ బెర్నాడ్ ఆర్సీఎం చర్చీలలో, గురువు రవికుమార్ ఏబీఎం చర్చీలలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. దీనితో పాటు యేసు క్రీస్తూ మరణించి తిరిగి లేచిన వృత్తాంతంను ప్రవచనాల రూపంలో వివరించారు. ఉదయం అన్ని గ్రామాలలో యేసుక్రీస్తు తిరిగి పునరుర్థానుడు అయ్యాడన్న సంతోషంలో యువతులు, యువకులు, పెద్దలు రంగులు చల్లుకొంటూ వీధుల వెంట సంబరాలు చేసుకొన్నారు.



# ఒంటిమిట్టలో ఘనంగా చంద్రబాబు జన్మదినోత్సవ వేడుకలు



**-చంద్రబాబు ఆశయాలను యువత అనుసరించాలి గజ్జల నరసింహారెడ్డి**

**యువతకు రాజకీయ చైతన్యం అందించిన మార్గదర్శి నేత చంద్రబాబు ఎస్వీ రమణ**

**-ప్రజల మనసుల్లో చిరస్థాయిగా చంద్రబాబు స్థానం బొబ్బిలి రాయుడు**

ఒంటిమిట్ట ప్రతినిధి పల్లె వెలుగు ఏప్రిల్ 20 తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదినోత్సవ వేడుకలు ఒంటిమిట్టలో తెలుగుదేశం పార్టీ జెండా వద్ద ఒంటిమిట్ట టిడిపి మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి, స్పెషల్ క్లాస్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్ వి రమణ, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, బీసీ సెల్ అధ్యక్షులు ఎంవి రమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలుగు తమ్ముళ్ల మధ్య పెద్ద ఎత్తున కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. టిడిపి మండల శాఖ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల అభివ ృద్ధికి పునాది వేసిన మహానాయకుడు చంద్రబాబు నాయుడు . ఆయన చూపిన మార్గం ద్వారా రైతు, యువత, మహిళలు అన్ని రంగాల్లో పురోగమించగలిగారన్నారు. సమర్థ నాయకత్వం అంటే ఏమిటో చాటి చెప్పారన్నారు. అలాంటి నేత పుట్టినరోజును జరుపుకోవడం గర్వకారణం అని అన్నారు.

మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు మాట్లాడుతూ చంద్రబాబు రాష్ట్రానికి ఐటీ, వ్యవసాయం, పర్యాటకం వంటి రంగాల్లో గణనీయమైన క ృషి చేశారన్నారు. ప్రజల అభివ ృద్ధే ఆయన లక్ష్యం. ప్రతి తెలుగువాడి గుండెల్లో ఆయనకు స్థానం ఉంది. ఈ వేడుకలు ఆయన సేవలను మరోసారి గుర్తు చేస్తున్నామని తెలిపారు. స్పెషల్ క్లాస్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ కాంట్రాక్టర్ ఎస్వీ రమణ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రాజకీయాల్లో మేల్కొలిపిన ప్రభావం వర?నాతీతం. ప్రతి యువకుడు ఆయన ఆశయాలను అర్థం చేసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ వేడుకల్లో భాగస్వామ్యం కావడం నాకు గర్వంగా ఉందన్నారు.వీరి మాటలకు స్పందనగా కార్యకర్తలు చంద్రబాబు సేవలను స్మరించుకుంటూ భవిష్యత్తులోనూ ఆయన ఆశయాలను నెరవేర్చేలా కార్యకలాపాలు సాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మౌలాలి, చామ సుబ్బారెడ్డి డాక్టర్ శివకుమార్, జి.ఆదినారాయణ, హరినాథ్ రెడ్డి, శివారెడ్డి, చింతగింజల సుబ్రమణ్యం, పివి రమణ, జయసింహారెడ్డి, నాగరాజా, పత్తి సుబ్బరాయుడు, హుస్సేన్, పీరా, రోశయ్య, మధు, శ్రీనివాసులు, ఐవారయ్య, కత్తి చంద్ర, శివ, జై క ృష?ప్రసాదు, వెంకటసుబ్బారెడ్డి, లక్ష్మి రెడ్డి, రామాంజనేయులు, మోదుగుల వెంకటసుబ్బయ్య, రవి స్కూల్ చైర్మన్ రాజేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్, శ్రీనివాసులు, విక్రమ్, రాజా, శివ, చిన్న పుల్లయ్య, ఈశ్వర యాదవ్, మ, బాలక ృష?, వినోద్ రెడ్డి, గఫూర్, రవిశంకర్, మాడా రామాంజినేయులు, పసుపులేటి వెంకట రమణ, చెన్నయ్య, పెంచలయ్య, సాంబయ్య, బూత్ కమిటీ కన్వీనర్ నాగరాజా, చిరంజీవి బాబు, సాయి రవి, రాజ రెడ్డి, కొండా రెడ్డి, చిన్న పుల్లయ్య, జయసింహా రెడ్డి, శివారెడ్డి, వెంకట సుబ్బా రెడ్డి, వినోద్ రెడ్డి, బాలక ృష?, లక్ష్మి రెడ్డి, వెంకటయ్య, చంద్రపాలెం చిన్నారి సర్పంచ్ లక్ష్మీ నరసయ్య, బోడిచర్ల శ్రీనివాసులు, మల్లికార్జున, శివారెడ్డి, ఇబ్రహీంపట్నం చామ సుబ్బారెడ్డి, శివరాంరెడ్డి, రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గాలీ వాన బీబత్సం

## -నేల ఒరుగిన చెట్లు, విద్యుత్ స్థంబాలు



కొత్తపలి పల్లె వెలుగు మండలంలో ఆదివారం సాయంత్రం ఈదురు గాలులు, వర్షం బీబత్సం స ృష్టించింది. మండలంలోని ఎర్రమఠం, ముసలిమడుగు, గుమ్మడాపురం, సింగరాజుపల్లె, శివపురం, బట్టువారిపల్లె, కొక్కెరంచ, ఎదురుపాడు, జడ్డువారిపల్లె గ్రామాలలో వర్షానికితోడు ఈదురుగాలు తోడైన చెట్లు విరిగి పడడం, విద్యుత్ స్థంబాలు నేల వాలుతున్నాయి. గువ్వలకుంట్ల, వీరాపురం, బావాపురం, నందికుంట, దుద్యాల గ్రామాలలో మోస్తారు. వర్షంతోపాటు ఈదురు గాలలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేశాయి.దీంతో కొన్ని గ్రామాలలో విద్యుత్ అంతరాయం ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోన్నారు.

## డోన్ టీ డి పి పార్టీ కార్యాలయం లో చంద్రబాబు జన్మదిన వేడుకలు



పల్లె వెలుగు ఏప్రిల్ 20 డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి జన్మదినాన్ని పురస్కరించుకుని టిడిపి కూటమి నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.అనంతరం, టిడిపి కూటమి సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి, చికిత్స పొందుతున్న రోగులకు బ్రెడ్‌లు మరియు పండ్లను పంపిణీ చేశారు. రోగుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని వారికి ధైర్యం ఇచ్చారు. ఈ సేవా కార్యక్రమం ప్రజలతో పార్టీకి ఉన్న నిబద్ధతను ప్రతిబింబించిందని నాయకులు పేర్కొన్నారు. నారా చంద్రబాబు నాయుడు అభివ ృద్ధి పాలన, ఆయన విలక్షణ నాయకత్వ గుణాలను గుర్తుచేసుకుంటూ, ఆయన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కార్యకర్తలను ఉత్సాహపరిచారు.

# 75 సంవత్సరాల నవ యువ నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు



**ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు,,, 75 కేజీల కేక్ కట్ చేసి,**

**ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, బ్రేడ్లు పంపిణీ,,,**



ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 20 తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 సంవత్సరం జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సోమప్ప సర్కిల్ లోని 75 కేజీల భారీ కేక్ ను టిడిపి నాయకులు కార్యకర్తలు మధ్యన కట్ చేసి పార్టీ శ్రేణుల మధ్య కోలాహలంగా జరుపుకున్నారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75 సంవత్సరాలు జన్మదిన వేడుకలు టిడిపి పార్టీ శ్రేణులు మధ్య జరుపుకోవడం ఇంత మంది కార్యకర్తలు మహిళలు పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ వయసులో కూడా సీఎంగా చాలా చురుగ్గా ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొంటూ ఎంతో ఉత్సాహంగా అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ, ఓ ప్రక్కన రాష్ట్ర పరిపాలన సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, మరో ప్రక్కన రాష్ట్ర అభివ ృద్ధి ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తున్నారని అందుకే తాను సి.బి.ఎన్ నవ యువ నాయకుడుగా అభివర?చానంటూ మీడియాతో అన్నారు. ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మరో 20 సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ సీఎం గా కొనసాగాలంటూ తను ఆశిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందవరం మండల టిడిపి నాయకులు క్లస్టర్ ఇంచార్జి కాసిం వలి, రైస్ మిల్ నారాయణరెడ్డి, గోనెగండ్ల నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లకీ ఉత్సవం



శ్రీశైలం ఏప్రిల్ 20 పల్లె వెలుగు )లోకకల్యాణంకోసం మూలా నక్షత్రాన్ని పురస్కరించుకొని (20.04.2025) రాత్రి శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించబడింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర?మి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడింది అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి

## క్రైస్తవుల పవిత్ర దినం ఈస్టర్ సండే వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై, ప్రదీప్ రెడ్డి



కౌతాళం పల్లె వెలుగు ఏప్రిల్ 20 ఏసుక్రీస్తు సమాధి నుండి మరల పుట్టినరోజును ఈస్టర్ సండే గా జరుపుకుంటారని, ఇది పవిత్ర దినం అని వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి అన్నారు. ఆదివారం కౌతాళం మండలం ఉరుకుంద గ్రామంలో ఈస్టర్ సండే పండుగ సందరరేగా ఏసుప్రభువు మీద సామాజిక డ్రామా ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి ,మాజీ ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానం అధ్యక్షులు నాగరాజు గౌడ హాజరైనారు.ఈ సందరరేగా సంఘ పెద్దలకు ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు ప్రదీప్ రెడ్డి ?20,000 విరాళం అందజేశారు.ఈ కార్యక్రమంలో దానియేలు,కిష్టప్ప,ప్రతాప్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు





సిద్ధవటం ప్రతినిధి పల్లె వెలుగు ఏప్రిల్ 20 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గారి 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం నాడు భాకరాపేటలోని జండా స్తంభం వద్ద సుఖవాసి ఆదేశాల మేరకు చెంచయ్య నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం నడివీధి గంగమ్మకు చంద్రబాబు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందరరేగా నాయకులు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు తిరుపతి జిల్లా నారావారిపల్లిలో ఒక వ్యవసాయ కుటుంబంలో నారా ఖర్జుర నాయుడు - అమనమ్మ దంపతులకు జన్మించారని., ఆయన విద్యార్థి దశ నుండే లీడర్ నాయకత్వాన్ని పునికర్చుకున్నారని. విద్యాభ్యాసం అనంతరం రాజకీయాల్లోకి రావడం మొదటిసారి చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా నిలబడి గెలవడం, అనంతరం మంత్రిగా, ముఖ్యమంత్రిగా ఎదిగి రాజకీయాల్లో తల పండిన వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. ఇంకా రాష్ట్ర అభివ ృద్ధి సాధకుడు, అలుపెరుగని శ్రమజీవి, అనుక్షణం ప్రజాహితం కోసం పనిచేసే నవ్యాంధ్రా నిర్మాత, దేశ రాజకీయాలలో కీలకపాత్ర పోషించినమేటి రాజకీయవేత్త తెలుగురాష్ట్రాల ప్రగతిని ప్రపంచానికి పరిచయం చేసిన తెలుగుజాతి ముద్దుబిడ్డ అయినటువంటి చంద్రబాబు నాయుడు ఆ దేవదేవుడు శ్రీ కలియుగ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు మరియు ప్రజలందరి ఆశీర్వాదంతో సంతోషంగా ఉండాలని మేమందరం కోరుకుంటున్నామని తెలిపారు కార్యక్రమంలో మండల టీడీపీ సీనియర్ నాయకుడు కాడే , చెంచయ్య నాయుడు , పార్లమెంట్ ఉపాధ్యక్షులు ,పుత్తా రామచంద్రయ్య ,పార్లమెంటరీ కార్యదర్శి నాగమునిరెడ్డి, పార్లమెంట్ బీసీ సెల్ అధికార ప్రతినిధి రాజశేఖర్ యాదవ్ ,రాష్ట్ర పంచాయతీ రాజ్ఆర్గనైజింగ్ సెక్రటరీ , కుప్పాల వెంకట సుబ్బయ్య,టీడీపీ అధికార ప్రతినిధి రామమోహన్ నాయుడు ,యువ నాయకులు రాజా నాయుడు , మాధవరం-1 యువ నాయకులు రాజారామ్ , జ్యోతి సుబ్బారెడ్డి , సుబ్బారాయుడు నాయుడు ,ఓబులేష్ నాయుడు ,సిద్దయ్య నాయుడు ,శివకుమార్ నాయుడు , శ్రీనివాసులు నాయుడు , శ్రీనివాసులు, శివ, నాగేంద్రబాబు మండల టీడీపీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు ,

## దోర్నాల: శ్రీశైలం ఘాట్లో బస్సు బోల్తా




శ్రీశైలం ఏప్రిల్ 20 (పల్లె వెలుగు ) శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో కె ఎస్ ఆర్ టి సి బెంగళూరుకు చెందిన స్లీపర్ బస్సు శ్రీశైలం ఘాట్ రోడ్డులో త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. ఎకో టూరిజం సమీపంలో కరా?టక ఆర్టీసీకి చెందిన బస్సు బెంగళూరుకు వెళ్తుండగా అదుపుతప్పి బోల్తా పడింది. బస్సులో సుమారు 25 మంది ప్రయాణికులు ఉన్నారు. స్వల్ప గాయాలతో అందరూ బయటపడినట్లు డ్రైవర్ తెలిపాడు. వర్షం కారణంగా ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

# ప్రజల పక్షాన పోరాట యోధుడు చంద్రబాబు

**-టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ప్రొద్దుటూరు అసెంబ్లీ పరిశీలకుడు ఏవిఆర్ ప్రసాద్**

ప్రొద్దుటూరు. ఏప్రిల్ 20 . పల్లె వెలుగు ):నవ్యాంధ్రప్రదేశ్ సమగ్ర అభివ ృద్ధి కోసం,భావితరాల భవిష్యత్ కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న యోధుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ప్రొద్దుటూరు అసెంబ్లీ పరిశీలకుడు ఏవిఆర్ ప్రసాద్ అన్నారు. ఆదివారం సీఎం చంద్రబాబు జన్మదిన%శీ% సందర్భంగా ప్రొద్దుటూరు లో 75 కిలోల కేక్ ను ఎమ్మెల్యే ఎన్. వరదరాజులు రెడ్డి, ముఖ్య నాయకులుతో కలిసి ఏవిఆర్ ప్రసాద్ సియం జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.సీఎం చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తనకు ఎంతో ఇష్టమైన నాయకుడు చంద్రబాబు అని, దైవ సమానులైన చంద్రబాబు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఏవిఆర్ ప్రసాద్ అకాక్షించారు.చంద్రబాబు విజనరీ లీడర్ అని, చంద్రబాబు నాయకత్వం లో మేము పని చేయడం పూర్వజన్మసుక ృతం అని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం పరితపిస్తున్న నాయకుడు సీఎం చంద్రబాబు అని అన్నారు.రాబోయే తరానికి కూడా ఆయన సూర్తిదాయకమని,ఆంధ్రప్రదేశ్ ను 2047 కు అగ్రగామిగా ఉంచేందుకు చంద్రబాబు అహర్నిశలు క ృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం పొద్దుటూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కేవస్ఎస్ కమిటీ సభ్యుల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయడం పై ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి తో చర్చించి పర్యవేక్షకులకు దిశా నిర్దేశం చేశారు.



## రేపు భారత పర్యటనకు వస్తున్న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్

అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ రేపు (ఏప్రిల్ 21) భారత పర్యటనకు వస్తున్నారు. జేడీ వాన్స్ ఈ పర్యటనకు కుటుంబ సమేతంగా వస్తుండడం విశేషం. జేడీ వాన్స్ అర్ధాంగి ఉష భారత సంతతి మహిళ అని తెలిసిందే. జేడీ వాన్స్ సోమవారం నాడు ఢిల్లీలోని పాలం ఎయిర్ పోర్టులో దిగనున్నారు. అమెరికా ఉపాధ్యక్షుడికి ఘన స్వాగతం పలికేందుకు భారత వర్గాలు సిద్ధమవుతున్నాయి. జేడీ వాన్స్ కు కేంద్ర కేబినెట్ సీనియర్ మంత్రి స్వాగతం పలుకుతారని తెలుస్తోంది. అమెరికా ఉపాధ్యక్షుడి పర్యటన భారత్ లో నాలుగు రోజుల పాటు కొనసాగనుంది. ఈ నెల 21 నుంచి 24 వరకు ఆయన భారత్ లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు.

# కూటమి రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ కోట విద్యార్థులకు కళాశాలలో కూడా 3% పర్సెంట్ రిజర్వేషన్ కల్పించాలి..

## రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ డిమాండ్...

ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 20 కూటమి రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ కోట విద్యార్థులకు ఉద్యోగాలలో 3% రిజర్వేషన్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. అయితే సంబంధిత కళాశాలలో కూడా ఉన్నత చదువులు చదవడానికి స్పోర్ట్స్ కోట విద్యార్థులకు ఆయా కళాశాలలో కూడా త్రీ పర్సెంట్ రిజర్వేషన్ కల్పించాలని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు,కూటమి రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత స్పోర్ట్స్ కోట విద్యార్థులకు ఆయా సంబంధిత ఉద్యోగాలలో 3% రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది అయితే దానిని అమలు చేయడం జరిగింది అయితే స్పోర్ట్స్ కోట విద్యార్థులకు ఆయా సంబంధిత కళాశాలలో ఉన్నత చదువులు చదువుకోవడానికి గతంలో 2% రిజర్వేషన్ ఉండేది అయితే దానిని కూటమి రాష్ట్రప్రభుత్వం చెప్పిన మాట ప్రకారం పొడగిస్తూ ఉద్యోగాలలో మాత్రమే అని చెప్పడం కాకుండా ఉన్నత చదువులు చదువుకోవడానికి కూడా 3% రిజర్వేషన్ సంబంధిత కళాశాలలో స్పోర్ట్స్ కోట విద్యార్థులకు సీట్లు కల్పించాలని, వారు విమర్శించారు, దీనిని రాష్ట్ర ప్రభుత్వం గమనించి రాష్ట్రస్థాయి జాతీయ ఉప జాతీయ స్థానాలలో ప్రతిభ కనబరిచిన వారికి ఉద్యోగ కోట రిజర్వేషన్ కాకుండా ఉన్నత చదువులు చదువుకోడానికి కూడా 3% రిజర్వేషన్ కల్పించి క్రీడాకారుల అభివ ృద్ధికి క ృషి చేయాలని మన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు గౌరవాన్ని సంపాదిస్తున్నది అంటే అది ఒక స్పోర్ట్స్ కూడా ఒక ముఖ్య పాత్ర పోషిస్తుందని చెప్పుకోవచ్చు అని వారు వివరించారు, రాష్ట్ర ప్రభుత్వం వీటన్నిటినీ పరిగణలోకి తీసుకొని స్పోర్ట్స్ కోట విద్యార్థులకు కళాశాలలో కూడా 3% రిజర్వేషన్ కల్పించి వారి ఉన్నత చదువులకు న్యాయం చేయాలని ఈ సందరరేగా తెలియజేస్తున్నాం....



# ఒంటిమిట్టలో ఘనంగా చంద్రబాబు జన్మదినోత్సవ వేడుకలు





**-చంద్రబాబు ఆశయాలను యువత అనుసరించాలి గజ్జల నరసింహారెడ్డి**

**యువతకు రాజకీయ చైతన్యం అందించిన మార్గదర్శి నేత చంద్రబాబు ఎస్వీ రమణ**

**-ప్రజల మనసుల్లో చిరస్థాయిగా చంద్రబాబు స్థానం బొబ్బిలి రాయుడు**

**-అన్నదానంతో ప్రారంభమైన వేడుకలు**

ఒంటిమిట్ట పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 20 తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదినోత్సవ వేడుకలు ఒంటిమిట్టలో తెలుగుదేశం పార్టీ జెండా వద్ద ఒంటిమిట్ట టిడిపి మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి, స్పెషల్ క్లాస్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్ వి రమణ, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, బీసీ సెల్ అధ్యక్షులు ఎంవి రమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలుగు తమ్ముళ్ల మధ్య పెద్ద ఎత్తున కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. టిడిపి మండల శాఖ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల అభివ ృద్ధికి పునాది వేసిన మహానాయకుడు చంద్రబాబు నాయుడు . ఆయన చూపిన మార్గం ద్వారా రైతు, యువత, మహిళలు అన్ని రంగాల్లో పురోగమించగలిగారన్నారు. సమర్థ నాయకత్వం అంటే ఏమిటో చాటి చెప్పారన్నారు. అలాంటి నేత పుట్టినరోజును జరుపుకోవడం గర్వకారణం అని అన్నారు.మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు మాట్లాడుతూ చంద్రబాబు రాష్ట్రానికి ఐటీ, వ్యవసాయం, పర్యాటకం వంటి రంగాల్లో గణనీయమైన క ృషి చేశారన్నారు. ప్రజల అభివ ృద్ధే ఆయన లక్ష్యం. ప్రతి తెలుగువాడి గుండెల్లో ఆయనకు స్థానం ఉంది. ఈ వేడుకలు ఆయన సేవలను మరోసారి గుర్తు చేస్తున్నామని తెలిపారు. స్పెషల్ క్లాస్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ కాంట్రాక్టర్ ఎస్వీ రమణ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రాజకీయాల్లో మేల్కొలిపిన ప్రభావం వర?నాతీతం. ప్రతి యువకుడు ఆయన ఆశయాలను అర్థం చేసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ వేడుకల్లో భాగస్వామ్యం కావడం నాకు గర్వంగా ఉందన్నారు.వీరి మాటలకు స్పందనగా కార్యకర్తలు చంద్రబాబు సేవలను స్మరించుకుంటూ భవిష్యత్తులోనూ ఆయన ఆశయాలను నెరవేర్చేలా కార్యకలాపాలు సాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మౌలాలి, చామ సుబ్బారెడ్డి డాక్టర్ శివకుమార్, జి.ఆదినారాయణ, హరినాథ్ రెడ్డి, శివారెడ్డి, చింతగింజల సుబ్రమణ్యం, పివి రమణ, జయసింహారెడ్డి, నాగరాజా, పత్తి సుబ్బరాయుడు, హుస్సేన్, పీరా, రోశయ్య, మధు, శ్రీనివాసులు, ఐవారయ్య, కత్తి చంద్ర, శివ, జై క ృష? ప్రసాదు, వెంకటసుబ్బారెడ్డి, లక్ష్మి రెడ్డి, రామాంజనేయులు, మోదుగుల వెంకటసుబ్బయ్య, రవి స్కూల్ చైర్మన్ రాజేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్, శ్రీనివాసులు, విక్రమ్, రాజా, శివ, చిన్న పుల్లయ్య, ఈశ్వర యాదవ్, మ, బాలక ృష?, వినోద్ రెడ్డి, గఫూర్, రవిశంకర్, మాడా రామాంజినేయులు, పసుపులేటి వెంకట రమణ, చెన్నయ్య, పెంచలయ్య, సాంబయ్య, బూత్ కమిటీ కన్వీనర్ నాగరాజా, చిరంజీవి బాబు, సాయి రవి, రాజ రెడ్డి, కొండా రెడ్డి, చిన్న పుల్లయ్య, జయసింహా రెడ్డి, శివారెడ్డి, వెంకట సుబ్బా రెడ్డి, వినోద్ రెడ్డి, బాలక ృష?, లక్ష్మి రెడ్డి, వెంకటయ్య, చంద్రపాలెం చిన్నారి సర్పంచ్ లక్ష్మీ నరసయ్య, బోడిచర్ల శ్రీనివాసులు, మల్లికార్జున, శివారెడ్డి, ఇబ్రహీంపట్నం చామ సుబ్బారెడ్డి, శివరాంరెడ్డి, రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గడివేముల మండల కేంద్రంలో ఈస్టర్ పండుగ సందర్భంగా క్రైస్తవుల సంబరాలు





పల్లె వెలుగు గడివేముల. నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని మండల కేంద్రంలో ఎంతో పవిత్రంగా నిర్వహించే క్రైస్తవ సోదరులకు ఈస్టర్ పండుగ 40 రోజులుఉపవాస దీక్షతో కూడిన ఈ పండగను వారు క్రీస్తు జన్మదిన వేడుకలు గురించి రాత్రి ప్రార్థన నిర్వహించి క్రీస్తు జన్మదిన వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు.క్రైస్తవ ప్రార్థన మందిరంలో భక్తి గీతాలతో వాక్య పట్టణ చర్యలతో క్రైస్తవులు ఈ పండుగను ఎంతో ప్రతి కరంగా నిర్వహించారు ఇందులో భాగంగా ఆలయంలో ఉన్నటువంటి చర్చి ఫాదర్స్ సంఘ కాపరులు క్రీస్తు బోధన గురించి క్లుప్తంగా క్రీస్తు జన్మదిన వేడుకలు సందరరేగా మండల కేంద్రంలో మరియు ఇతర గ్రామాలలో ఉన్న క్రైస్తవ సోదరులు క్రీస్తు జననం గురించి వివరించారు మరియు రంగులు చదువుతూ విధులు వెంట సంబరాలు చేసుకున్నారు అనంతరము చర్చిలలో ప్రార్థన నిర్వహించి క్రైస్తవ వాక్యం ద్వారా వివరించారు, ఈ కార్యక్రమంలో క్రైస్తవ మహిళలు సోదరీ సోదరీమణులు భక్తాలు పాల్గొని ఘనంగా ఈ స్టర్ పండగను జరుపుకోవడం జరిగింది..

## ఘనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారి 75వ పుట్టినరోజు వేడుకలు





పల్లె వెలుగు గడివేముల.. నంద్యాల జిల్లా గడివేముల మండలం కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి జన్మదిన వేడుకలను మండల కేంద్రము మరియు ఇతర గ్రామాలలో టిడిపి నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చంద్రబాబు నాయుడు గారి ని దేశంలో గర్వించదగిన ఉత్తమ నాయకత్వం, పాలనలో సమకాలిన నాయకులందరికీ ఆదర్శం, క్రమశిక్షణ, కఠోర శ్రమ, ముందుచూపు, మార్గ నిర్దేశం అన్నిటికీ మించిన మానవత్వానికి , నిజాయితీకి నిలువెత్తు రూపం బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి క ృషివలుడు టిడిపి అధినేత ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు అని ఆయన మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని పెసర వాయి గ్రామానికి చెందిన తెలుగు రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ మహిళ అధ్యక్షురాలు ఒడ్డు లక్ష్మీదేవి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. టిడిపి అధినేత సీఎం చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలను భారీకే కట్ చేసి కార్యకర్తల నడుమ సీఎం చంద్రబాబు నాయుడు కు జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజా రంజకమైన పరిపాలన సీఎం చంద్రబాబు నాయుడు కొనసాగిస్తున్నారని ఆమె కొనియాడారు. తమ అధినేత సీఎం చంద్రబాబు నాయుడు అభిమతం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివ ృద్ధి మాత్రమేనని ఆ దిశగా పాలన కొనసాగిస్తున్న నేత చంద్రబాబు నాయుడు మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తుమ్ బాలేశ్వర రెడ్డి, సంగు వెంకటరామిరెడ్డి, ప్రసాద్ రెడ్డి, సుభద్రమ్మ, నాగేశ్వర్ రెడ్డి, గారటయ్య, కొల్లేరు ఎల్ల క ృష?, వెంకటరామిరెడ్డి, రుద్రవరం నరసింహులు, మల్లయ్య, కాటిపోగు వంశీ,, తప్పట సురేష్, సంజీవకర?,టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# దిక్కు లేని అబాగ్యులకు అన్నదానం



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 20 . పల్లె వెలుగు ):భాను స్వచ్ఛంద సంస్థ వ్యవస్థపాకుడు లయన్ దనాల రవికాంత్ బాబు ఆధ్వర్యంలో దనాల అఖిల్ హేమంత్ జన్మదినం సందర్భంగా ఈరోజు రైల్వేస్టేషన్ సమీపంలో నివసిస్తున్న దిక్కు లేని అబాగ్యులకు అన్నదాన కార్యక్రమం రైల్వేస్టేషన్ దగ్గర నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన దాతలు దేవర గుట్టు మాబు బాష, దనాల మనోరమ్మ గవీరికి నా హ ృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.భాను స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు దనాల రవికాంత్ బాబు మాట్లాడుతూ దనాల అఖిల్ హేమంత్ జన్మదినం సందర్భంగా దిక్కులేని అబాగ్యులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాల సంతోషం గా ఉంది, పేదలకు సేవ చేయడమే భాను స్వచ్ఛంద సంస్థ లక్ష్యం అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం లో పాల్గొన్న సభ్యులు విజయ్ పాల్, ఐశ్వర్య, విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.



## వివాహానికి హాజరైన వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు బుట్ట నీలకంఠ,,,



నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 20 నందవరం మండలం గంగవరం గ్రామం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ బి.శివన్న మనవడు బి.అనిల్ కుమార్ వెడ్స్ కావ్యశ్రీ వివాహానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక భర్త వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి ఉజ్వల భవిష్యత్తు కలగాలని హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందవరం మండల అధ్యక్షులు శివారెడ్డి గౌడ్,రాష్ట్ర బి సి సెల్ సంయుక్త కార్యదర్శి ముగతి విరుపాక్షి రెడ్డి,మండల ఉపాధ్యక్షులు రాఘవ రెడ్డి,పూలచింత సురేష్ గౌడ్,గంగవరం గ్రామం సర్పంచ్ శివన్న,గంగవరం నాయకులు జయరామిరెడ్డి,రాజశేఖర్ రెడ్డి, ప్రహ్లాద్ రెడ్డి,బి.రఘు,బనవాసి బసిరెడ్డి,మహబూబ్ బేగ్ గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు,పాల్గొన్నారు



# మండల వ్యాప్తంగా ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 20: మండల వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్న ఎన్టీఆర్ సర్కిల్ దగ్గర మండల అధ్యక్షులు ఎన్ గణేష్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది. జన్మదిన వేడుకలకు మాజీ ఎంపీపీ క ృష?మూర్తి, మాజీ మండల కన్వీనర్ శివ రుద్రప్ప, మాజీ జెడ్పిటిసి నరసింహామూర్తి, పిఎస్ ప్రసాద్, జయ కుమార్, చెన్నప్ప, నాగరాజు, మాజీ ఎంపీపీ రామిరెడ్డి, డీలర్ సంఘం అధ్యక్షులు తిప్పేస్వామి, డీలర్లు అన్ని పంచాయతీల కన్వీనర్లు మరియు మండల నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా గౌడన్న కుంట డీలర్ నాగరాజు మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సిబిఎన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కన్వీనర్ గణేష్ హాజరు కావడం జరిగింది. అలానే ఆలదపల్లి గ్రామంలో జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, మాజీ సర్పంచ్ పాండురంగప్ప ఆధ్వర్యంలో సిబిఎన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల మంజూరు.

## ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని సన్మానించిన ఎమ్మెల్యే, ఇతర నాయకులు.



**కేసముద్రం, ఏప్రిల్ 20 పల్లె వెలుగు**
కేసముద్రం మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.150 కోట్లు, షాది ఖానా నిర్మాణానికి రూ.80 కోట్లు, స్మశాన వాటిక నిర్మాణానికి రూ.90 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిన జీవోను ఆదివారం ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి మండలంలోని అర్పణ పల్లి గ్రామంలో తన స్వగృహంలో ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ అందజేశారు. కేసముద్రం మండలానికి అగ్నిమాపక కేంద్రం మంజూరుతో పాటు మండల అభివృద్ధికి కృషి చేస్తున్న మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని ఎమ్మెల్యే మురళి నాయక్, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తదితర నాయకులు మిఠాయిలు తినిపించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు దశృ నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సురేష్ నాయక్, ప్రాంతీయ రవాణా సంస్థ సభ్యులు రావుల మురళి, సీనియర్ నాయకులు బండారు దయాకర్, కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ కన్న యాకయ్య, తరాల సుధాకర్, బానోత్ చిన్న వెంకన్న, మెండు శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈరోజు తో ముగిసిన అగ్నిమాపక వారోఉత్సవాలు :శ్రీనివాస్ రెడ్డి




**అనంతపురం అర్బన్ మార్చ్ 20 పల్లె వెలుగు ప్రతినిధి** నేటి తో అగ్నిమపాక వారోఉత్సవాలు ముగిసినట్లు జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జిల్లా వైష్తంగా అగ్నిమపాక నివారణ చర్యల గురించి వివరించారు. ప్రమాదాలు జరిగినప్పుడు మనల్ని మనం ఎలా రక్షించుకోవాలో అగ్నిమపాక శకటల ను చూసి చూపించారన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఎలాంటి పరికరాలను ఉపయోగించాలనే విషయం వివరించారు.

# ఎపి సిఎం పుట్టినరోజు సందర్భంగా చిన్నారులకు పండ్ల పంపిణీ.



**కేసముద్రం, ఏప్రిల్ 20 పల్లె వెలుగు:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం కేసముద్రం మండలం లోని భూక్యరాం తండాలో కేసముద్రం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏశబోయిన ఎల్లయ్య, తౌర్య తండా గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుగులోతు లక్ష్మణ్, సీనియర్ నాయకులు షేక్ భాషు మియ లతో కలిసి కేక్ కట్ చేసి చిన్నారులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తండావాసులు పాల్గొన్నారు.

# చాప్ట గ్రామంలో ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు

## పాల్గొన్న వారు రతిన్స్ అకాడమీ డైరెక్టర్ ప్రకాష్ గారు





**పల్లె వెలుగు / నారాయణఖేడ్ :** నారాయణఖేడ్ నియోజకవర్గం చాప్ట గ్రామంలో ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు నిర్వహించారు. యేసు క్రీస్తు వారు మానవాళి పాప పరిహారం నిమిత్తం సిలువ వేయబడి తిరిగి మూడవ రోజు నాడు తిరిగి లేచాడు అని క్రైస్తవులు ఈస్టర్ పండగను ఘనంగా జరుపుకున్నారు. ఆయన శుక్రవారం నాడు సిలువ వేయబడి శనివారం నాడు సమాధిలో ఉంచబడి ఆదివారం ఉదయం ముడున్నర గంటల సమయం లో సమాధిలో నుండి తిరిగి పునరుతానుడై లేపబడేను అందు నిమిత్తం ఈస్టర్ పండుగను నిర్వహించుకొంటారు. ఈ పండుగ కార్యక్రమంలో సంఘకాపరి జేమ్స్ , డైరెక్టర్ ప్రకాష్, యంగ్ ఇండియన్ యూత్ అసోసియేషన్ వారు , సంఘపెద్దలు, యువకులు , మరియు తదితరులు పాల్గొన్నారు.



# జానపద నృతాలకు, సినీ నృత్యాలకు పుట్టినిల్లు శిల్పా రామం: ఏ. ఓ., పీ శివప్రసాద్ రెడ్డి




**అనంతపురం అర్బన్ ఏప్రిల్ 20 పల్లె వెలుగు ప్రతినిధి** ఒక్కపుడు శిల్పా రామం అంటే పేరుకు మాత్రమే ఇప్పుడు సాంస్కృత, జానపద కార్యక్రమా లకు పెట్టిన పేరు. పెళ్లిళ్లు, ఫంక్షన్లు. ఒకటేమిటి ఎన్నెనో? తక్కువ ఖర్చు తో ఫంక్షన్లు జరుతున్నాయి. ఇదే తరుణంలో అనంతపురం శిల్పాప్రమం లో వారంతపు సాంస్కృతిక కార్యక్రమం లో భాగం గా, ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి జానపద, సినీ గీతాలకు నృత్య ప్రదర్శనలను నిర్వహించడం జరిగింది. సాంస్కృతి సంప్రదాయాల సమహారం శిల్పా రామం చిన్నారుల లతో నృత్య ప్రదర్శన లను నిర్వహించామని పరిపాలన అధికారి పీ శివప్రసాద్ రెడ్డి తెలియజేసారు. కార్యక్రమం లో పెద్ద ఎత్తున ప్రజలు హాజరై, కార్యక్రమాలను వీక్షిచరన్నారు.

# మలిదశ తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి:దండు శ్రీనివాస్.



**కేసముద్రం, ఏప్రిల్ 20 పల్లె వెలుగు** :తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు మడమ తిప్పని పోరాటం చేసి జైలు పాలై తీవ్ర ఆర్థిక ఇబ్బందికి గురైన ఉద్యమ కారులను ప్రభుత్వం ఆదుకోవాలని ఉద్యమ కారుల ఫోరమ్ కేసముద్రం మండల కార్యదర్శి, పూర్వ విద్యార్థి యువజన జేఏసీ కన్వీనర్ దండు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ నెల 21న హైదరాబాద్ లో జరగబోయే ఉద్యమ కారుల ప్లీనరి జయప్రదం చెయ్యాలని ఉద్యమ కారులకు పిలుపునిచ్చారు. ఈ ప్లీనరీలో ఉద్యమ కారుల సమస్యలపై చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అమరుల కుటుంబాలను ఆదుకోని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, ఉద్యమ కారులకు 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలని, ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి నెలకు రూ. 25 వేల రూపాయల పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఉద్యమ కారులకు ఉచిత బస్సు, రైలు ప్రయాణ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# చంద్రబాబు నాయుడు కు ప్లేక్సీ కి పాలభిషేకం




**అనంతపురం అర్బన్ ఏప్రిల్ 20 పల్లె వెలుగు** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినం, మరో వైపు డీఎస్సీ నోటిఫికేషన్ ఇంకేం కావలి. నిరుద్యోగ ఉపాధ్యాయ ల ఆనందానికి హద్దెక్కడ? ఇందులో భాగంనే సీఎం చంద్రబాబు నాయుడు జన్మదినం పురస్కరించుకొని ఆయన ఫ్లెక్సీ కి క్రేన్ తో పాలాభిషేకం చేశారు. ఇందులో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, టీడీపీ పార్టీ నాయకులు హ్యాపీ బర్త్డే సీఎం సాబ్ అంటూ నినాదాలు చేస్తూ, బానశాంచారాలు కాలస్తూ సందడి చేశారు.

# మేడే విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాల ఆవిష్కరణ.



**కేసముద్రం, ఏప్రిల్ 20 పల్లె వెలుగు** :కేసముద్రం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆదివారం ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న ఆధ్వర్యంలో మేడే విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కంచ వెంకన్న మాట్లాడుతూ 140వ మేడే సందర్భంగా హక్కుల సాధనకు, కార్మిక చట్టాల పరిరక్షణకు ఉద్యమించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.1886 సంవత్సరంలో 18 గంటల పని విధానం వద్దు అని శాంతియుతంగా సమ్మె చేస్తున్న కార్మికులపై సాయుధ బలగాలు ఒక్క పెట్టున విరుచుకుపడి విచ్చలవిడిగా కాల్పులు జరపడంతో చికాగో నగరంలో రక్తపుటేరులు ప్రవహించాయి. నాటి పోరాట స్ఫూర్తి మే1వ తేదీన ప్రపంచ కార్మిక దినంగా ప్రపంచంలోని అన్ని దేశాలలో కార్మిక విజయోత్సవ దినంగా పండగ జరుపుకుంటారని తెలిపారు. మేడే భవిష్యత్తుకు దారులు వేయవలసిన రోజని అన్నారు. అమరవీరుల ఆశయాలను కొనసాగించడానికి ప్రతిజ్ఞ చేయవలసిన రోజు కాబట్టి కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పుల వెంకన్న, దారావతు వీరన్న, సామ శ్రీనివాస్ రెడ్డి, బోడ వీరన్న, దుగ్గిరాల వెంకన్న, ధారావత్ రమేష్, ఆంగోత్ లక్ష్మణ్, భాస్కర్, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అధ్యక్షుడిని కలిసిన కాంగ్రెస్ నేతలు



**వెల్దండ ఏప్రిల్ 20** ఇటీవల చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,అచ్చంపేట ఎమ్మెల్యే శ్రీ డా,చిక్కుడు వంశీకృష? గారిని ఆదివారం హైదర్ గూడ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతీలాల్ నాయక్,తాలుకా కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి,యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి తక్కళ్ళపల్లి శేఖర్,సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య,యువజన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్,మాజీ సర్పంచ్ రాములు యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి త్వరగా కోలుకొని ప్రజాసేవలో మరింత ఉత్సాహంతో పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకాంక్షించారు.

# జిల్లా లో డీఎస్సీ పోస్టులు ఇవే....




**అనంతపురం ఏప్రిల్ 20 పల్లె వెలుగు ప్రతినిధి** ఎన్నో సంవత్సరాలనుండి ఎదురు చూస్తన్నా నిరీక్షణ ఈరోజు ఫలించింది. ఇదే వరుసలో అనంతపురం జిల్లా లో టీచింగ్, నాన్ టీచింగ్ ఉపాధ్యాయ పోస్టుల కోసం ఎదురు చూస్తున్నా అభ్యర్థుల కు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. మొత్తం 16,347 పోస్టులు ల తో మెగా డీఎస్సీ 2025 ప్రకటించింది. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ డీ ఎస్సీ ప్రకటించిచారు. అనంతపురం జిల్లా పోస్టుల వివరాలు ఇవే యస్ ఏ భాష -1 37,హిందీ 28,ఇంగ్లీష్, 103,గణితం 43,భౌతిక శాస్త్రం 66,జీవశాస్త్రం 72,సాంఘిక శాస్త్రం 111, ఎస్ ఏ, పీ ఈటి 145, ఏస్ జి టీ 202 మొత్తం 907 ఖాళీలు ఉన్నాయి.

# ఆలయ నిర్మాణానికి కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ 1 లక్ష రూపాయలు ఆర్థిక విరాళం అందజేత



**వెల్దండ ఏప్రిల్ 20**
వెల్దండ మండల కేంద్రంలోని కురుమ కుల దైవమైన బీరప్పగుడి ఆలయం నిర్మాణానికి మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ ఆలయం కమిటీ సభ్యులకు ఆదివారం లక్ష రూపాయలు విరాళం అందజేశారు ఆలయం కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో చింతం కృష?య్య తంబాల్ యాదవ్ సుధాకృష? నమ్ము చిన్న వెంకటయ్య జంగయ్య రాములు కుమార్ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షం రావడంతో తడిసిన ధాన్యం



**వెల్దండ ఏప్రిల్ 20 :**
వెల్దండ మండలం లోని తిమ్మినోని పల్లి గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం ఉరుము మెరుపులతో మరియు భారీ వర్షం రావడంతో తిమ్మినోని పల్లి గ్రామానికి చెందిన గండికోట శ్రీను కి చెందిన దాదాపు 35 క్వింటాల వరి ధాన్యం వర్షానికి తడిసిపోవడంతో పాటు వర్షం నీటిలో కొట్టుకుపోయాయి.

# వేం నరేందర్ రెడ్డిని కలిసిన డిగ్రీ గెస్ట్ లెక్చరర్ జేఏసీ



**కేసముద్రం, ఏప్రిల్ 20 పల్లె వెలుగు**:రాష్ట్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పని చేస్తున్న గెస్ట్ లెక్చరర్ ల సమస్యలు తీర్చాలని డిగ్రీ గెస్ట్ లెక్చరర్స్ జేఏసీ రాష్ట్ర నాయకులు ఆదివారం ప్రభుత్వ ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని మండలం లోని అర్పణపల్లి గ్రామంలో గల స్వగృహంలో కలిసి వినతిపత్రం అందచేశారు. డిగ్రీ లెక్చరర్ లను వచ్చే విద్యాసంవత్సరం కొనసాగిస్తామని కాంగ్రెస్ మానిఫెస్టో లో ఇచ్చిన హామీని అమలు చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో జాక్ రాష్ట్ర నాయకులు బుచ్చిపాల్ రెడ్డి, నాగేశ్వర్ రావు, లెంకల సంతోష్ రెడ్డి, వీరన్న, ఉపేందర్, నాగరాజు, ప్రవీణ్ పాల్గొన్నారు





# ముదిరాజ్ ఆత్మ గౌరవ పాదయాత్ర మూడవ రోజు

**కాంగ్రెస్ ప్రభుత్వము మేనిఫెస్టోలో పెట్టిన హామి అంశాన్ని అడుగుతున్నాం**

**ముదిరాజ్ కులాన్ని బీసీ (డీ)నుండి బీసీ(ఏ)కు చేర్చాలని డిమాండ్ చేస్తున్నాం**

**ముదిరాజ్ కుల జనాభా దామాషా ప్రకారం రాజకీయ ఉద్యోగ అవకాశాలు కల్పించాలి**

ములుగు జిల్లా బ్యూరో: ఏప్రిల్ 20 ( పల్లె వెలుగు ) ఏప్రిల్ 18 నుండి ప్రారంభమైన ముదిరాజ్ పాదయాత్ర గోవిందరావు పేట మండల కేంద్రంలో చేరుకుంది అనంతరం గోవిందరావుపేట్ మండలం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ సమాజ్ జెండా ఆవిష్కరణ లో పాల్గొన్న ముదిరాజ్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు దారం యువరాజు ముదిరాజ్‌లి

ముదిరాజ్ సమాజ్ జెండా ఆవిష్కరణ అనంతరం గోవిందరావుపేట్ ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు బండి సదయ్య మాట్లాడుతూ ముదిరాజ్ హక్కుల కోసం పోరాడుతున్న ముదిరాజ్ యువకుడు దారం యువరాజు కు మా పూర్తి మద్దతు ఉంటుంది అని తెలిపారు.ముదిరాజ్ సమాజ్ జిల్లా నాయకులు వెంకన్న ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ ల ఐక్యత కోసం, యువత భవిష్యత్తు కోసం బీసీ డి నుండి బీసీ ఏ కి మార్పు కోసం యువరాజు చేస్తున్న పోరాటం లో మా పూర్తి మద్దతు ఉంటుంది అని తెలియజేశారు. అనంతరం దారం యువరాజు ముదిరాజ్ మాట్లాడుతూముదిరాజ్ లను బీసీ డీ నుండి బీసీ ఏ కి మార్చాలి.ముదిరాజ్ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కేటాయించాలి. ముదిరాజ్ కార్పొరేషన్ కి సంవత్సరానికి 1000 కోట్లు నిధులు కేటాయించాలి అని 75 % సబ్సిడీ సంక్షేమ పథకాలు చేపట్టాలని అన్నారు. ముదిరాజ్ మత్స్యకారుల మీద దాడులకు పాల్పడుతున్న వారి మీద చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక చట్టాలను తీసుకురావాలి. రాబోయే స్థానిక ఎన్నికలలో ముదిరాజ్ లు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ముదిరాజ్ లకు టికెట్స్ కేటాయించాలి అని తెలిపారు.50 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్క ముదిరాజ్ పించన్ ఇవ్వాలిని డిమాండ్ చేశారు.అదేవిధంగా గా 18 సంవత్సరాల నిండిన ప్రతో ఒక్క ముదిరాజ్ కి క్రువు శికంతో సంబంధం లేకుండా సభ్యత్వం ఇవ్వాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ముదిరాజ్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు దారం యువరాజు ముదిరాజ్, ములుగు జిల్లా నాయకులు వెంకన్న ముదిరాజ్, గోవిందరావు పేట ముదిరాజ్ అధ్యక్షులు బండి సద్యయ్య ముదిరాజ్ , గోపాలమీత్ర రాష్ట్ర అధ్యక్షుడు మారబోయిన రవీందర్ ముదిరాజ్ , వెను ముదిరాజ్ , సురేష్ ముదిరాజ్ , హరికుమార్ ముదిరాజ్, అనిల్ ముదిరాజ్,పడిగా పెద్దన్న ముదిరాజ్ రమేష్ ముదిరాజ్,హరీష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు

# వెల్టూరు గ్రామానికి 42 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

## వెల్టూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి



పల్లె వెలుగు వనపర్తి జిల్లా బ్యూరో పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామానికి 42 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్టు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి (బంగ్ల బాబు) ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదల సొంతింటి కలను నెరవేర్చాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో ఇందిరమ్మ ఇండ్లకు పెద్దపీట వేసిందనీ,కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల్లో ఒకటేనా ఇందిరమ్మ ఇళ్లను ఎక్కువగా నిర్మించాలని ప్రభుత్వం భావిస్తుంది అని అన్నారు . ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక వేగంగా జరుగుతుందని, మొదటి విడతలో వెల్టూరు గ్రామానికి 42 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. మంజూరైన 42 మందికి మూడు రోజుల్లో లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మొదటి విడత లోని 42 ఇందిరమ్మ ఇళ్లను గ్రామానికి మంజూరుకు కృషి చేసిన వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి కి జగదీశ్వర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం కురిసిన అకాల వర్షాలకు రైతులు ధైర్య పడవద్దని తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు ఎమ్మెల్యే భరోసానీచ్చిన నేపథ్యంలో ఎమ్మెల్యేకు రైతులు తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సబ్బండ జాతుల సంక్షేమమే లక్ష్యం ఎం.మోతీలాల్ నాయక్




వెల్దండ ఏప్రిల్ 20 దేశ వ్యాప్తంగా సామాజిక,ఆర్థిక,రాజకీయ రంగాలలో అభివృద్ధికి నోచుకోని సబండ జాతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.మోతీలాల్ నాయక్ అన్నారు.

ఏఐసీసీ పిలుపు మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఆదివారం రాచూర్ గ్రామంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ప్రచార కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్వత్ రెడ్డి,సంజీవ్ కుమార్ యాదవ్,భూపతి రెడ్డిలతో కలిసి నిర్వహించారు. ఈ సందరరేగా మోతీలాల్ నాయక్ మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం మత,కుల, ప్రాంత,భాష,వర? భేదాలతో ప్రజలను విచ్చన్నం చేసి అశాంతిని చెలరేపి అభివృద్ధిని అటకెక్కించారని ఆయన ఆరోపించారు. మన దేశ స్వాతంత్ర్య లక్ష్య సాధనలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి,సంక్షేమం వైపు దారులు వేసే విధంగా వైజ్ఞానిక,శాస్త్ర,సాంకేతిక రంగాలను పోత్సాహించి అత్యాధునిక దేశంగా మారిస్తే.. బిజెపి పార్టీ మాత్రం మతం పేరిట మబ్బుల్లోకి ప్రజలను నెట్టివేస్తున్నారని ఆయన ఆరోపించారు. గత బిఆర్ఎస్ పాలనలో కల్వకుర్తి నియోజక వర్గ అభివృద్ధిని అన్ని రంగాలలో గాలికి వదిలేసి ప్రజల చెవిలో గులాభి పువ్వులు పెట్టి గాలి మాటలతో జనాలను ఎన్నికల్లో ఓట్ల కోసం మభ్యపెడుతున్నారని గ్రహించే అధికార అహంభావాన్ని గద్దె దించారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేస్తూ అన్ని రంగాలలో అభివృద్ధి,సంక్షేమం వేగవంతంగా జరగాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజక వర్గ ప్రజల చిరకాల ఆకాంక్ష కెఎల్ఐ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించే కృషితో పాటు గ్రామాలలో మౌలిక వసతుల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అత్యధిక నిధులను మంజూరు చేయించి నియోజకవర్గంలో విద్యా,వైద్య,ఉపాధి రంగాలను మరింత విస్తృత పరచి అభివృద్ధిని ప్రగతిపథంలో నడిపిస్తున్నారని అందులో భాగంగానే గ్రామాలలో ప్రజల మెరుగైన రవాణా సౌకర్యాల కోసం భారీగా బిటి,సిసి రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ పథకాల అమలు తీరుతో పాటు బీసీ కుల గణన,ఎస్సి వర్గీకరణ, సామాజిక న్యాయ అంశాలతో పాటు ప్రజాకర్షణ పథకాలే ప్రచార అస్త్రాలుగా మార్చుకుని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కలిసి కట్టుగా పనిచేసి అన్ని స్థానాలను కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తంచేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి తక్కళ్ళపల్లి శేఖర్,సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య, మాజీ సర్పంచ్ యాదయ్య,రాములు యాదవ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ యాదవ్,ఎర్ర శ్రీను,ముదిగొండ రమేష్,రాణి తదితరులు పాల్గొన్నారు.

# సినారేకు సాహిత్య విలువలు నేర్పిన సమాజం



మంత్రాలయం ఏప్రిల్20 పల్లె వెలుగు (ప్రతినిధి) సహజత్వాన్ని తల్లిదండ్రులు, గురువులు జ్ఞానం నేర్పిరి కాలం క్రమశిక్షణ నేర్పింది ఊరు పాట నేర్పింది నగరం మాట నేర్పింది

సమాజం సాహిత్యం నేర్పింది విలువలతో కూడిన సాహిత్యానికి పద్మభూషణ్ వరించింది నీవు ఒక మేరు పర్వతం మంది మార్బలం శిష్యగణం లక్షలాది ప్రజల బలం నీపాటలు అజరామరం

నీమాటలు నిత్య దరహాసం నీసాహిత్య సౌరభం జ్ఞానపీఠం మట్టి మనిషి ఆకాశంలో వెలిసిన సినారే పాట ఉన్నంతకాలం ప్రజల హృదయాలలో అమరం. ఏది పట్టిన ఏది ముట్టినా ఏఅడుగైనా రాజసమే అది బంగారమే చివరికి మరణమైన, మరణం చివరి అంచులో కూడా సాహిత్యాన్ని రాస్తూ భువికెగిసిన సినారే.

# బ్రహ్మ కపాలం విశిష్టత

మంత్రాలయం ఏప్రిల్20 పల్లె వెలుగు (ప్రతినిధి) శివపార్వతుల వివాహం జరిపిస్తున్నప్పుడు పురోహితుడైన బ్రహ్మ పంచముఖుడు. నాలుగు ముఖాలతో మంత్రోఛ్ఛారేణ చేస్తున్నాడు కానీ, ఆయన ఊర్ధ్వ ముఖం పార్వతీదేవీ సౌందర్యానికి మోహపరవశమై చేష్టలుడిగి చూస్తుండి పోయాడు. ఇది గమనించిన పరమశివుడికి కోపం వచ్చింది. బ్రహ్మకు బుద్ధి చెప్పాలని చేయిచాచి ఒక దెబ్బవేశాడు. మహేశ్వరుడి చేతి దెబ్బ సాధారణమైంది కాదు కదా.! దాని ప్రభావనికి బ్రహ్మ ఊర్ధ్వముఖం తెగిపోయింది. కానీ కిందపడలేదు, శివుడి అరచేతికి అతుక్కు పోయింది. అది ఎంత విదిలించినా అది ఆయన చేతిని వదలలేదు. క్రమక్రమంగా ఎండి,చివరికది, కపాలంగా మారిపోయింది. బ్రహ్మ అపరాధం చేశాడు.దానికి ఆదిదేవుడు శిక్ష వేయాల్సి వచ్చింది. అయితే , అది సరాసరిబ్రహ్మ హత్యగా పరిణమించి, ఆ పాపం అంతటి మహాదేవుడుకీ అంటింది.జగద్గురువు , మహాతపస్వి ఆయనకూ ఆపాప ఫలం తప్పలేదు. దేవతలందరినీ పిలిచి నిస్సంకోచంగా జరిగింది చెప్పి, తన పాపానికి ప్రాయశ్చిత్త మార్గమేమిటో సూచించమన్నాడు. దేవాదిదేవా పరమజ్ఞానివి. నీకు తెలియని ధర్మం లేదు.ఈ జగత్తును నడిపిస్తున్నవాడివి శాసించగలవాడివి అయినా మాపై క్రుపతో ఒక సలహా ఇవ్వమని కోరావు కనుక మాజ్ఞాన పరిమితికి తోచింది చెబుతున్నాం. ఈకపాలాన్నే భిక్ష పాత్రగా భావించి ఇంటింటికీ తిరుగుతూ ప్రతిచోటా నీపాపమేమిటో చెప్పుకుని భిక్షమడుగుతూ వెళ్ళూ కొంత కాలానికి ఆపాపం తరిగిపోయి ఈకపాలం రాలిపోవచ్చు అన్నారు దేవతలు.పరమశివుడికి అది ఉచితమనిపించింది. భిక్షువుగా మారి ముల్లోకాలు తిరుగుతూ మళ్ళీ తన వివాహం జరిగిన చోటుకే చేరాడు. హిమాలయ పర్వతాల్లో తాను పూర్వం కేదారేశ్వరుడిగా అవతరించి ఉన్నాడు. అందుకే సంతసించిన మామ హిమవంతుడు ఆ ప్రాంతాల్లోని శిఖరాలను, నదులను ఆయనకు కానుకగా ఇచ్చేశాడు. అది తెలుసుకున్న నారాయణుడు శివుడి దగ్గరకు వచ్చి పరమశివా, నీఆధీనంలో ఇన్ని శిఖరాలున్నాయి కదా !ఈ బదరీవనంతో ఉన్న శిఖరాన్ని నాకు కానుకగా ఇవ్వవా ? అని అడిగాడు. నారాయణుడంతటి వాడు అడిగితే తానెలా ఇవ్వకుండా ఉండగలడు.?పరమ సంతోషంతో ఆ శిఖరాన్ని ఇచ్చేశాడు శివుడు. అప్పటినుంచి శ్రీమన్నారాయణుడు బదరీనారాయణుడై అక్కడ వెలిశాడు.ఆతరువాత శివుడు ఆయన దగ్గరకే భిక్షకు బయలుదేరాడు.ఈ సంగతిని విష?మూర్తి ఇట్టే గ్రహించాడు. పరమశివుడే నా దగ్గరకు భిక్షకు వస్తున్నాడు. వాస్తవంగా అది ఆయన ఇల్లు .

ఆయన తన ఇంటికే ఆయన భిక్షకై వస్తున్నాడంటే – అది ఆ మహాయోగి వైరాగ్యానికి పరాకాష్ట . ఈ అదుతే సన్నివేశాన్ని జగద్ధితంగా మార్చాలి. ఇది శివక్షేత్రం. ఇందులో నేను (విష?వును) ఉన్నాను. ఇక్కడికి శివుడు బ్రహ్మ కపాల సహితుడై వస్తున్నాడు. ఈకపాలం బ్రహ్మదేవుడి ఊర్ధ్వ ముఖానిది. అంటే అది అధోలోకాలను, ఊర్ధ్వ లోకాలను అనుసంధానం చేసే ముఖం.చిరకాల శివహస్త స్పర్శవల్ల దానిలోని దురావేనలన్నీ నశించి పోయాయి. ఇప్పుడది పరమ పవిత్రం.దాన్ని ఇక్కడే సుస్థిరం చేయాలి.దానికితోడు నాశక్తి , శివశక్తి ఇక్కడ కలిసి ఉన్నాయి. అని భావిస్తూ విష?వు శివుడికి ఎదురేగి ఆయన కపాలంలో భిక్ష వేయబోయాడు. అంతే ! ఆకపాలం కాస్తా ఊడి కిందపడి శిలామయ శివలింగ రూపంగా మారిపోయింది.

అప్పటి నుంచి బదరీ నారాయణ స్వామి సన్నిధిలో ఉన్న శివలింగ రూపధారియైన బ్రహ్మకపాలం మహాక్షేత్రమైంది. తమ పిత్రుదేవతలను పునరావృత్త రహిత శాశ్వత బ్రహ్మలోకానికి పంపించు కునేవారికి రాజమార్గమై నిలచింది.



# ములుగు శారద హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం







ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 20( పల్లె వెలుగు ) ములుగు జిల్లా సర్వాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో శారదా మల్టీస్పెషలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ హెల్త్ క్యాంపు మరియు ఉచిత కంటి వైద్య శిబిరం ను సర్వాపూర్ గ్రామంలో నిర్వహించి గా మొత్తం 120కు పైగా మందికి పరీక్షలు చేయగా అందులో 42 మందికి గాను కంటిచూపు లోపన్ని గుర్తించి వారికీ ఆపరేషన్ చేయించుకోవాలని డాక్టర్ ప్రశాంత్ నాయక్ సూచించటం జరిగింది. వైద్య శిబిరానికి వచ్చిన గ్రామస్తులతో డాక్టర్ మాట్లాడుతూ ఎండాకాలం ఉషో?గ్రతలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి ఎండాకాలం సరైన జాగ్రత్తలు తీసుకోవాలి ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే 11 గంటల నుంచి మూడు గంటల మధ్య సమయంలో బయటికి వెళ్లకుండా ఉండడమే మంచిది. ఉపాధి హామీ కూలీలు వెళ్లేటప్పుడు ఓఆర్ఎస్ ప్యాకెట్లు గానీ బాటిల్లో కలుపుకొని పని మీదకి వెళ్లాలి శరీరం డీహైడ్రేషన్ కాకుండా కాపాడుతుంది. కూలీలు 10 గంటల లోపు పని ముగించుకొని ఇండ్లలోకి వచ్చేటట్టు చూసుకోవాలి. తప్పని పరిస్థితిలో వెళ్లాల్సి వస్తే తెల్లని టోపీ. ధరించాలి. రేకుల షెడ్డులో ఉండే కుటుంబాలు ఆ వేడిమి కి వడదెబ్బ గురయ్యే ప్రమాదం ఉంటుంది. రేకుల పైన గడ్డి గాని కొన్ని సంచులు గాని వేసుకొని నీళ్లు చల్లాలి.

దీంతో పిల్లలు ఎండాకాలము వీడేమికి తట్టుకోలేక ఉక్కిరిబిక్కిరి అవుతుంటారు జాగ్రత్త తీసుకోవాలి. చర్మం బాగా పొడి పాడినప్పుడు సబ్బుతో ఎక్కువసార్లు కడుక్కోవద్దు దీనికి బదులుగా వీలైనంత సార్లు చల్లటి నీటితో ముఖం కడుక్కోవడం మంచిది. మనము ఎండ వేడిమికి తీసుకోవాల్సిన కీరదోస క్యారెట్ బీట్ రూట్ లాంటి పచ్చి కూరగాయలు తీసుకుంటే చర్మానికి మంచిది మీరు అత్యవసరమైన పనులకు వెళ్లేటప్పుడు తలకు రుమాలు తెల్లని చొక్కా వేసుకొని వెళ్లాలని ప్రజలకు డాక్టర్ పోరికా ప్రశాంత నాయక్ సూచించారు ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న సిబ్బంది డాక్టర్ ప్రశాంత్ నాయక్ మరియు కంటి డాక్టర్ హాస్పిటల్స్ సిబ్బంది ఫార్మసిస్ట్ నవీన్ కుమార్. ల్యాబ్ టెక్నీషియన్ సోహెల్. సిస్టర్ జిఎన్ఎమ్ బి వెన్నెల పాల్గొన్నారు



# వృక్షప్రేమిక తులసీగౌడ

మంత్రాలయం ఏప్రిల్ 20 పల్లె వెలుగు (ప్రతినిధి) వృక్ష ప్రేమిగా పేరుగాంచిన కరా?టకకి చెందిన తులసిగౌడ (87) మంగళవారంతుదిస్వాస విడిచారు. ఈమె అంకోలా తాలూకాలోని హొన్నల్లి గ్రామాంలో జన్మించింది. చిన్న వయసు లోనే పర్యావరణం పట్ల ఎంతో శ్రద్ధ కనబరిచిన తులసిగౌడకు చెట్లను నాటి వాటిని పెంచి పోషించి పర్యావరణ ప్రేమికురాలిగా పేరు సంపాదించుకుంది.ఆమె సేవలను గుర్తించిన ప్రభుత్వం 2020లో పద్మశ్రీ అవార్డును అందజేసింది.నిరుపేద కుటుంబంలో పుట్టిన తులసిగౌడ కలప సేకరించి అమ్ముతూ జీవనం సాగించేది. అలాగే మట్టిఘట్ట ఫారెస్ట్ నర్సరీలో పనిచేసి పదవీ విరమణ చేసినా చినిపోయేవరకు అక్కడికి వెళ్లి శిక్షణ ఇచ్చి యువతకు మార్గనిర్దేశం చేసింది. తులసిగౌడ్ గతఆరు దశాబ్దాలుగా ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా ఈపని చేసింది. అటవీశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన వనవాసం కార్యక్రమంలో తులసి చురుగ్గా పాల్గొనేదని స్థానికులు చెబుతున్నారు. ఆమె సేవకు గుర్తింపుగా అటవీశాఖలో దినసరి కూలీగా పని చేస్తున్న ఆమెను పర్మినెంట్ చేశారు. 14 సంవత్సరాల తరువాత ఆమె సర్వీస్ నుండి రిటైర్ అయింది. తులసి పేదరికంలో ఉన్న హాలక్కీగిరిజన కుటుంబంలో జన్మించింది. ఆమెకు రెండేళ్ల వయసున్నప్పుడే తండ్రి చనిపోయాడు. తర్వాత చదువుకు దూరమైన తులసిగౌడ తన తల్లితో కలిసి కార్మిక బాట పట్టింది. తులసి చిన్న వయసులోనే గోవింద గౌడను పెళ్లాడింది. కానీ అతను కూడా కొన్నేళ్లకే చనిపోయాడు. అయితే ఇన్ని షాక్‌లను ఎదుర్కొన్న తులసి గౌడ నేడు యావత్ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచింది. పర్యావరణంపై ఆమెకున్న ప్రేమకు మెచ్చి రాజ్యోత్సవ అవార్డు వరించింది. అలాగే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ‘ప్రియదర్శిని వృక్షమిత్ర అవార్డు’తో సత్కరించారు. భారత ప్రభుత్వం అందించే ‘పద్మశ్రీ’ పురస్కారం కూడా అందుకున్నారు. ఇలాంటి ప్రకృతి ప్రేమికులు ఈరోజుల్లో ఉన్నారా...? అలాంటివారు మచ్చుకైనా కానరారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com